భయం

(అలగ్జాండర్ అఫినాజెనీవ్)

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము

నాటకము

సంఖ్య......................



అనువాదం


రామమోహన్

విశ్వసాహిత్యమాల —౨౬

భయం

(అలగ్జాండర్ అఫినాజెనోవ్)





అనువాదం

—రామమోహన్.

రాజమహేంద్రవరమున
శ్రీ కొండపల్లి ముద్రాక్షరశాలయందు
ముద్రింపబడియె—1943.

పరిచయం



గ్రంథకర్త:

అఫినోజినీవ్ 1904 లో పుట్టేడు. అతని తల్లి ఒకపల్లెటూరి బడి పంతులమ్మ. తండ్రి వ్రాయసకాడు. అఫినోజినీవ్ తన స్వతంత్రరచన పది హేనోయేటనుంచే ఆరంభించేడు. ఇరవైఏళ్ళు వచ్చేటంతకి పాటలూ-పద్యాలూ మూడుసంపుటాలుగా వెలువడ్డాయి అతని రచనలు. మొదటి నుంచీ విప్లవంలో ఉత్సాహం చూపెట్టేడు. విప్లవంనాటికి అతనివయసు 13. ఏళ్ళేకాదూ? కాని 1920 నాటికప్పుడే అతడు కొంతపేరు సంపాదించేడు. '20 లో అంటే తన పదహారోయేట ఒక్కమారుగా పదహారు వుద్యోగాలలో నియమించబడి నిర్వహించేడు.

1923 లో మాస్కోలో జర్నలిజమ్ ఇన్స్టిట్యూట్ లో చదువుతూ న్నప్పుడే తన మొదటినాటకం వ్రాసేడు. తరువాత గడిచిన నాలుగైదే ళ్ళలోనూ మరో పదినాటకాలు వ్రాసేడు. 1929 లో వ్రాసిన 'చూడక్' తో అతనిపేరు ప్రఖ్యాతికి వచ్చింది. ఈ "భయం" తో అతడు సోవియట్ రచయితలలో అగ్రగణ్యుడయ్యేడు.

గ్రంథం:

దీనిని అతడు 1931 లో వ్రాసేడు. విజ్ఞానశాస్త్రాలు రాజకీయాలతో సంబంధించని ప్రత్యేకవిషయాలుకావు. వర్గకలహంలో అవికూడా ముఖ్యమైన ఆయుధాలే, అనే సిద్ధాంతంమీద ఈనాటకం వ్రాసేడు. సోవియటు యూనియనులో శ్రామిక ప్రభుత్వానికీ - మేధావివర్గానికీగాల ఆంతరికసంబంధాల్ని చాల అద్భుతంగా చిత్రించేడు గ్రంథకర్త.

ఈనాటకం సోవియటు యూనియనులోకల్లా విశేష ప్రచారంగల నాటకాలలో ఒకటి. మొదటి రెండేళ్ళలోనూ అది 400 మార్లు ప్రదర్శించ బడిందట. నేటికీ చాలాపట్టణాలలో ఇంకా ఉత్సాహంతో ప్రదర్శించ బడుతూంది.

భయం:

ఇంక, నా ఇతర అనువాదాలకి వలెనే ఇదీ ఒక్కభాష మినహాగా మిగిలింది అంతా గ్రంథకర్తదే. తెలుగులో దొరకని, ఉచ్చరించడంలో బాధ కలిగించేవాని నన్నిటినీ, ఇంగ్లీషుపదాలలోనే వాడేను.

1 ఫిబ్రవరి 1941 అనువాదకుడు.



పాత్రలు

ఇవాన్, ఇలిచ్, బోరోడిన్: ప్రొఫెసరు. ఇన్‌స్టిట్యూట్‌కి సైంటిఫిక్ డైరెక్టరు; వయస్సు 60.

వాల్యా, వాలంటీనా: ఆయన కూతురు; శిల్పి; వయస్సు 23.

నికోలాయ్ కాశ్యానోవిచ్ బోబ్రోవ్ : ఇన్‌స్టిట్యూట్‌లోని పరిశోధన శాఖకి డైరెక్టరు. వాల్యామగడు; వయస్సు 38.

విసారియన్ జఖారోవిచ్ జఖారోవు: పురాతన ప్రాగ్దేశమత చరిత్రాచార్యుడు; వయస్సు 60.

హెర్మన్ పిటర్లోవిచ్ కాస్టాల్‌స్కీ: బోరోడిన్ ప్రియశిష్యుడు. ఇన్‌స్టిట్యూట్‌లోని గ్రాడ్యుయేట్ స్టూడెంటు. వయస్సు 28.

సెమియాన్ సెమియానోవిచ్, వర్గాసోవు: ఇన్‌స్టిట్యూట్ కార్యదర్శి.

అమాలియా కార్లోనా, అమాలియా: ఒక ముసలమ్మ.

యెలేనా మిఖలోనా మాకరోవా, ఎలేనా: కమ్యూనిష్టు. ఇన్‌స్టిట్యూట్‌లో రీసెర్చి అసిస్టెంటు. వయస్సు 30.

నికోలాయ్ పెట్రోవిచ్, షెకోవాయ్: కమ్యూనిష్టు. ఇన్‌స్టిట్యూట్‌లో గ్రాడ్యుయేట్ స్టూడెంటు. ఆమె మగడు. వయస్సు 33.

నటాషా: షెకోవాయ్ మొదటిభార్యవలన కలిగిన కూతురు. వయస్సు 10.

క్లాడ్యా వాసిలీవాస్టాసోవా, క్లారా: కమ్యూనిష్టు. ఫ్యాక్టరీలో పనిచేస్తూంది. కమ్యూనిష్టుపార్టీ యొక్క కంట్రోల్ కమిషన్‌లో సభ్యురాలు. వయస్సు 60.

హాన్సేన్, కిం బయీవు: రాజర్. కమ్యూనిస్టు. గ్రాడ్యుయేటు. హైవీ జక్టియట్.

బోరిస్ నెమోవిచ్ నెవిస్కీ: కమ్యూనిస్టు. ఇన్స్టిట్యూట్ యొక్క మేనేజింగ్ డైరెక్టరు.

ప్రెసీడియమ్‌లోని అవసరసభ్యులు.

పరిశోధకురాలు.



కొన్ని శబ్దాలు :

నైవీజన్ యట్: పరిశోధనారంగంలో గాని, ప్రభుత్వపరిపాలనారంగంలో గాని, ఉన్నతవిద్య పొందడానికై కమ్యూనిస్టు పార్టీ శాఖలచేతా, కర్మాగారాలచేతా పంపబడిన శ్రామికులు - రైతులు.


  

సమయం: ఈనాటిదే.

ప్రదేశం: మాస్కో: సోవియట్ - యూనియన్....

మొదటి అంకం.



ఒక టో రంగం

[ప్రొఫెసర్ బొరోడిన్ యింట్లోని ఓ చేరిసావడి. విక్టోరియన్ యుగపు అలంకారాలు. ప్రొఫెసరు యొక్క చదువులగదిలో పెట్టగా మిగిలిన పుస్తకాల బీరువాలు దీనిలో అమర్చబడినాయి. ఎడమ చేతివేపున తిన్నె. తిన్నెమీద ప్రొఫెసరుకూతురు వాలంటీన చెక్కిన శిల్పం పెద్ద ఎత్తయిన బొమ్మ ఒకటుంది. ప్రస్తుతం అది కనబడకుండా తడిమట్టికి గుడ్డ ఒకటి క్రిందికంటా ప్రేలాడేలా కప్పబడివుంది. తెరలేచేటంతకుముందు నుంచీ పియానోతో శృతిగలిపి పాడుతూన్న కాస్తాల్స్కీ గొంతుక వినబడుతూంటుంది. మృదువుగా మధురంగా ఎత్తుగడ చేసేడు. [illegible] వద్దకి వచ్చేటంతకి గొంతు సాపుదేరుతుంది. తెరలేచేసరికి వాలంటీనా తిన్నెవద్ద నిలబడివుంటుంది. ప్రొఫెసర్ బొగ్రోవ్ – బొరోడినా, కాస్తాల్స్కీ సంగీతంవింటూ ఒకే బెంచిమీద ఒకరిప్రక్క నొకరు కూర్చుండివుంటారు. బొరోడిన్ విప్లవానికి పూర్వంనాటి పేరుపడ్డ సైంటిస్టు. ముసలివాడైనా, బలంగా, అందంగావుంటాడు. ఉద్రేకి. కోపిష్టి. పాత బట్టలు కట్టినా, పరిశుభ్రంగావున్నాయి. గడ్డం దువ్వి సంరక్షణలో వుంచేడు. కూతురుకూడా అందమైనదే. అలంకరణవాంఛ బాగా కనిపిస్తుంది. ఆమె మగడు ప్రొఫెసరు బొగ్రోవుయువకుడు. మంచి చదువున్నవాడు. భార్యయందు విశేషం ప్రేమగలవాడు. కాస్తాల్స్కీ పడుచువాడు. ప్రొఫెసర్ బొరోడిన్‌కి ప్రియశిష్యుడు. దుస్తులవిషయాలలో బాగాశ్రద్ధ తీసుకుంటాడు. నూతన సోవియట్ పద్ధతులకి విపరీతంగా [illegible] ఎక్కువశృంగారంగావుంటాడు. పూర్వకాలపుపద్ధతులలో పెరిగినమనిషి.]

కాస్తాల్స్కీ—(పాడుతాడు) నాయాశ, నాకలల, నావిశ్వాసాల, పాదముద్దలనునిచ్చి, పరుగెత్తేనేను, మృగమనుగనెంతటాయి తొలుద్భవాదింప

పడుచుదనపు నిగారింపుపాలిపోయింది. ఈఆశ, ఉత్కంఠ హృదయమూ, ఏల? గడచిపోయిన యేళ్ళు, తిరిగి తేగలవ? ఆనాటి ప్రథమసమాగమానందంబు, ఆగగుర్పాటు ఆముద్దుమురిపాలు కన్నీరు......

బొరోడిన్—ఏం బాగాలేదూ? ప్రేమనిగురించి ఎంతకవిత్వం వ్రాసేరు మానవులు! కాని, ఏంచెయ్యగలం. అది మానవాతీతమైన భావానుభూతి. మానవుడు వచ్చినదిమొదలు మానవజాతిఅస్తమించేవరకూ, ఎప్పుడూ వారిజీవిత విధానాన్ని నడిపించేది. — ప్రేమ, ఆకలి, కోపం, భయం, అంతే. ఔనుగాని సుఖంగా వెళ్లివచ్చేవా? ఏలావుంది?...నికోలాయ్.

బోబ్రోవు—ఆ, బాగానేవుంది...పాట చాలాబాగుంది.

బొరోడిన్—నిజం. కాని, కారణం ఏమిటి?... కారణరహితమైన సహజభావంలోంచి వచ్చింది. గనకనే అంతబాగుంది. మానవుని ప్రవర్తన అంతా నాలుగు మూలశక్తులమీద ఆధారపడివుంది. - ప్రేమ - భయం - కోపం - ఆకలి. మిగిలినవన్నీ వీనిలోంచి పుట్టినవే. అంతే ప్రతికళాభిజ్ఞుడూ ఈవిషయాలు మనస్సులో వుంచుకోవాలి. చూడు వాలంటీనాని. నాభావాల్ని చెక్కడంలో ప్రదర్శించి అద్భుతమైన బొమ్మని తయారు చేసింది. పోటీలో ఆవిడిదే మొదటిబహుమతీ. చూసుకో, పరీక్షక సమితి వచ్చేవేళ అయింది. ముద్దుగానికాదూ నువ్వు. (సగర్వంగా) నావాల్యా వాళ్ళందరికన్నా తెలివైనది.

కొస్తాల్‌స్కీ—మొదటిబహుమతి నీదేనని నాకు బాగావిశ్వాసం.

వాలంటీనా—మావారు ఒప్పరోయ్. ఆయనగారికి ఇది బాగులేదు.

బోబ్రోవు—వాల్యాబొమ్మ అంత మొదటి బహుమతిపొందతగివుందా? నాకు అనుమానంగావుంది.

వాలంటీనా—మీరే పరీక్షకులైతే?...

బోబ్రోవు—మొదటిబహుమతి నాభార్యకే రావడం సహజం.

కొస్తాల్‌స్కీ—నికోలాయ్ కాశ్యానోవిచ్‌కి వస్తు - మనుష్య పరిజ్ఞానం నశించింది. దేశం తిరిగిన ఫలితం అనుకుంటాను.

వాలంటీనా—ఆయనగారు ఇలాంటి స్వల్పవిషయాలు మనసుకి పట్టించుకోరు. (బోబోరిఖ వేపు తిరిగి) కాని, నిజంచెప్పాలంటే మీకు వ్యక్తిత్వంలేదు. ఎవరిమాటలో పట్టుకు ప్రాకులాడవలసినవారే. అస్తమానం ఎలకలతోవుంటే మీకు బుర్ర నశించింది.

బరోడిన్—వాల్యా!

బోబోరివు—నిజమేకావచ్చు.

బొరోడిన్—ఏమిటది? (వాలంటీనాతో) నెల్లాళ్ళకి ఇప్పుడే కలుసుకున్నారు కదా, ఇప్పుడేకోపాలా?...ఆతన్ని చూసి జ్ఞానం తెచ్చుకోకూడదు? (కాస్టాల్‌స్కీని చూపుతాడు.) ఆతని భవిష్యత్తుని నిర్ణయించడానికి అక్కడ మీటింగు జరుగుతూంది ఆయనగారు ఇక్కడ ఆనందంగా ప్రేమగీతాలు పాడుకుంటూ వినోదిస్తూన్నారు. పోనులే. కాస్టాల్‌స్కీ వంశంలోవాడుమరి వాళ్ళ కుటుంబం అందరూ అదేనొస్తరు. మహోగిట్టమైనవాళ్ళు ..ప్రొఫెసర్లూ, అకాడెమీ మెంబర్లూ, సెనేటర్లూనుఅందరూ కూడా.

కాస్టాల్‌స్కీ—అదీసంగతి. అకాడమీలో మెంబరూ సెనేటు సభ్యుడూ అయినవానికొడుక్కి మీఅసిస్టెంటుగావుండే అదృష్టంలేదు. ఓకమ్మరపు పనివాడికూతురు ఎలెనామాకరోవా మీకు అసిస్టెంటు అవుతుంది. ఆవిడనే విదేశాలకి పంపిస్తారు.

వాలంటీనా—హెర్మన్ విటల్యోవిచ్ కి మంచి గుండెనిబ్బరంవుంది.

కాస్టాల్‌స్కీ—ప్రారంభసమావేశంలో జరిగిన తీర్మానం నన్ను తోసేసింది.

బొరోడిన్—కాని, దానిని పైఅధికారులముందుపెట్టేం. నాఅసిస్టెంట్లని, నేనే ఏరుకోవాలి. అది నాహక్కు. అధికారమండలి సమావేశంజరుగుతూంది. మనతరఫున మాట్లాడడానికి సెమియాన్ సెమియానోవిచ్ వెళ్ళేడు. మర్రాం విచారించకు హెర్మన్. నీలో అసాధారణమైన ప్రజ్ఞవుంది. మాతరవాత రావలసినవాడివి నువ్వే. పైగా సెమియాన్ సెమియానోవిచ్ ఎఫ్రెమ్ ఎఫ్రిమోవిచ్ కి ఫోను చేసేను. వాళ్లిద్దరూ ఈవిష

యమే అలగ్జాండర్ గ్రిగరోవిచ్‌తో సంప్రదించేరు. వాళ్లుకూడా సాయం చెయ్యడానికి వాగ్దానం చేసేరు.

కాస్తాల్‌స్కీ — స్పష్టంగా వాగ్దానం చేసేరా?

బొరోడిన్ — మ్... మ్!... రహస్యం... కుట్ర...

కాస్తాల్‌స్కీ — అయితే నాకు ఆశలు వున్నాయన్నమాట.

వాసిలీసా — ఏమైనా అదృష్టవంతుడివి, హెర్మన్! నువ్వు ముట్టుకున్నదల్లా బంగారం. (తలుపుచప్పుడు) కళాసమితి అనుకుంటా.

కాస్తాల్‌స్కీ — సెమ్యాన్ సిమియానోవిచ్, నేచెప్పేనుచూడు.

(ఇద్దరూ ఆతురతతో ఎదురుచూస్తూంటారు. ప్రొఫెసరు ఖజారోవ్ వస్తాడు. పరిస్థితు లేవీ బాగులేనట్లు ముఖమే చెబుతూంది. ముసిలివాడు, పూర్వకాలం మనిషి. నూతనసోవియట్ సమాజంలో వుండదగినవాడు కాదు. అంతా అనిశ్చితభావాలూ, ఆధ్యాత్మికచింతనా గలవాడు.)

బొరోడిన్ — విసారియన్ ఖజారోవిచ్, ఎప్పుడూ రానివాడివి ఈలావచ్చేవు? చాలాఆనందకరంగావుంది. రా కూర్చో. రా. నీకో శుభవార్త చెప్పబోతున్నా. హెర్మన్ నాఅసిస్టెంటు కాబోతూన్నాడు. రీసెర్చికి బర్లిన్ వెళ్ళబోతాడు. ఇంక వాలంటీనా చెక్కడం, రెడ్‌స్క్వేర్‌లో క్రెమ్లిన్‌కి ఎట్టఎదట స్థాపించబోతూన్నారు. అన్నీ సుముఖంగా వున్నాయి. ఉ. నావద్ద ఒక గ్రాడ్యుయేట్ స్టూడెంటువుంది. ఎలెనా మాకరోవా అంటూ ఆమెగారు ఒకమ్యూనిస్టు మానవస్వభావపరిశీలనకి ఒకలేబరేటరీ తెరవాలంటుంది .." ఇంతకాలమూ కుందేళ్ళస్వభావాన్ని పరిశోధించేవు. చాలు, ఇంక ఈపాటికి నీదృష్టి మానవసమాజంమీదికి మరల్చవలసిన దినం వచ్చింది..." అని కూర్చుంది. ఏమనేది? మనకుర్ర వాళ్ళకి వట్టిహడావిడితప్ప మారుఆలోచనలేదు...ఏమంటావు?

బోబ్రోవు — మానవస్వభావవివేచనం రాజకీయవేత్తల వ్యవహారం. మీరూ నేనూ జీవశాస్త్రజ్ఞులం.

కాస్తాల్‌స్కీ — ఈజీవశాస్త్రమే రాజకీయాలకి స్వస్తి చెప్తుంది. మానవుని భవిష్యత్తు కార్యకారిణీసమితులలోనూ, కమ్యూనిస్టుపార్టీ సంస్థ

లోనూ కాదు నిర్ణయించబడవలసినది. జీవచైతన్యశక్తిని పరిశోధించే ఇన్స్టిట్యూట్ లలో నిర్ణయించబడాలి.

బోబ్రోవు— మాకరోవా అభిప్రాయం అదికాదు.

కాస్టాల్స్కీ— కావచ్చు. ఇది నాఅభిప్రాయం.

బోబ్రోవు— ఈ నెల్లాళ్ళ ప్రయాణంలోనూ చాలాసంగతులు చూడ గలిగేను. నాకు రాజకీయాలంటే ఏమిటో తెలిసింది. కుందేళ్ళనిపరిశోధించడంలోకన్న మానవుని పరిశోధించడం ఎక్కువగడిబిడియైన వ్యవహారం అని ఇప్పటికి నానమ్మకం.

బోరోడిన్— ప్రజల్ని అదుపులోవుంచుకోడం అనేది అంత చులకనైన పనికాదు.

వాలంటీనా— కుందేళ్ళమాదిరిగానే ప్రజల్నికూడా పరిశోధించడం ఆదో చిత్రంగావుంటుంది. చెవివెనక గీరుతే నిముగడు మంచిగా మాటవింటాడు! (తలుపుచప్పుడు. వర్గాసోవ్ వస్తాడు.) సెమియోన్ సెమియోనోవిచ్! (కాస్టాల్స్కీ వర్గాసోవ్ దగ్గిరికి పరుగెత్తుతాడు.)

కాస్టాల్స్కీ— కాయా... పండా? (ఆగుతాడు.)

వాలంటీనా— అభినందించివచ్చా?

వర్గాసోవు— పరాజయం!

బోరోడిన్— పరాచికం చేస్తున్నావు! సెమికూన్! హాస్యం!

వర్గాసోవు— పరాచికం కాదు. ఇవాన్! మనం ఓడిపోయేం.

బోరోడిన్— అయితే, ఎఫ్రిమ్ ఎఫ్రిమోవిచ్, అలగ్జాండర్ గ్రిగరోవిచ్ లు ఏమంటూన్నారు?

వర్గాసోవు— వాళ్ళకీఆశలులేవు. (నిశ్శబ్దం)

బోబ్రోవు— అయితే మాక్రోవా రీసెర్చి అసిస్టెంటుగా నియమించబడిందా?

వర్గాసోవు... ఔను. ఎలెనామిఖైలోవ్నామాకరోవా.

వాలంటీనా— అయితే బెర్లిన్ వెళ్ళేది ఎవరు?

వర్గాసోవు— ఇంకెవరు?... ఆవిడే... వసంతఋతువులో అప్పుడది ప్రయాణం... ఏమీ అనుకోలేం. (కూర్చుంటాడు.)

బొరోడిన్—(అరుస్తాడు.) నేనొప్పుకోను! సొంగ్రాండ్రెల్సు! ఎందుకూ కొరగాని చవటలు!

(పగ్గాసోవ్ అదిరిపడి నిలబడతాడు.)

వాలంటీనా—బాబాయ్!

బొరోడిన్—రాజీనామా యిచ్చేస్తా. సోమరిపోతులు! (ఆవేశంతో గదిలో అటూయిటూ హడావిడిగా పచారుచేస్తాడు.) ఏదీ కాగితం ఒకటి ఇల్లాఇవ్వండి. వ్రాసిపారేస్తాను. లండన్ పోతాను. వాళ్ళు ఎంతకాలం నుంచో ప్రాధేయపడుతూన్నారు రమ్మని. నే నీ మాకరోవాతో కలిసి పని చెయ్యను. వట్టిమట్టిబుర్ర. వట్టికర్రతల. (బల్లమీద కొడుతూ) మట్టిముద్ద! దూదిపింజ! కర్రపొట్టు! అంతే మరేమీ లేదు.

వాలంటీనా—ఊరుకో బాబాయ్! ఊరుకో! నీ గుండె.

బొరోడిన్—పోనీలే. గుండె నొప్పివస్తే వచ్చింది. ఈ దేశంలో సైంటిస్టుల అవసరాలు ఏలావున్నాయో ప్రపంచానికి తెలియపరుస్తా. వైపీజన్ ట్సీ! పీళ్ళా మందుకొచ్చేది? కూ! వాళ్ళ నూర్గులులోంచిబాధ్యతగల శాస్త్రజ్ఞపదవులకి విద్యార్థుల్ని పంపటమా? ఏమిఆలోచన? వాక్యంలో 'కామా'లు ఎక్కడ పెట్టాలోకూడా తెలియదుకదా ఆవిడకి. మరోభాష ఏదీరాదుగదా? మహాగొప్ప అసిస్టెంటు! చెప్పాలంటే సిగ్గు.

జఖారోవు—(మనసులోనే అనుకున్నట్లు) ఎందుకూపొందని జీవితం.

బొరోడిన్—ఏమిటి?

జఖారోవు—మనది ఎందుకూపొందని జీవితం అంటూన్నా. ఓర్పు వహించాలి. శ్రీకృష్ణుడేమన్నాడు; "కష్టసుఖాలు వస్తూంటాయి: అంతమాత్రంచేత అధైర్యపడకు. వీటన్నిటికి అతీతుడవై పరివర్తించడానికి ప్రయత్నించు?"

బొరోడిన్—ప్రయత్నించు. ప్రయత్నించు.

(వెనకకీ ముందుకీ పచారుచేస్తాడు.)

వాలంటీనా—పాపం, హెర్మన్! చాలా విచారపడుతూన్నావు.

కాస్టాల్‌స్కీ—ఏమీలేదు. (హేళనగా) నేను చాలా అదృష్టవంతుణ్ణి. నేముట్టుకున్నదల్లా బంగారం. అంతా ఆనందమే. ఊం. ఎంత అదృష్టం? గురూజీ! కుందేళ్ళతో చిరకాలం బాధపడ్డారు. ఇంక 'వైవిజన్‌టీస్' ల నడవడికలు పరిశోధించవలసిన సమయం వచ్చింది. అదికూడా సహజచైతన్యశక్తి వలన ఏర్పడినదే. గురూజీ! వాళ్ళకి మనంటే భయంగా వుంది. వాళ్ళు మనల్ని నమ్మకంలేదు. ఎలకలమాదిరిగా మన శాస్త్రీయపరిశోధనలలోకి శేలూ - లకులూగా ప్రవేశిస్తున్నారు. విజ్ఞానం చేతచిక్కకి మనపనిపట్టేస్తారు.

బోబ్రోవు—నాకు చాలా సంతోషంగావుంది. (అందరూ ఆతని వేపే తిరిగిచూస్తారు.) నువ్వు బెర్లిన్ వెళ్ళకపోవడం నాకు చాలా సరదాగావుంది.

బొరోడిన్—ఎలకలన్నావే అది పొరపాటు. అబ్బాయి! నువ్వు పొరపడ్డావు. అల్లాగ అనుకోడానికి వీలులేదు. ఈ వైవిజన్‌టీస్‌లకి న్యాయందు భక్తివుంది. విశ్వాసంవుంది. నన్నొక నిధిలా చూసుకుంటున్నారని కూడా చెప్పవచ్చు. నన్ను గొప్పగా చూసుకుంటున్నారి—ఎలకలా? తప్పు. పొరపాటు. దానికి నేను అంగీకరించను

కాస్టాల్‌స్కీ—మా పెద్దలు చేసిన అపరాధాలు ఏమిటో కూడా మేము మరిచిపోయినా, వాటిమూలంగా మాకు బాధలుపడ్డంలేదు. గార్బరోసాకి ఎర్రటి గడ్డంవుందనీ, ఫ్రాన్సుని పోప్ స్త్రీలుకొంతకాలం, గూయీలుకొంతకాలం పాలించేరనీ తెలుసు. అంతే. అంతకుమించి గతం ఏమీ జ్ఞాపకంలేదు. అవసరంలేదుకూడాను. మా తండ్రి చేసేదు ఇదంతా. విన్నావా? మా తండ్రి!

బొరోడిన్—తప్పు తప్పు. నువ్వు కష్టేనా తెగదని రోజులనాటికప్పుడే మీ తండ్రి అకాడమీలో సభ్యుడయ్యేరు...తప్పు...

వాలంటీనా—హెర్మన్! ఇంకా బాగా చదువు. ఇదివరకటికంటె రెండు - మూడురెట్లు బాగా చదువు. బాగా పైకెరా. ఇతరుల్ని మించు.

ఒక శాస్త్రీయగ్రంథం వ్రాయి. పేరు తెచ్చుకో. తప్పకుండా నువ్వు పేరు తెచ్చుకోగలవు.

బొరోడిన్ — ఔను, నువ్వు ఇంకా బాగా చదవాలి. నేనుకూడా సాయంచేస్తాను. ఏదోఒక ప్రత్యేకవిషయం తీసుకుని కృషిచెయ్యి.

కాస్టాల్‌స్కీ — అల్లాగే రాత్రి తెల్లవార్లూ చదువుతాను. ఊవరం మానేస్తా. సంగీతం కట్టిపెట్టేస్తా. పేరుపడాలి గొప్పసైంటిస్టుని. అప్పుడు ముట్టుకోవాలి, సాంఘికపరిస్థితులు కారణంగా నాలాగే అణిచివేయబడుతూన్న వాళ్ళందరిబదులూ ప్రతీకారం తీర్చుకుంటాను.

బోబ్రోవ్ — ఏంచేసినా చేయిగాని, ఊవరంమాత్రం మానకు, నీపుణ్యమాయిరి!

వాలంటీనా — మావారు చెప్పినమాట నమ్మకువగనక హెర్మన్, నన్ను గురించి ఎంత తెలుసో నిన్ను గురించి అంతే ఎరుగును. ప్రపంచం అంటే ఏమిటో, మనుష్యజీవితం అంటే ఏమిటో కూడా తెలియనిమనిషి. ఆ చెవులపిల్లులూ - ఆకుకూరలూ అదే ఆయన ప్రపంచం. హెర్మన్! ఎన్ని ఆటంకాలు వచ్చినాసరే, ఒక మహాపురుషుడివి కా. (వెళుతుంది.)

కాస్టాల్‌స్కీ — నికోలాయ్ కాశ్యానోవిచ్, కోటోమిన్ ప్రియశిష్యుడివి గదా, తనశిష్యుడు ఇబ్బందిలోవున్నప్పుడు ఈలాగే వదిలిపెట్టేసేడా?

బొరోడిన్ — నిజం. కోటోమిన్ తనశిష్యులమీద ఈగవాలనిచ్చే వాడుకాదు. ఔను. కోటోమిన్‌కి ఈవిషయం తెలియపరుస్తా. ఆతనిదగ్గర ఫిర్యాదుచేస్తాను. ఫిర్యాదుచేసితీరుతా ..ఏమిటి?

వర్గాసోవ్ — ప్రొఫెసర్ కోటోమిన్‌ని నిన్నరాత్రి అరెస్టుచేసేరు.

బోబ్రోవ్ — కోటోమినా? అరెస్టా?

బొరోడిన్ — అంతకంతకి మరీఅధ్వాన్నంగావుందే. అల్లాంటివాణ్ణి ఎవ్వరికీ అపకారంచేసే రకంకాదే. ఏమిటిది? ..వీళ్ళకేం పోయేకాలం కలిగింది? అరగగే!

బోబ్రోవు—ఏమైనా అడిగితే ప్రజలు వర్గపోరాటం సాగిస్తున్నా రంటారు రాజకీయవేత్తలు.

జఖారోవు—నన్ను కూడా... ఇవాళ!... నన్ను కూడా యూనివర్సిటీలోంచి తరిమేసేరు.

బొరోడిన్—వేళాకోళం. అబ్బే! ఏమిటి?

జఖారోవ్—ప్రాచ్యమతాలమీద నావుపన్యాసం పూర్తిఅయినాక చప్పిదవడలూ వాడూ ఒక కుర్రాడు లేచి, కళ్ళజోడులోంచి చూస్తూ నీకు మార్క్సియన్ పునాది లేదు—అన్నాడు.

బొరోడిన్—అయితే నువ్వేమిటి అన్నావు?

జఖారోవ్—కోపం మనస్సులోనే అణుచుకున్నా. అహింసఅంటూ ప్రాకులాడే మానవుల్ని చూసినప్పుడు నవ్వాలనుకుంటూవుండేవాడు అంటారే ఆ "డీయూరో" మృగయాదేవత జ్ఞాపకంవచ్చేడు... నేను మాట్లాడకుండా ఈవలికి వచ్చేసి, నీసలహా తీసుకుందామని తిన్నగా వచ్చేసేను.

(కింబయీవ్ అనే కూలీవస్తాడు. పడుచువాడు. మనిషి . అమాయకంగా వున్నా ఆత్మవిశ్వాసంగలవాడు. మంగోలియన్ లక్షణాలు పూర్తిగావుంటాయి. మాటలోకూడా ఆయాసవుంది.

కింబయీవ్—ఆహా! ఎంతమంచిపుస్తకాలు! ప్రొఫెసర్ బోబ్రోవ్! (ఆశ్చర్యంతో తెల్లబోతూన్న బొరోడిన్ చేయిపట్టుకు వూపి) నా పేరు, నా పేరు హుసేన్ కింబయీవ్. గ్రాడ్యుయేట్ స్టూడెంటుని 'వైశేషికయట్'ని. ఆరోగ్యమా? కామ్రేడ్! నా కాగితాలు ఇవిగో.

బొరోడిన్—బోబ్రోవుని నేనుకాదు. నీకు మతిపోయింది.

బోబ్రోవు—బోబ్రోవుని నేను.

కింబయీవు—క్షమించండి! (కాగితాలు చూపుతాడు.) కిలో-ఓడా నుంచి ఇప్పుడే ట్రయిన్ లో వచ్చేను. వర్కర్స్ విద్యాలయంలో చదివేను. ఇప్పుడింక ఈ ఇన్స్టిట్యూట్ లో వుంటాను. గట్టిగా చదివేస్తా... (అమాయకంగా) ఓరిబాబోయ్! ఎన్ని పుస్తకాలు? ఇవన్నీ చదవవలసినవి కాగు: ఇరవై

యేళ్ళు వచ్చేవరకూ ఖా, ఏమీ చదవలేదు. ఆలోటు ఇప్పుడు కూడదీసు కోవాలి. కాజర్‌స్థాన్‌లో ప్రజలు పాపం చాలా అనాగరికంగావున్నారు. నేను ఆలోటు పూర్తి చేసుకోవాలి. ఇక్కడికి చదవడానికే వచ్చేను. ఒక్క క్షణంకూడా వ్యర్థంగా పోనియ్యకుండా వచ్చిపడ్డా మాకెక్కడా పుస్త కాలూలేవు చెప్పేవాళ్ళూలేరు.

బొరోడిఞ్—పరాయివాళ్ళ కొంపలో అర్థరాత్రి దూరడానికి బదులు రేపు ప్రొద్దుట ఇన్‌స్టిట్యూట్‌కే రాకపోయినావూ?

కింబయీవ్—అప్పుడే అర్థరాత్రా? ఇప్పుడేకాదూ ఎనిమిదిఅయిం దీ. ఒక్కసాయంకాలంమాత్రం ఎందుకు వ్యర్థంగాపోనియ్యాలి. బోబ్రోవు ఏదో ఓపుస్తకం ఇస్తే ఈవేళ రాత్రికి చదువుకుంటాను. చూసేవూ కామ్రేడ్, నీపుస్తకాలనిండా దుమ్మే. ఎప్పుడూవీటిని చదవవా? నీపుస్త కాలన్నీ వ్యర్థంగావుండిపోతున్నాయి. పుస్తకాలు వట్టినే పడివుండటానికా వుంటు?

బోబ్రోవు—కింబయీవ్! రా. వెడదాం.

(బోబ్రోవు, కింబయీవూ వెడతారు.)

జఖారోవ్—ఇల్లాగేవున్నాడు. చప్పిడివడలూ వాడూ, నన్ను తరి మిన ఆకుర్రాడు.

బొరోడిఞ్—కిర్ఘిషియానుంచి అడివిమనుష్యులు ఇళ్ళల్లో చొర బడి, పెద్దగోలచేసి, ఎవడినో వొకణ్ణి పట్టుకోవడమా? వీళ్ళ సంగతి చెప్తా. సెమియాన్! జఖారోవ్‌తో మాట్లాడి, ఆతడిని ఈఇన్‌స్టిట్యూట్‌లో లైబ్రరియన్‌గా వెయ్యి. ఆమార్క్సిస్టు పునాదులేమిటో నేచెప్తా. విసారి యన్! ఈస్థానం తీసుకుంటావా?

ఖజారోవ్—ఇంతకన్నవుందీ?

వర్గాసోవ్—నేచేసిపెడతానుకాదూ? నువ్వు డిస్మిస్ అయినదా నికి పూర్వపుతేదీ దరఖాస్తుమీద వేస్తే, పూర్తిగా నీయిష్టంమీద చెయ్య బడ్డ మార్పులావుంటుంది.

జఖారోవు — అనుభవంగలవాడివి. నానమస్కారం. (మోకాళ్ళ మీద పడతాడు, బొరోడిన్ వెనక్కి తప్పుకుంటాడు.)

బొరోడిన్ — ఆతడిని లేవదియ్యండి. అదేంపని జఖారోవిచ్! విద్వాంసు డెప్పుడూ అల్లాగ వెలితిపడకూడదు. అబ్బెబ్బే!

వర్గాసోవు — (ద్వారందాకా వెళ్లి, ఆగి, కొస్టాల్‌స్కీ వేపు తిరిగి) అబ్బాయి, నేనున్నాలే, ఫరవాలేదు. నువ్వు చెప్పినవన్నీ నామనస్సులో పెట్టుకున్నాను. నాశక్తికొలదీ - ప్రతిఫలం ఏమీ కోరను, నీకు సాయం చేస్తాను.

కొస్టాల్‌స్కీ — అయితే కోటిమిన్ అరస్టయాడా?

వర్గాసోవు — ఔను.

(కొస్టాల్‌స్కీ, వర్గాసోవు, జఖారోవూ వెడతారు. బొరోడిన్ ఏదో ఆలోచిస్తూ కూర్చుంటాడు. ఒంటరిగా వున్నాడు. సమయంలోనే ఒకసన్నని, పొడుగుపాటి ఆడది బెదురుతూ నెమ్మదిగా లోపల ప్రవేశిస్తుంది. బట్టలు చిందరవందరగా పీలికలయి వున్నాయి. ఈమె పేరు అమాలియా)

అమాలియా — ఓరిదేవుడా! ఎంతముసలివాడివి అయిపోయేవు?

బొరోడిన్ — (అదిరిపడి, వెనుతిరిగి చూస్తాడు.) ఎవరికోసం వచ్చేవు? నావలన నీకేంపని జరగదు.

అమాలియా — ఒక్క కళ్లుమాత్రం మారలేదు... ఆశ్చర్యం ఏంవుంది? ఇన్నేళ్ళు...

బొరోడిన్ — నిన్నెప్పుడూ చూడలేదే.

అమాలియా — ఎంతకాలంగడిచింది?....ఇవాన్ ఇలిచ్! తాతియానాదినోత్సవం - విద్యార్థి దినోత్సవం - ఆపండిట్లో నీపాలు - విద్యార్థి సమావేశం - ఓపడుచుకుర్రవాడు వేదిక ఎక్కి - పద్యాన్ని వచనంలా చదవడం - జ్ఞాపకంవుందా? - "ఈఅనాఘ్రాతకు సుమాలపరిమళములు."

బొరోడిన్ — (తలతడుముకుంటూ) ఔను జ్ఞాపకంవుంది. ఆచలి

వింది నేనే. (మళ్ళీ ఆలోచిస్తాడు.) ఈ అనాఘ్రాత కుసుమాల - పరిమళములు...ఆగు...తెరవాలి...'శీతువునమంచుదడిసిన కిటికిటీలు. చీకటింటను వెలిగెడి దీపశిఖలు'...ఔను. జ్ఞాపకం వచ్చింది...అయితే?

అమాలియా—అది నడిశీతాకాలమే. అప్పుడే నేను గులాబీపూల గుత్తి వొకటి తెచ్చియిచ్చేను.

బోరోడిన్—ఆగు చెప్తా. (గంతువేసి, అటూ, ఇటూ పచారుచేస్తాడు.) అమాలియా కాగ్లోనా..మోలీ...ఆగు...పదిహేడేళ్ళపడుచు...తెల్లగా మిలమిలలాడే గౌను...అరే! ఆక్షణంలోనే నీవంటే నెర్రిప్రేమ కలిగింది. ఆతాలిగూనా దినోత్సవం మొదలుకొని—ఆశ్చర్యం!

అమాలియా—అప్పటికి చిన్నవాడివి. చాలా అందంగావుండేవాడివి. మెత్తగా, వుంగరాలజుట్టు...

బోరోడిన్—నువో అడ్మిరల్ కూతురువి. ఒకమిలిటరీ ప్రొసిక్యూటర్ని పెళ్ళాడి, ఆచిన్నవాడిని మరిచిపోయేవు.

అమాలియా—అబద్ధం! నే నెన్నడూ నిన్ను మరవలేదు...ఎప్పుడూ...

బోరోడిన్—బాగుంది. మన చిన్ననాటి ప్రేమని మరచిపోకుండా ఒకరికొకరు చెప్పుకోవడం చాలా ఆశ్చర్యంగా వుంటుంది. ఇంక అక్కర లేదు. ఆశ్చర్యంగావున్నా, ఆహ్లాదకరంగావుంది కాదు. ఆనందకరంగా లేదూ? (చీదుతాడు.)

అమాలియా—నాభర్త క్రిమియాలో చచ్చిపోయేడు.

బోరోడిన్—బిడ్డలెవరేనా కలిగేరా? క్షేమంగా వున్నారా?

అమాలియా—నాకొడుకు నీఇన్‌స్టిట్యూట్‌లోనేపనిచేస్తూన్నాడు. (ఆశ్చర్యపడుతూన్న ప్రొఫెసరు ముఖంచూసి) కాని నైకి అన్నావు గనక. ఆవిషయం మరెవ్వరితోటీ అనవద్దు. నాతో బాంధవ్యం, వొదులుకున్నాడు. నాకొడుకని చెప్పుకోడానికికూడా ఒప్పుకోడు. అంతా

ొత్త జీవితం ఆరంభించేదుం. వాడిజోలికి నేపోదలచుకోలేదు. అప్పుడప్పుడు ఒక్కమాటు చూడాలనిపిస్తూంటుంది. ఎలావున్నాడేమిటి?

బొరోడిన్—చాలా ఆశ్చర్యంగావుందే. నిన్ను కాదన్నాడు? పేగు తెంపుకున్నాడు? నీకొడుకు?

అమాలియా—నావర్గమూలం ఆలడికి చాలా బాధకరం. నారహస్యం కాస్తా బైటపెట్టేవు సుమా, కొంపతీసి...అలా చేయ్యకేం? యందు నాకుగల విశ్వాసంకొద్దీ, నీకిది చెప్పేను. ఇప్పుడేదో సొంది చెప్పకు బ్రతుకుతూన్నాను.

బొరోడిన్—దారుణం!

(కాస్టాల్‌స్కీ వస్తాడు.)

కాస్టాల్‌స్కీ—(బొరోడిన్‌తో) ఆర్టుకమిషన్ సభ్యులు ఒకరు చ్చేరు. (వాలంటీనాగదికి వెడతాడు.)

బొరోడిన్—(అమాలియాతో) నాతోరా, ఆవ్యవహారం ఏదో లోచించుదాం. ఎల్లాంటిరోజులు వచ్చిపడ్డాయి?

(అమాలియా బొరోడిన్‌లు వెడతారు. ఎదుటిగుమ్మంలోంచి క్లారా, టాషాలు వస్తారు. క్లారా పట్టుదల, ఆత్మవిశ్వాసమూగల స్త్రీ. నిర్మొగరాటమైన మనిషి. పూర్వకాలపు బోల్షివిక్కు. నటాషాకి 10 ఏళ్ళుంటాయి. మెడలో ఎర్రటి జేబురుమాలు కట్టుకుంది. అది 'పయొనీర్' గుర్తు. (బిడ్డల మ్యూనిస్టుసంస్థ) అక్కడున్న కొన్ని ఆటబొమ్మలవైపుకే నటాషా ఆకతురాలవుతుంది.)

నటాషా—అమ్మో! ఎన్ని బొమ్మలో!

(బోబ్రోవు, కింబయిూవు వస్తారు.)

కింబయిూవు—నమస్తే. కామ్రేడ్ బోబ్రోవు! రాత్రి తెల్లవార్లూ పదివేస్తాం.

బోబ్రోవు—వద్దు రాత్రిళ్లు పదవకు. జబ్బుచేస్తుంది.

కింబయీావు—త్వరగా పూర్తి చెయ్యాలి. (వెడతాడు.)

నటాషా—ఈబొమ్మ లెవరివి?...మీ అమ్మాయివా?

బొబ్రోవు—కాదు నాభార్యవి.

నటాషా—మా పయోనీర్ డివిజన్‌లో చిన్నపిల్లల సహా బొమ్మలతో ఆడుకోరు. పెళ్ళాలమాట అటుంచి ఆశ్చర్యంగావుంది.

(కాస్తాల్‌స్కీని వెంటబెట్టుకొని వాలంటీనా వస్తుంది.)

వాలంటీనా—మిగిలిన కమీషన్ సభ్యులు ఏరీ?

క్లారా—వాళ్ళు తమరాక రేపటికి వాయిదావేసేరు. కాని, నేను కంట్రోల్ కమీషన్ యొక్క సమావేశానికి వెళ్ళవలసివుంది. అం చేత ఇప్పుడు వచ్చేను. ఈఅమ్మాయిని కోలాయ షెకోవాయ్ కూతురు.

వాలంటీనా—నికోలాయ్ పెట్రోవిచ్ కూతురా?

క్లారా—ఊఁ. ఒకేయింట్లో వాళ్ళతోనే వుంటున్నా. బొ చూడడానికి తనూవస్తానని కూర్చుంది. పైతెరతీసి, నువ్వు చక్కనబొ చూపు.

వాలంటీనా—ఈబొమ్మపేరు 'శ్రామికుడు.' అదిఒకవ్యక్తి యొక్క చిత్రంకాదు. ఈ మనయుగంలో మ నవజీవితంయొక్క మూలసిద్ధాం మూర్తివంతం. కోపం - ప్రేమ - బాధ - విజయముల సమ్మేళనం.

నటాషా—మీ రీబొమ్మలతో ఆడుకుంటారా?

వాలంటీనా—కాదు తల్లీ. నేను ఆడుకోను.

నటాషా—అయితే ఇక్కడ ఇన్ని బొమ్మలు ఎందుకువున్నాయి.

వాలంటీనా—నువ్వు ఆడుకుందుకే.

నటాషా—నేను పయొనీర్‌ని. నాకివి ఒద్దు.

(బొమ్మలపక్క బల్లమీద కూర్చుంటుంది.)

[పెద్దవిగ్రహం పైనకప్పినదుప్పటీ కాస్తాల్‌స్కీ తొలగిస్తే కండలు - శరీరాలు - ముఖాలూ విస్పష్టంగా కనిపించే పెద్దమట్టి కనబడుతుంది]

వాలంటీనా—అదిగో.

క్లారా—అదా?—ఊహూ.

[క్లారా నిశ్శబ్దంగా ఆవిగ్రహంచుట్టూ ఒకమారు తిరిగి చూస్తుంది. రెండోమాఱు తిరిగి పరీక్షిస్తుంది. దూరంగా నిలబడుతుంది. అనిశ్శబ్దాన్ని భంగిస్తుంది నటాషా.]

నటాషా—అత్తయ్యా! ఏమిటిది?... ఒంటా?

క్లారా—నటాషా!

[బోబ్రోవు పక్కున నవ్వి గదిలోంచి పరుగెత్తిపోతాడు.]

నటాషా—అయితే ఆచిన్న మూపురాలేమిటమరి?

వాలంటీనా—కండరాలు, అమ్మా!

క్లారా—ఓహో!...(గబగబ అటూయిటూ పచారుచేసి, వాలంటీనా ఎదుట నిలబడుతుంది.) ఎక్కడ నువ్వు చదువుకొ?

వాలంటీనా—గవర్నమెంటు షాపులలో పట్టాపుచ్చుకున్నా. యేడు పన్నెండుమందికీ పట్టాలువచ్చాయి.

క్లారా—నీపేరు వాల్యాకాదూ? ఇల్లావిను. వాల్యా! ఈశిల్పకళనిగురించి ప్రత్యేకంగా నాకేమీ తెలియదు...

కాస్టాల్స్కీ—అయితే నీవు పరీక్షించడం కూడదు...

క్లారా—(కాస్టాల్స్కీతో) మనుష్యుడు పంట్లం తొడుగుతాడు. అంతేకాని పంట్లం అనే భావనని తొడగడు. అసలు వస్తువులేనిదే పంట్లం వచ్చేదెలాగ? ఎప్పుడేనా ఎరుగుదువా పోనీ? సరిగ్గా వాల్యాచేస్తూన్న పని అలాగేవుంది. ఒకభావన ఆకారంలో పెట్టబోయింది. దానిచేవా ఫలితం?

కాస్టాల్స్కీ—ఇంతవరకు సోషలిజంకూడా నూలులేని బట్టమాదిరిగానేవుంది. అయినా దానిని మనం నిర్మించుకు రావడంలేదూ?

క్లారా—ఈసిద్ధాంతాలు ఎక్కడనేర్చేవు నాయనా!

కాస్టాల్స్కీ—(చిన్నపోయి) మాలేమన్న బుక్కులోవుంది.

క్లారా.—శేషన్ బుక్ చాలా కఠినమైన గ్రంథం. రోజుకో కావ
సేనా చదువుతూంటే? ఇంకా ఎక్కువ చదువుతూన్నావా?...(వాలం
టీనావైపుతిరిగి) వాల్యా! కళకళ్లా ప్రధానం నిరాడంబరత. ఎప్పుడేనా
వేసవికాలపు సాయంకాలంపూట షికారువెళ్ళేవా? గడ్డి పచ్చగా, అం
దంగా, మంచుపదునుతో కనపడుతుంది. అప్పుడే కడిగి అమర్చేరా
అన్నట్లువుంటాయి దుబ్బులు. నదిమీదినుంచి పొగమంచు తెరవేస్తూం
టుంది. భూమి వెచ్చగా వుంటుంది. అతిప్రశాంతంగా కాలం నడుస్తూం
టుంది. ప్రతీదీ అతి సాధారణంగా నిరాడంబరంగా వుంటుంది. ఆ దేవ
దారువృక్షాలు — పచ్చికబీళ్లు — అడవిపొదళ్ళు — గోధుమచేలు. ఆ పారిశుధ్యం
చూడగానే మనస్సు ప్రశాంతి పొందుతుంది. భావాలు స్పష్టంగా, గంభీ
రంగా వుంటాయి. వాల్యా అదీవిషయం. మన శ్రామికభవనంకోసం
తయారుచేసేవు ఈశిల్పాన్ని. ఆశిల్పం చూడగానే భావాలూ, అభిప్రా
యాలూ, గాంభీర్యతని పొందాలి. కాని, దానిబదులు చూడగానే అయిదు
నిమిషాలపాటు ఆశ్చర్యంతో స్తంభించిపోయేను. వాల్యా! ఈగూనునడ్డి
పెద్దన్నని వొదిలి మళ్ళీ మొదటినుంచీ ప్రారంభించి క్రొత్తది తయారు
చెయ్యమని నాసలహా. నటాషా! పోదాం. రాత్రీ!

నటాషా—(బొమ్మలహడావిడిలో) అత్తా! మరికాస్త సేపు మా
ట్లాడరాదూ?

క్లారా—పోదాం.

నటాషా—(ఒకనిట్టూర్పు విడిచి, లేచి) అయితే నడు నాకూ చాలా
పనివుంది. శానిటరీ కమీషన్ రిపోర్టు మళ్ళీ వ్రాయవలసివుంది.

(క్లారా, నటాషాలు వెళ్ళిపోతారు. విచారంతోనూ, అవమాన పీడి
తంగానూ చూస్తూ నిలబడిపోతుంది వాలంటీనా. బోబ్రోవు వస్తాడు.)

బోబ్రోవు—క్షమించు. వాల్యా!

వాలంటీనా—నాదగ్గిరికి రావద్దు. ముట్టుకోవద్దు.

బోబ్రోవు—క్షమించు.. ఆపుకోలేక పోయేను నామాట నమ్ము.

వాలంటీనా—నాదగ్గిరికి రావద్దు. ఆనవ్వేది ఇప్పుడు నవ్వండి. వాళ్ళకి నాబొమ్మ నచ్చలేదు. (బొర్గోడిన్ ప్రవేశం.) ఇదంతా నీ "చైతన్య శక్తి" మూలంగా వచ్చింది.

బోబ్రోవు—వాల్యా! ఇదిగో!

వాలంటీనా—ఇదిగో, ఏమిటా ఇదిగ? నన్ను చూసినప్పుడల్లా... ఇంకా? ఎందు కామనసులోనే కులుకు. ఆనవ్వేది మొహంమీదనే నవ్వ రాదూ? కానీండి... (వెళ్లిపోతుంది).

బొర్గోడిన్—ఏమిటి ఈలాగ తయారవుతూన్నారు? ఏమిటిది?

కాస్టాల్‌స్కీ—ప్రజలు వర్గపోరాటం సాగిస్తున్నారు, ప్రొఫెసర్

బొర్గోడిన్—ఊరుకో. నీకూ - నాకూ తెలిసింది ఏమీ లేదు. చప్పిదవడల కిర్ఘిషియన్లు పండితుల్ని బహిష్కరించడమా? ప్రొఫెసర్లని జైళ్ళలో కూరడమా? తెలివితేటలుగల గ్రాడ్యుయేట్ స్టూడెంట్లని "వైపీజన్‌ట్సీ"లు అణిచివెయ్యడమా? ఏమిటీప్రళయం...? ఛుప్! నీకేమీ తెలియదు. తమ గతజీవితం కప్పిపుచ్చుకోడానికి బిడ్డలు తల్లుల్ని దూరం పెడుతూన్నారూ? కూతుళ్లు తండ్రుల్ని తిడుతూన్నారూ? మొట్టమొదట నేప్రేమించిన ఆమె ఈవయస్సులో నాయింటికివచ్చింది. ఏమిటిది...?

కాస్టాల్‌స్కీ—రష్యన్ విద్వాంసుల దుర్గతి!

బొర్గోడిన్—మతిలేనిమాట! అందరికీ మతిపోయివుండాలి!

కాస్టాల్‌స్కీ—మానవుని ప్రవర్తన పరిశోధించేటందుకు లేబరేటరీ పెట్టాలనే మాకగోవా సూచన అంగీకరించండి! చెవులపిల్లులతో తాపత్రయ పడ్డది చాలు. మానవునిలో మతిలేనితనాన్ని ప్రేరేపించే ఆ చైతన్యశక్తి ఏదో పరిశోధించి కనిపెట్టాలి.

బొర్గోడిన్—ఆహా! సరి! (నుదురు కొట్టుకుంటూ) శేష్! మంచి మాట! అద్భుతమైన ఆలోచన! సరే. బాగుంది. ఇంకా సందేహాలేమిటి? మనం వెంటనే మానవప్రవర్తనా పరిశోధనశాల స్థాపించుదాం. వేలకొలది

వ్యక్తుల్ని శాస్త్రీయపద్ధతులమీద, ఖచ్చితంగా, పక్షపాతం లేకుండా, పరిశోధించుదాం. మనజీవితపద్ధతులు మానవజాతికి నాశకరంగా వున్నాయని మనం నిరూపించాలి. మహాప్రళయానికి దారితీస్తున్నాయి. దేశాన్ని నడపవలసింది సైన్టిస్టులుగాని, వైవీజక్టీస్లుగాదు. నేనీవిషయం శాస్త్రీయ పద్ధతులమీద నిరూపిస్తాను.

కాస్త్రాల్స్కీ—సోవియట్ పరిపాలనా విధానం ఎందుకూ పనికి రాదని మన లేబరేటరీ నిరూపించాలి. నిజమేనా?

బొరోడిక్—అంతే!

బోబ్రోవు—అదెన్నటికీ జరగదు. హెర్మ్క్!

కాస్త్రాల్స్కీ—వాద్దువుగాని కాదూ!

[తెరం]

రెండో రంగం.

ఎలెనా ఇల్లు. అలంకారాలు అతినిరాడంబరంగా, అవసరమైన వస్తువుల్లు తప్ప వేరేమీ లేవనే చెప్పవచ్చు. ఎలెనా కొంచెం మొరటుగా కనపడే శ్రామికయువతి. బలమైనది. చురుకుగలది. అలంకార శూన్యంగా వున్నా ఆకర్షణీయ. ఆమె భర్త షెకోవాయ్ పొడుగ్గా, ఆకర్షణీయంగా వుంటాడు. శ్రామికవర్గపుగుస్తులు, పద్ధతులు అలవడినా, పూర్వకాలపువాసనలు స్పష్టంగా కనిపిస్తూంటాయి. అతని మొదటిభార్య కూతురు నటాషా, బల్లవద్ద కూర్చుని, న్యూస్ పేపరు కటింగ్లు అంటించుకుంటూంది. ఎలెనా, క్లారాని గదిలోంచి లాక్కువచ్చి, సోఫాలో కూలవేస్తుంది. షెకోవాయ్ బహుఉత్సాహంలో వున్నాడు.

క్లారా—నాకు చాలా పనుంది...పని ..పనుంది!

ఎలెనా—మనం నెగ్గేం...నెగ్గేసేం!

షెకోవాయ్—ఇన్స్టిట్యూట్ మన స్వాధీనం అవుతూంది. ప్రవర్తనాపరిశోధనశాల స్థాపించబడింది. నాభార్య – ఎలెనామాకరోవా –

దానిని నడుపుతుంది. కాని, ఆ బోబ్రోవు — అసలు ఏలాంటివాడంటావు? శాలిమచ్చులాఉంటాడు. నెమ్మదిగా బల్లఎక్కి, ఏదో పెద్దపని జరిగిపోతున్నట్లుగా .. "నేను పరిశోధనశాఖాసంచాలకుడిని. ఆ అధికారంతో, మానవప్రవర్తన పరిశోధించే శాల స్థాపించబడటానికి నేను అభ్యంతరపెడుతున్నాను."

ఎలెనా—గొర్గోడిన్ స్తంభితుడైపోయి, ముక్కుచిమ్ములు ఆరంభించేడు. బోబ్రోవు పెంపుడుకుక్క అని నేనెప్పుడూ చెపుతూనేవున్నాను. ఉన్నాడా నోరుమూసుకుని ఊరుకుంటాడు. లేదా బొగోడిన్ని సమర్థిస్తాడు. పెంపుడుకుక్కయినా ఒకమాటు కాకపోతే ఒకమాటయినా కరుస్తుంది కాని—

నటాషా—నాన్నా! ఎలెనా! అంత గోలచేస్తారేమిటి? ఏమీతోచకుండా.

సెకోవాటు—ఎంతమంది మధ్యవున్నా పనిచేసుకోవడం అలవాటు చేసుకోవాలమ్మా!

నటాషా—కొద్దికొద్దిగా అలవాటు అవుతూంది.

ఎలెనా—(నటాషాదగ్గిరికి పరుగెత్తి వెళ్ళి, ఆమెని లాగుకొని) ఈ పాటికి పత్రిక కటింగులు కట్టిపెట్టి, [illegible]రాదూ?

నటాషా—(క్లారాను అనుకరిస్తూ) నాకు పనుంది — పని — పనుంది.

క్లారా—నటాషా! నాకు తాటాకులు కట్టకమ్మా! ... అయితే బొగోడిన్ మానవప్రవర్తనాపరిశోధనశాల స్థాపించేదంటావూ? దీనికోసమే కాదూ, ఎలెనా ఇంతకాలంనుంచి తల్లక్రిందులవుతూంది? ఇప్పుడు బోబ్రోవు దానికి అభ్యంతరమా?

ఎలెనా—అతగాడేమీ చెయ్యలేడులే. దానికోసం అప్పుడే ఏర్పాట్లు జరిగిపోతూన్నాయి. విచారణసంఘాలు ఏర్పాటుచేసి వేస్తూన్నాం. బోబ్రోవుని ఇందులో వేలుపెట్టనివ్వం... ఏం, ఏమిటీ మాట్లాడవేం, క్లారా? మేంచేసింది మంచిపని కాదంటావా? ఏమంటావు?

షెకోవాయ్—ఎలెనా మంచి అదృష్టవంతురాలు. ఇక్కడికి మా దేశాలనుంచి, చెవులపిల్లుల 'చైతన్యశక్తి' కనిపెట్టే పనిలో వున్నాను. నాలో ఎదుగూ బొదుగూ లేదు. సాంఘికవ్యవస్థల్ని గూర్చి చదవడం ఆరంభించి ఇంకా ఏడాది కాలేదు. అప్పుడే రీసెర్చి అసిస్టెంటూ, స్వంతలేబరేటరీ సంపాదించింది.

ఎలెనా—నావేపు చూడు. కొద్దిరోజుల్లోనే బోగ్రోవ్ స్థానం ఆక్రమించి తీరుతా. అప్పుడు నువ్వే నాక్రింద విద్యార్థివిగా వుంటావు.

షెకోవాయ్—నువ్వెన్నడూ చెప్ప...

ఎలెనా—కాని, మొట్టమొదట అంతా నవ్వినవారే. ఈపని జరుగుతుందని ఎవ్వరికీ నమ్మకంలేదు. రాజకీయాలు శారీరక శాస్త్రసూత్రాల్ని నియమించలేదని వారందరిపూహా. నియమింపగలవని మనం చూపించాలి. మనరాజకీయాలు ప్రజల్నే మారుస్తాయి. సహజములయిన భావాలని అంతా తలచేది ఈనాడు అదృశ్యం అవుతూన్నాయి. అసూయ, అనుమానం, కోపం, భయం, అంతరించిపోతూన్నాయి. సమిష్టివిధానం, ఉత్సాహం, జీవితానందం, అభివృద్ధిపొందుతూన్నాయి. ఈనూతన చైతన్యశక్తులు అభివృద్ధిపొందేటందుకు మనం సాయపడతాం.

క్లారా—లేబరేటరీలలో మానవుని ప్రవర్తనని తయారుచేయగల రోజువచ్చిందని చెప్పుదూ. అది గొప్పమాటే. పూర్వకాలంలో మనం మంచిప్రవర్తన జైళ్ళలోనూ, ప్రవాసాలలోను, పార్టీ పనిలోనూ, నేర్చుకున్నాం. కాని, మీపడుచువాళ్ళు ఇప్పుడు ఏదికావలసినా పొందగలుగుతూన్నారు.

ఎలెనా—లేబరేటరీయే పార్టీ లోకల్ అవుతుంది.

(వాలంటీనా వస్తుంది.)

క్లారా—వాల్యా వచ్చిందే! హలో! వాల్యా!

వాలంటీనా—కామ్రేడ్ క్లారా! క్రిందటిమారు నువ్వు చెప్పినసంగతులన్నీ బాగా ఆలోచించాను. ఫ్యాక్టరీలో ఏదేనా పనిసంపాదించుకోవాలని

నా ఉత్సాహం. నన్ను పూర్తిగా మార్చివేసుకోవాలని నా సంకల్పం...కొత్త మని
షిని అయిపోవాలి. యంత్రాలు [illegible] తయారు చేయబడినట్లే, ఇప్పుడు నాలోంచి
కొత్త మనిషిని తయారుచెయ్యాలి. నాకు సాయం చెయ్యి. నన్ను తయారు
చెయ్యి.

క్లారా—అయితే [illegible] నువ్వు నాగలి కాదలచుకున్నావన్నమాట.
అంతేనా...సరే మాట్లాడుకుందాం [illegible]. మార్క్సిస్టుల పెదవులు బాగా
ఎర్రగావున్నాయేం? మొహం కోపంగా వాడినట్లుంది. కాని, నీ ముఖం
స్వభావసిద్ధంగా అందమైనదే...[illegible].

(వాలంటీనా, [illegible] వస్తారు.)

షెకోవాయి—([illegible] ఆగి) చాలా అందమైనముఖం...
[illegible]?

ఎలెనా—[illegible] పెంచుకుంటున్నది. చేసేపనిలేక మన్ను
పాలుచేస్తూ కూర్చుంటుంది.

షెకోవాయి—ఆవిడ పనిచేస్తేనా...అయినా ఇప్పుడు పూర్తిగా
మారడానికి ప్రయత్నిస్తాం దిగదా?

ఎలెనా—అనుకుంటాం [illegible].

షెకోవాయి—[illegible] మనస్సులు మారడానికి వీలు
[illegible]?

ఎలెనా—మనుష్యుల్ని [illegible] అంటే, [illegible] చేయ
[illegible] అనుకుంటున్నావా? [illegible] కానిస్టు బల్లవద్ద కూర్చున్న [illegible]
రాత్రాన [illegible]?

షెకోవాయి—అయితే [illegible] ఏమిటి?...అతగాడు మీ లేబరేటు
[illegible] కొత్త గాండ్రు [illegible]? దీనికేం అర్థంలేదు.
[illegible].

ఎలెనా—అదొక సాధారణవాదం. దాని పేరు వింటే నాకు తల
[illegible]

షికోవాయ్—అతివాదధోరణిలో పడిపోతున్నారని ఇంకా అ
లేదేం. కానీ,

నటాషా—నాన్నా! అతివాదధోరణి ప్రమాదకరమా? మితవా
ధోరణా?

షికోవాయ్—ఊరుకో.

నటాషా—ఈ రెండింటికి నాన్నా మోసకారితనం ప్రమాదకరమ
నాన్నా.

షికోవాయ్—చాలులే వూరుకో.

(బోబ్రోవు వస్తాడు. ఓవర్ కోటు ఒకటి తొడిగేడు. టోపీ చే
పట్టుకొని వున్నాడు.)

నటాషా—దానిమీద నేనిప్పుడు రిపోర్టు వ్రాస్తూండగా, ఊరు
మంటావేమిటి?

బోబ్రోవు—వాలంటీనా బొబ్రోవు ఇక్కడవుండే.

ఎలెనా—ఆమె క్లాగా స్టానిస్లావాని చూడటానికి వచ్చింది. అ
వెళ్ళవచ్చును.

బోబ్రోవు—ఎలెనా! నీతో మాటలాడడానికే వచ్చేను. లేబరే
విషయంలో తొందరపడవద్దని ఒకమారు తిరిగి హెచ్చరించడానికి వచ్చే
ప్రతివిషయం జాగ్రత్తగా ఆలోచించు. మంచిచెడ్డలు సరిచూడు. బో
డిన్ యొక్క ప్రతిసూచనా బాగా ఆలోచించు. కంగారుపడి నిర్ణయా
రావద్దు. ఇటువంటి విషయాలలో కంగారు పనికిరాదు.

ఎలెనా—ఈపరీక్షలతో ఎన్నేళ్లు గడపటం?

బోబ్రోవు—నేను భవిష్యత్తు చెప్పలేను.

ఎలెనా—నేచెప్తా విను. ఆదర్శవాదులయిన మీ బోట్లు ఒక
ఏడాదిలోకాని చెయ్యలేనిపని, మామార్క్సిస్టులూ - [illegible]
ఒక్క నెలలో చేసెయ్యగలం.

షికోవాయ్—రాజకీయాలలో, అతి ఆలోచనని '[illegible]'
అంటారు.

బోబ్రోవ్ — నాకు రాజకీయాలతో పనిలేదు.

షెకోవాయ్ — అంటే సైన్సుకీ - రాజకీయాలకీ సంబంధం లేదని చెప్పబోతున్నావా? ఈ నినాదం బయలుదేరదీస్తూన్న జనం ఏలాంటివారో మాకు తెలుసును. కాస్తాన్‌స్కీ — చెప్పినట్లు సాంకేతిక శక్తికి రాజకీయాలకి సహాయం చెయ్యడానికి ఏర్పాటు చేరని చెప్పవచ్చునా?

బోబ్రోవ్ — కాస్త్రాన్‌స్కీ — చెప్పింది అంతా వేరు - మన కేసులో పేరు పెట్టడమే అతిగాడిపని.

షెకోవాయ్ — నికోలాయ్! మీ సంవిషయమై చెప్పవస్తే ముందు నీ భార్యవిషయం చూసుకో.

బోబ్రోవ్ — చాలా తెలివిగా మాట్లాడుతూన్నావు.

షెకోవాయ్ — క్షమించు. ఇది గ్రామీణుల పద్ధతి.

ఎలెనా — నికోలాయ్! నీమాటలకి అంతంలేదు.

నతాషా — నాన్నా! ఆరుఏళ్ళు ఎప్పుడైపోయేదా? నలభైయెనిమిదా?

షెకోవాయ్ — ఏ అమ్మాయిని అడుగు. ఆమె మంచి తెలివిగలది. మీ నాన్న వరకి గ్రాడ్యుయేట్ కాగా రెండేళ్ళా కాగా? (క్షమా తలుపుతట్టుతాడు.) నేను లోనికి రావచ్చా? (వెడతాడు.)

ఎలెనా — ఆమాట నిజమే!... (నతాషాతో) ఆరుఏళ్ళు నలభై రెండు. (బోబ్రోవుతో) గాలిప్రశ్నలా నిల్చున్నావెందుకు, కూర్చో.

బోబ్రోవ్ — ఇతరుల ఇళ్ళల్లో నేనంత చనువుగా వుండలేను... అయితే నాసలహా అంగీకరించడంలేదా? వెళ్ళిపోయేదా?

ఎలెనా — నికోలాయ్. కాన్స్టాన్టినోవిచ్! నాలాగా ఇళ్ళపాటు దేశంఅంతా చుట్టి, చూసివచ్చేవు. ఇప్పటికీ ఇంకా రాజకీయాలకీ, విజ్ఞానశాస్త్రాలకీ సంబంధం లేదనే చెప్తున్నావంటే, ఏమీ చూడలేకపోయావనీ, అర్థం చేసుకోలేకపోయావనీ చెప్పాలి.

బోబ్రోవు—కాదు. నేను ఎన్నో విషయాలు చూడగలిగేను. చూసినవన్నీ ఇంతవరకూ జాగ్రత్తగా ఆలోచిస్తూన్నాను. ఈ దేశాన్ని ఇప్పుడు పాలించుతూన్నది, రాజకీయవేత్తలు. రాజకీయవేత్తలు వర్తమానయుగంలోనే తమదృష్టివుంచుతారు. కాని, వైజ్ఞానికుడు వందలకొలది సంవత్సరాలు దృష్టిలోవుంచుకోవాలి. ఎంత శ్రేష్ఠమైన రాజకీయాలే కానియ్యండి, కొన్ని కొన్ని విషయాలలో డబ్బు ఖర్చుపెట్టినట్లు ధారాళంగా ఖర్చుచేస్తుంది. కాలాన్ని చూడు; 'జైంట్' ప్రభుత్వ సాగరం పత్రికలు మునుముందు పూర్తి చెయ్యాలనీ, ఫ్యటిలోల్ ఫ్యాక్టరీ తన అంచనాలని అనుకున్న కాలానికి ముందుగనే పూర్తి చెయ్యాలనీ మీరెరుగుదురు. లోకల్ కమిటీలకి రేపు ఎలక్షన్లు జరుగుతాయని మీకు జ్ఞాపకమే. బార్లిరేషన్ పద్ధతిలో పంచుతూన్నారని మీకు గుర్తే. కాని 'ఫౌస్టు' వ్రాసిన వారెవ్వరో మీకు జ్ఞాపకం వుండదు.

ఎలెనా—ఆ నాటకం నేనెన్నడూ చూడలేదు.

బోబ్రోవు—అది చూసేదికాదు. చదవవలసిన పుస్తకం. చీనా గిన్నెకీ-సాక్సన్ గిన్నెకీ భేదం మీకు తెలియదు.

ఎలెనా—మేం గ్లాసులతో తాగుతాం.

బోబ్రోవు—అనాగరిక ప్రజలలోనుంచి చరిత్ర మనల్ని నాగరిక ప్రజల్నిగా మార్చింది. కాని, మీ రాజకీయవేత్తలు సమిష్టిత్వం అనే అమాందస్తాలో ఒక్కమాటుగా ఆశేషాన్ని దంచెయ్యాలని ప్రయత్నించుతూన్నారు.

ఎలెనా—మేము చరిత్రని సృష్టించుతూన్నాం. నీవు జీవితసత్యం గ్రహించి దానిలో పాల్గొనేవుండివుంటే మాపని వట్టినే భేదాలు నశింప చెయ్యడంమాత్రమే కాదని గ్రహించి వుండేవాడివి. (తలుపు చప్పుడు) క్షమించు. ఇప్పుడే వస్తూన్నా. (వెళ్తుంది.)

నటాషా—(ఇంతసేపూ బోబ్రోవువంక శ్రద్ధగా చూస్తూంది.) మీ వద్ద చాలా కుందేళ్ళు వున్నాయా? ఓ వందయినా వుంటాయనుకుంటా.

బోబ్రోవు—ఓమాటు వచ్చి నువ్వే చూసుకోకూడదు? మావద్ద చాలా అందమైన చెవులపిల్లులున్నాయి.

నటాషా—నాకొక్కటా పని? ఎక్కడా ఖాళీలేదు. పంచవర్ష ప్రణాళిక రిపోర్టు వ్రాసుకుంటున్నా ఇప్పుడు. (బోబ్రోవు చిరునవ్వు నవ్వడం గ్రహించింది) నవ్వకు. మనుష్యులతో ఒంటెలు చెయ్యడంకంటె ఇది కష్టమైన పనే.

బోబ్రోవు—ఎక్కడ చదువుతావమ్మా ఈరిపోర్టు!

నటాషా—మాస్కూలు క్లబ్బులో, నేను స్కూలులో రిపోర్టరుగా నియమించబడ్డా.

బోబ్రోవు—మీస్కూలులో క్లబ్బు సరదాగా వుంటుందా?

నటాషా—నాతోవస్తే చూస్తురుగాని కాదూ? నే తీసుకువెడతా. చాలాబాగుంటుంది. నాన్ననీ, ఎలెనానీ ఎన్నోమాట్లు రమ్మన్నాను. కాని, పనులుమూలంగా రాలేకపోయేరు. చాలా సరదాగా వుంటుంది. నిన్ననే మాకో కొత్తపాట చెప్పేరు. బాగుంటుంది. చెప్తాను పాడతారా?

(ఆమె పయొనీర్ మార్చింగ్ సాంగ్ ఒకటి పాడుతుంది. క్లారాగది గుమ్మంలోంచి వాలంటీనా తొంగిచూస్తుంది. బోబ్రోవును పలకరిస్తుంది.)

వాలంటీనా—కోల్యా! నేవచ్చేవరకూ ఆగుతారా? (మళ్లీ వెళ్ళిపోతుంది.)

బోబ్రోవు—చాలాబాగావుంది.

నటాషా—ఏమిటి బాగున్నది?...మనం వెళ్ళడంమాటయేమిటి?

బోబ్రోవు—రాలేను తల్లీ!

నటాషా—మీరూ అంతేనూటా? అసలు మీరు జీవితసత్యం తెలిసి దానిని అనుభవించగలుగుతే...!

(మూసిన తలుపువెనకనుంచి పకపక నవ్వు)

బోబ్రోవు...సరే. వస్తానులే.

నటాషా—సరే! (చొక్కాపట్టుకులాగుతూ) అయితే నడవండి. మళ్ళీ వద్దంటారుగనక!

(బయటికి పరుగెత్తి వెళుతుంది. ఎలెనా వస్తుంది.)

ఎలెనా— కాస్టాల్స్కీ ఇప్పుడే ఫోన్ చేసేడు. వాళ్లు ఆరువిచారణసంఘాలని తయారుచేసేరట. ఈపాతబండి (ఇన్స్టిట్యూట్) ఏలాగైతేనేం ప్రయాణం మొదలు పెట్టింది, మాచిన్న వైజ్ఞానిక విద్యాలయం, యుద్ధకాలపు వేగాన్ని అందుకుంది. చూస్తుండు. రెండేళ్ళల్లో ఈచిన్నయింటి నుంచి ఆరంతస్తుల మేడకి మారుస్తాం... హుఁ.

బోబ్రోవ్— ఎలెనా! మీమానవప్రవర్తనా పరిశోధనశాలనిగూర్చి నాకు తెలిసినవిషయాలు నీకు చెప్పడానికి వీలులేదు. అది కుటుంబమర్యాద. కాని, మళ్ళీమళ్ళీ చెప్తున్నా. జాగ్రత్తగా వుండు. ప్రమాదకరమైన వ్యవహారంలో చిక్కుకుంటున్నాం. (బయలుదేరేడు.)

ఏలెనా—తరువాత కలుసుకుందాం.

(వీధిలోకి పోయేటందుకు దుస్తులు వేసుకుని నటాషావస్తుంది. ఆమె చేతిలో బోబ్రోవ్ 'ఓవర్ షూ' లు వున్నాయి.)

నటాషా—వెడదాం రండి. నేను తయారు.

(బోబ్రోవ్ నటాషాతో వెడతాడు.)

ఎలెనా—ఇంత పట్టుదలగా వ్యతిరేకింమచుతూన్నాడేం చెప్మా. ఏమిటో ఆకుటుంబమర్యాదలు? అల్లా అనడంలో వుద్దేశ్యం ఏమిటి?

(క్లారా గదివద్దకు వస్తుంది. షకోవాయి పకపకనవ్వూ, వాలంటీనా గొంతుక, వినబడి అంతలో అభిప్రాయం మార్చుకుని, బల్లవద్ద కూర్చుండి, బ్రీఫ్ కేసు దులుపుతుంది.) ప్రస్తుత రాజకీయాల క్లాసుకి వెళ్ళలేకపోయేను. పార్టీలోకల్ లో మళ్ళీ పీకిమీదికివస్తుంది.

(షకోవాయ్, క్లారా, వాలంటీనాలువస్తారు.)

వాలంటీనా—నికోలాయ్ పెట్రోవిచ్! "శ్రామిక వైజ్ఞానికుడు" అనే శిల్పానికి నువ్వు "మోడల్"గా వుంటే చాలా బాగుంటుంది. నీవు పూర్తిగా ఫ్యాక్టరీ తయారీ. నీఆత్మవిశ్వాసం – నీపద్ధతి – నీకంఠం... అంతా... ఒకప్పుడు గ్రీకులు తమ సౌందర్యదేవతా ప్రతిమల్ని అవిసె

మా నేలలో ఊడిన చెట్లవాళ్లం, ఆకలవరాయిలో వేసిపుట్టి, సహజంగా మన
పడటానికి కాని, మనం, ఇప్పుడు మన విగ్రహాల్ని మిమ్మల్ని నా నేలలో
కాచాలి! కార్మికుల పొలాలలోనూ, మానవుల చెమటలలోనూ, నాటబ
య్యాలి. అప్పుడు వస్తుంది వాటికి జీవకళ.

క్లారా—చెమటలు కక్కుతూ, ... వారు. పరిశుభ్రంగా వుండటానికంటూ, మేము స్నానశాలలు కట్టిస్తున్నామే నా?

వాలంటీనా—త్వరగా ఫ్యాక్టరీకి పోదాం. నేను అన్ని విషయాలూ, ముట్టుకుచూడాలి. శాశ్వతమైన విషయాలు గమనించాలి. నేను ఆద్యంతం పూర్తిగా మారిపోవాలి... కాని, ఏది నా భర్త?

ఎలెనా—మీ భర్త సహాయకుడితో ఫ్యాక్టరీకి వెళ్ళాడు.

వాలంటీనా—ఇక్కడ్నుంచి వెళ్ళడం ఎట్లా?

షెర్బోవా—కారువాడే దారి చూపిస్తుంది.

వాలంటీనా—(చేయి చూపిస్తూ) సెలవు.

ఎలెనా—(ఖండితంగా) తరవాత కలుసుకుందాం.

షెర్బోవా—(వాలంటీనాను గుమ్మం దగ్గరదాకా పంపి, తిరిగివచ్చి) ఇంతకంటె కొంచెం మర్యాదగా వుండలేవూ?

ఎలెనా—అనవసరం. ఇది శ్రామిక పద్ధతి.

షెర్బోవా—ఇదిగో మీకు టెలిగ్రాం వచ్చింది. (ఒక ఉత్తరం బల్లపై పడేస్తాడు) అదిగో. (వెడతాడు.)

క్లారా—ఆమె నీ మనస్సుకి నచ్చలేదనుకుంటాను. నాకు ఆమెలో లోపం కనపడలేదు. ఫ్యాక్టరీలో ప్రవేశపెడదామనుకుంటున్నాను.

ఎలెనా—ఎందుకు పనికిరాని పనులు పెట్టిన పెట్టుకుని సతమతం అవుతూంటావు.

క్లారా—మీలో ఇది ఎప్పుడూ ఇక్కడే ఉంటుంది. లేబరేటరీకి పనికివస్తారా, ... ? ... మేము ప్రజల్ని వదిలిపెట్టలేము. వచ్చి

ఎలెనా—(చదువుముగించి) మొన్న అరస్టుచేయబడిన కోటోమిన్ శిష్యుడు కాదూ బోబ్రోవు? నువ్వెరుగుదువా?

క్లారా—అయితే ఏమిటి?

ఎలెనా—ఏమిటేమిటి? మతిలేదా? ఒకవిధ్వంసకారిశిష్యుడు... మన ఇన్‌స్టిట్యూట్‌లోవున్నాడు.

క్లారా—అయితే అతడుకూడా విధ్వంసకారి కావాలనివుందా?

ఎలెనా—నన్ను కాస్త ఆలోచించుకోనియ్యి! (చాలా విసువుగా వుంటుంది. గదిలో పచారు ప్రారంభిస్తుంది.)

క్లారా—ఏమిటాఆలోచన? ఈవేళ నువ్వు చాలా తప్పుదారి తొక్కుతూన్నావు. ఏమిటాచేతులు ఆలాగతిప్పుతావు? ఎందుకంత బెదురు! ఊర్లూ పేరూలేని ఆఆకాశరామన్నవుత్తరం చూసేనా?...ఆలోచించు!...

ఎలెనా—మంచిచదువుకున్నవ్యక్తి!....చీనాపింగాణీ...! వందల కొలది ఏళ్ళు! బాగుబాగు...! (వెంకెతసంగా) నువ్వు లేబరేటరీ నిర్మాణానికి ఎదురెత్తుగా నిలబడితే, నేనది స్థాపించి నడిపించేటట్లు చూస్తా.

[తెర]



రెండో అంకం

యాడో రంగం

(ఇన్‌స్టిట్యూట్ [illegible], ఎడమవేపున [illegible] [illegible]దికి ద్వారం వుంది. [illegible] [illegible]ఇన్‌స్టిట్యూట్‌లో పనిచేసేవాళ్ళు [illegible]చ్చిపోవడానికి...

[illegible] [illegible] [illegible] [illegible]మీద [illegible] కనబడతాయి. [illegible]దో ముక్కోణాలు[illegible], [illegible]చేస్తున్నారు. కింబయీవు పుస్తకా[illegible]లో పడి వెతుకుతున్నాడు.)

కింబయీవు—నిద్రకీ – [illegible] [illegible] వ్యర్థం చెయ్యడం ఏమీ బాగాలేదు. నిన్న రాత్రి నిద్రపోకుండా [illegible] [illegible]... ఇంకో పుస్తకం చదివెయ్యగలిగేను... [illegible] [illegible] [illegible] [illegible] ప్రారంభించేను. యుద్ధమూ – శాంతి; [illegible] [illegible] అభివృద్ధి; మనస్సు ఏలా పని చేస్తుంది? [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] పుస్తకాలమీద [illegible] [illegible]. [illegible] [illegible] పుస్తకం ఈలా ఇయ్యండి!

([illegible] [illegible].)

జఖారోవు—[illegible]. ([illegible] [illegible] [illegible] చూస్తాడు.)

కింబయీవు—[illegible] [illegible] [illegible]. రాత్రి తెల్లవార్లూ మేలుకొనేవున్నా [illegible] [illegible] [illegible] [illegible] చేసేనా [illegible] [illegible].

జఖారోవు—[illegible] [illegible] నిద్రపోకుండా వుండడానికి కనురెప్పలు [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] ముక్క పుట్టింది. అందుచేత [illegible] [illegible] నిద్రపోకుండా [illegible].

కింబయీవు—[illegible] [illegible]... నాకు తల నొప్పిగావుంది.

కాస్త్రాల్‌స్కీ — రాత్రి అనేది నిద్రకోసమే ఏర్పడింది. (హేళనగా) మేం నెల తరబడి నిద్రలులేకుండా వదివేమంటే అది నీకు సాగదు, బాగా అనాగరిక జాతివాడివి. నిద్రలేకుంటే నీకు ప్రమాదిస్తుంది.

కింబయీావు — అది మాకు ప్రమాదకరమా? మీకు కాదూ? మీరు గొప్పవాళ్ళూ. మేము చిన్నలమూనా? చిన్నవాళ్ళు పంటి పిడ్డలమాదిరిగా పెందరాళే నిద్రపోవాలీ? కామ్రేడ్ కాస్త్రాల్‌స్కీ! ఇదివరకు నిద్రపోయేం. చాలు. ఆరోజులుకావు ఇప్పుడు. నువ్వు చెయ్యగలపనికి రెట్టింపు పని చెయ్యగలను, నువ్వు ఒక్క నెలరోజులు నిద్రలేకుండా వుండగలుగుతే, మేము రెండు నెలలపాటు వుండగలం. నేను కాస్త్రాల్‌స్కీని ఏవిధంగానైనా సరే అందుకు తీరుతా.

కాస్త్రాల్‌స్కీ — కానీ... కానీ... కింబయీావ్! త్వరపడకు.

కింబయీావు — ఆమాత్రం నాకూ తెలుసును. (బోరోడిన్, ఎలెనాలు వస్తారు)

ఎలెనా — మన మానవ ప్రవర్తనా పరిశోధనశాలవాళ్ళు, పాలు అమ్మకొనేవాళ్ళనీ; బహిష్కరించబడిన పుస్తకవిక్రేతలనీ; దివాలాతీసిన వాళ్ళనీ పరీక్షిస్తూన్నారు. ఆమాదిరి సాంఘిక శాఖల్ని పరీక్షించడంలో వుద్దేశం ఏమిటో నాకు అర్థంకావడం లేదు.

బోరోడిన్ — మేము పరీక్షించేది వ్యక్తుల్ని, సాంఘిక శాఖల్ని కాదు.

ఎలెనా — ఎంతోమంది ఫ్యాక్టరీలలో పనిచేస్తూన్నారు కదా వారిని?

బోరోడిన్ — విజ్ఞానశాస్త్రదృష్ట్యా పాలు అమ్మువానికీ ఫ్యాక్టరీ మెకానిక్‌కీ భేదంలేదు.

ఎలెనా — మాదృక్పథంలో ఫ్యాక్టరీ మెకానిక్‌లో ప్రత్యేకత వుంది.

బోగోడిక్—[illegible], మీ అవసరం నాకు అర్థంకాదు. మీ పడుచువాళ్ళు [illegible] వేపు [illegible] తిప్పరు. వీరి అవసరం తప్ప మరొకటి కనపడదు. [illegible] శాస్త్రీలు [illegible] అవసరాలని పరిశీలించరు,

ఎలెనా—[illegible] ఏల ప్రోగుచేస్తూన్నామో తెలిసి చెయ్యాలి. కాని, [illegible] గుడ్డిగా పనిచేస్తూన్నాం.

బోగోడిక్—[illegible], కొద్ది - గొప్ప గుడ్డితనం వుంది.

జఖారోవ్—[illegible] మూర్తిమంతం. ఆమె ప్రతిమ నావద్దనుంది. [illegible].

అమాలియా—ఆవిడ ఎవరు?

జఖారోవ్—[illegible] సెర్గేవిచ్ భార్య.

అమాలియా—[illegible]! [illegible] అసిస్టెంటు కాదూ?

(ఎలెనావద్దకు [illegible] పరిశీలించి చూస్తుంది. మళ్ళీ వెనక్కివచ్చి) ఏమైనా పిల్లలా?

జఖారోవ్—మొదటి [illegible]నికి ఓ ఆడపిల్ల.

అమాలియా—నటాషా?

నటాషా—[illegible].

అమాలియా—[illegible]! ([illegible] పోయినట్లు తిరిగి చూస్తుంది.) నటాషా! పటికి [illegible] తింటావా? ([illegible] ఓ ముక్క నటాషాకి ఇయ్యబోతుంది.)

నటాషా—[illegible]. [illegible]. ఏమిటి అస్తమానం [illegible]?

ఎలెనా—నటాషా! [illegible]!

నటాషా—ఏమిటి [illegible]? ఆవిడ అస్తమానం ఏదో [illegible]? [illegible] 'సైజు' [illegible] ఇంతే. [illegible]! ([illegible].)

కింబయీావు—కామేస్రిడ్ బొరోడిన్! ఆత్మవిమర్శనకి తావులేదా?

బొరోడిన్—నీఇష్టంవచ్చినంత ఆత్మవిమర్శన చేసుకో. నన్నుమాత్రంముట్టుకోబోకు.

కింబయీావు—ఎందుకు ముట్టుకోకూడదేం? ఆఖరుకి బద్దలయిపోయే గాజుగ్లాసులుమాత్రం ముట్టుకోకుండా వుంటామా?

[నటాషా వస్తుంది.]

బొరోడిన్—ఎవరీపిల్ల? ఏంకావాలిఅమ్మా!

నటాషా—ఎస్కర్షన్‌కి మాక్లాసుపిల్లల్ని తీసుకువచ్చేను. మీరు పెంచే కుందేళ్ళని చూడటానికి వచ్చేం.

బొరోడిన్...ఇక్కడికి ఎస్కర్షన్లు ఏమీ పనికిరావు...హార్మన్!

(కాన్స్టాన్‌స్కీతో తనగదిలోకి వెళ్ళిపోతాడు.)

ఎలెనా—ఏమిటి నటాషా! ఇదేం మ్యూజియమా?

నటాషా—బోబోర్రివు రమ్మన్నారు...మొదట్లో ఆయనే పిలిచేరు. ఇప్పుడీ పేచీ...

కింబయీావు—అంతమాత్రానికి కుందేళ్ళు చచ్చిపోవు. మీవాళ్ళని లోపలికి తీసుకెళ్ళు, నటాషా!

ఎలెనా—ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరులా మాట్లాడుతున్నావే. ఇదెప్పటినుంచి.

కింబయీావు—మొదట నాకే ఇస్తానంటే, నేను వొద్దన్నాను. కావలసివస్తే బొబ్రోవుని అడుగు. కూర్చో, నటాషా! (జఖారోవుతో) కోటోమిన్ దొరికిందా?

జఖారోవు—(ఒకపుస్తకం తీసి, అట్టలోపలచదివి మూసిపెట్టేస్తాడు.) ఇన్‌స్టిట్యూట్‌లో కోటోమిన్ పుస్తకాలు ఏవీ లేవు.

కింబయీావు—ఈవేళ లేకపోతేపోయిరి. రేపటికేనా తెచ్చియివ్వాలి. పాతదికావాలి. తెలిసిందా? (వెడతాడు.)

నటాషా—ఈ ముసిలివాడిమీద గోడపత్రికకి వ్యాసం వ్రాస్తాను.

ఎలెనా—ఏమిటి? ఔను. ఔను. ప్రొఫెసర్ బొరొడిన్, యుద్ధం యుద్ధమే! ఈ విషయం ఏదో ప్రెస్‌లో చర్చించుకుందాం. (బల్లవద్ద కూర్చుండి వ్రాస్తుంది.)

నటాషా—నాకు ఒక పెన్సిలు ఇయ్యి. (వ్రాస్తుంది. అమాలియా వస్తుంది.)

అమాలియా—నీకూ, ఇవాన్‌కీ భోజనం పట్టుకువచ్చేను.

కింబయీవు—కానీ, అమెతో మాట్లాడేది మాట్లాడు.

బోబ్రోవు—(ఎలెనాతో) నువ్వూ, బొరొడినూ మాట్లాడుకున్న విషయాలు ఇప్పుడే చెప్పేడు కింబయీవు. వాళ్ళు నీకళ్ళకి గంతలు కట్టి చేయిపట్టుకుని నడిపిస్తూన్నారు. నువ్వు వాదిస్తూన్నావు. అభ్యంతరాలు చెప్తూన్నావు. కాని, ఆదారి వదలడంలేదు. ఇప్పటికే వేళమించింది, ఎలెనా. ఈపాటికి ఈ వాదనల ఫలితంగా నువ్వు ఒక నిర్ణయానికి వచ్చి వుండవలసిందే.

కాస్ట్రాల్‌స్కీ—అంటే మాకరోవాని నువ్వు చెప్పిన మాదిరిగా చెయ్యమంటావు! పార్టీవాడు కాని ప్రొఫెసరు పార్టీ సూచనలు ఇస్తూన్నాడే!

కింబయీవు—ఈ 'కాజక్' తనని ఎక్కడ అందుకుంటాడోనని పాపం కాస్ట్రాల్‌స్కీ మహాభయపడుతున్నాడు. 'రాత్రిళ్ళు చదవకు. పగలు ఆడుకో' — అని ఆతని సలహా. ఎలెనా! బోబ్రోవు చెప్పిన మాట విను. ఆతడు నీ మంచికే చెప్పుతున్నాడు. ఆతడే సరయిన గురువు.

కాస్ట్రాల్‌స్కీ—నిజం. నికోలాయ్ కాశ్యానోవిచ్ కోట్కోమిక్ ప్రియశిష్యుడు. ఆతని శిష్యులంతా మహాదిట్టమైనవాళ్ళు.

కింబయీవు—కాస్ట్రాల్‌స్కీ! నీ వాళ్ళంతా విఘ్నం.

బోబ్రోవు—(ఎలెనాతో). ఎలెనా! నువ్వేం మాట్లాడవేం? నువ్వు నన్ను నమ్మటంలేదు. ఇన్‌స్టిట్యూట్‌లో ప్రతివాళ్ళూ

నన్ను తప్పించుకు తిరుగుతున్నారు. ఎవ్వరూ నాతో మాట్లాడరు. తప్పని సరిగా మాట్లాడవలసివచ్చినా నా మొహంకేసి చూడరు. కళ్ళువొంచుకొని, విధ్వంసకుని గుర్తులుకోసం వెతుకుతూన్నట్లు కనపడుతారు. వెనక తిరిగి ఏమిటేమిటో రహస్యంగా చెప్పుకుంటారు ఈపరిస్థితులలో పనిచెయ్యడం అసాధ్యం. ఎలెనా! ఒక్క కింబయీవే నన్ను నమ్ముతున్నాడు. అతను కాస్త ఆసరాగా వుండకపోతే.

ఎలెనా—బోరోడిన్—నొక్క ఈలేబరేటరీ వుద్దేశ్యాల్ని నువ్వు స్పష్టంగా ఎందుకు చెప్పవు? ఈవిచారణల ఫలితంగా ఆఖరు ఋజువు చెయ్యదలచుకున్నదేమిటి? ఆవిషయం నువ్వు ఏల బయలుపెట్టవు? నీకా భయం ఎందుకు? కుటుంబమర్యాదలా! పోనీయని కోట్కోమిన్ విషయంలో కూడా నీ అభిప్రాయం తేల్చకుండా వున్నావు. ఇంకా ఇప్పుడు కాదం టావు. సింహాసనం వొదిలిన చక్రవర్తిలా ఇన్‌స్టిట్యూట్ చుట్టూ తిరుగు తావు. అది బాగులేదు. ఇది బాగులేదంటావు సలహాలు ఇవ్వబోతావు. ఒకరికి సలహాలు ఇచ్చేముందు నీకు విధ్వంసకులతో ఏమాత్రం సంబంధం లేదని ఋజువు చేసుకోవాలి. (ద్వారం వేపు నడుస్తుంది).

కింబయీవు—నీ మాటలకి అర్థంలేదు. కోట్కోమిన్‌ను పూర్తిగా బయట పెట్టడానికి అవసరమైన సహాయం నాకు పూర్తిగాచేసేను. నా రిపోర్టు పూర్తిచెయ్యడానికి కోట్కోమిన్ వ్రాసిన ఆఖరు పుస్తకం కోసం ప్రయత్నించుతున్నా.

ఎలెనా—అంతమాత్రంతో అవదు.

కింబయీవు—ఏం ఎందుచేత? ఆమాత్రం చాలు బోబ్రోవుని అను మానించడానికి నువ్వు చెప్పగలకారణాలు ఏమిటి? మనం అందరం కలిసి బోరోడిన్‌ని ఎదిరించాలి.

(ఎలెనాతో మాట్లాడుతూ కింబయీవు వెళ్ళిపోతాడు.)

కాన్స్టాన్స్కీ—మళ్ళీ ఆలస్యం అయిపోతుందేమో, గుర్రబ్బండి చేసుకు వేగంవెళ్ళ పత్రిక ఆఫీసుకి...ఎడిటరుకి జాబువ్రాయి. గురువుకి పంగ నామాలుపెట్టు. వానిమొహాన ఉమ్మివెయ్యి. భయంలేదులే—

ఆతడు చెరసాలలో పడ్డాడుకా. కావలసినంత పేరు ప్రతిష్ఠలు. ఇంకా ఊరుకుంటా వేం?

బోబ్రోవు—(అరుస్తాడు) చాలించు ఈపాటికి.

బొరోడిన్—(లోనికి పరుగెత్తివచ్చి) నికోలాషా! ఏమిటి నీ పెదవులు అదిరిపోతున్నాయి.

బోబ్రోవు—మీ శిష్యుణ్ణి పూరుకోమని చెప్పండి.

కాస్త్రాల్‌స్కీ—ఎలెనామాకరోవా దయకోసం నికోలాయ్‌కోటోమిన్ పై విమర్శ తయారు చేయబోతున్నాడు.

బోబ్రోవు—కోటోమిన్‌తో నే నెప్పుడూ ఏకీభవించలేదు.

బొరోడిన్—కావచ్చు కాని, నీ వ్యతిరేకం చూపడానికి ఇదా సమయం? ఆతను జైలులో వుండగానా?

బోబ్రోవు—ఇంతవరకే ఆలస్యం అయింది. ఆలస్యం అయినా అసలు లేనిదానికంటె నయమే నా మెత్తదనం చూసి కాస్త్రాల్‌స్కీ నన్ను అలుసు చెయ్యడానికి అవకాశం ఇవ్వను.

బొరోడిన్—(ఆశ్చర్యంతో) నికోలాయ్! నికోలాయ్, నికోలా కాకాశ్యానోవిచ్!

బోబ్రోవు—పత్రిక ఆఫీసుకి వెళ్ళుతూన్నా.

బొరోడిన్—నువ్వేం చిన్నపిల్లవాడివి కావు. ప్రొఫెసర్ బోబ్రోవ్! నువ్వు చేసేపనిలో మంచిచెడ్డలు నీకే తెలుసు.

కాస్త్రాల్‌స్కీ—అవసరం - అనవసరం, ఉపయోగం అనుపయోగం......

బొరోడిన్—మన స్నేహం చెడుతుందనిమాత్రం గ్రహించు.

బోబ్రోవు—స్నేహం కన్న సిద్ధాంతాలంటే నాకు అభిమానం.

(నటాషా వస్తుంది.)

నటాషా—మామయ్యా! ఇక్కడుండే తాత మీద వ్యాసం వ్రాసే

బోబ్రోవు—ఏమిటది? ఓహో...సరే. ఇప్పుడే చూస్తా.

(వెడతాడు.)

బోరోడిన్ — బోబోవ్! ఆ పిల్లలకి సండేళ్ళని చూపించు నాయనా!

నటాషా — (బోరోడిన్‌తో) అదీ పద్ధతి. నీ మీద వ్రాసిన వ్యాసం ప్రకటించపనిలేదు.

బోరోడిన్ — థ్యాంక్స్.

(బోబ్రోవ్ పోయిన దారినే నటాషా వెళుతుంది.)

ఏమిటీ విడ్డూరం? ఇల్లాంటి చిన్నపిల్ల నాలాంటి హోదాలోవున్న వాడి మీద రాజకీయవ్యాసాలు వ్రాయడమా?

కాస్తాగ్స్కీ — కోటోమిన్‌ని ఖండిస్తూ పత్రికలకి వ్రాయడం మరీ దారుణం... మిమ్మల్ని కూడా ఖండిస్తూ వ్రాసే రోజూ వస్తుంది.

బోరోడిన్ — ఔను. నాకు తెలుసు ప్రజలలో అల్పత్వం పెరిగిపోతూంది. వారిలో పెద్ద పెద్ద ఆశయాలేవీ లేవు. ప్రొఫెసరకీ వైవీజన్‌ట్స్‌కీ భేదం చెప్పడం కష్టం అయిపోతూంది. కాని నికోలాయ్ విషయమే విచారకరంగావుంది. పాపం, మహా అగాధంలో పడిపోతూన్నాడు. కాని, నాకేం, అది అతగాని స్వంత వ్యవహారం. నికోలాయ్ పెట్రోవిచ్ చాలా సరసుడు. అతనితో ఎక్కువ పరిచయం సంపాదించుకో. చెవులపిల్లుల్ని ఎంత ఏలా జాగ్రత్తగా పరీక్షచేసేనో అంత బాగా అతనినీ పరీక్షచేసి చూసేను.

జఖారోవ్ — నికోలాయ్ పెట్రోవిచ్‌కి నక్షత్రబలంవుంది. రతి... అంగారకుడు... చంద్రుడు... అంగారకుడు పౌరుషం – చంద్రుడు అధికారం – రతి ప్రేమ అతనిలో కలిగిస్తూన్నారు.

(సెవిస్కీ ప్రవేశం. మేనేజింగ్ డైరెక్టరు. పనిభారంచేత చాలా చిక్కిపోయివున్నాడు. చేతిలో బ్రీఫ్‌కేసు ఆడించుకుంటూ పరుగెత్తి వస్తాడు.)

సెవిస్కీ — ఇవాన్ ఇలిచ్! నీ లైబ్రరీ త్వరగా మూర్చుకో. మన ఎలవెన్నెలు కోతపెట్టేరు.

బొరోడిన్—నిన్నెప్పుడూ ఇన్‌స్టిట్యూట్ సమావేశాల్లోనైనా రావడం చూడలేదు నువ్వు మేనేజింగ్ డైరెక్టరువా?

నెమిర్‌స్కీ—గిరిగిరా తిరగడంతో వాపని అవుతూంది. ఇప్పటికి ఇన్‌స్టిట్యూట్ తాలూకు బడ్జెటు పన్నెండు గవర్నమెంటు డిపార్టుమెంటుల లోంచి పదమూడో దానిలోకి తీసుకొచ్చేను. వాళ్ళు నన్నొక సీటికి పట్టించేరు. అయినా నేను వదలలేదు. మన పని సాగితీరాలి. ఇలాంటి విషయాలలో నెమిర్‌స్కీ తగ్గేరకం కాదు. బడ్జెటు సంపాదించామా?

(బొరోడిన్‌తో ఆతని గదిలోకి వెడతారు.)

(కాస్టాల్‌స్కీ కూడా వెళ్ళిపోతాడు. వర్గాసోవు వస్తాడు. జఖారోవు ఆతనిని పిలుస్తాడు.)

జఖారోవు—కోటోమికాని ఖండిస్తూ బోగోయ్‌వ్ పత్రికలకి వ్యాసం వ్రాయబోతూన్నాడు.

వర్గాసోవు—అంతమాత్రంచేత ఆతడు బయటపడలేడు. అన్నీ ఇదివరకే సిద్ధం అయినాయి. జఖారోవిచ్! నీ కీ ఉద్యోగం ఎలా వచ్చిందో మాత్రం మరచిపోబోకు. నాతో కూడా నువ్వుంటేనే నీకు ఉపయోగం, తెలుసా? ఇప్పుడు చెప్పు అసలు సంగతి ఏమిటో ?

జఖారోవు—సెంటాగ్రాం.

వర్గాసోవు—అదేమిటి?

జఖారోవు—(బ్లాక్‌బోర్డుమీద వ్రాసిన జామిట్రికల్ డ్రాయింగ్ చూపిస్తూ) సెంటాగ్రా అబద్ధం ఆడితే సహించదు. ఒప్పైనా నిజం చెప్పాలి. లేదా నోరుమూసుకు కూర్చోవాలి. వాళ్ళువుండగా నేనేమీ నోరు మెదపను. నీతో నిజం అంతా చెప్తా.

(వర్గాసోవు బొరోడిన్ గదివేపు నడుస్తాడు. గదిలోంచి వస్తూన్న అమాలియా గుమ్మంవద్ద ఎదురుపడుతుంది. ఆమె లైబ్రరీగుండా నడిచి ఎదుటితలుపు తెరచి, హఠాత్తుగా వెనక్కి పరుగెత్తి వస్తుంది.

అమాలియా—నన్ను దాచు. నన్ను దాచు. నేనాతణ్ణి చూడకూడదు.

జఖారోవు — ఎవర్ని?

అమాలియా — తరువాత చెప్తా. త్వరగా జఖారోవిచ్! దాచు నన్ను.

జఖారోవు — ఆగు.

(పుస్తకాల బీరువాల వెనకనున్న ఒక చిన్న తలుపు తెరచి ఆమెని ఆదారిని పంపేస్తాడు. షెకోవాయ్, ఎలెనాలు వస్తారు. షెకోవాయ్ బొరోడిన్ గది తలుపు తట్టుతాడు. ఆ ద్వారం తెరుచుకుని వర్గాసోవు వస్తాడు.)

షెకోవాయ్ — వెసిలీస్కీతో నేను వచ్చినట్లు చెప్పండి. ముఖ్యమైన విషయాలు మాట్లాడవలసివుంది. (ఎలెనాతో) బొరోడిన్ మార్క్సిస్టు కాదని నేనూ ఎరుగుదును. కాని, మా ప్రవర్తనకి సంబంధించిన సమస్యలకి ఆయన కనిపెట్టిన రహస్య విషయాలు మన దేశానికి బాగా ఉపకరిస్తాయి. ఆవిధంగా ఆ ప్రొఫెసరు సోషలిజంయొక్క అభివృద్ధికి తోడ్పడతాడు. అదీ డైలెక్టిక్!

ఎలెనా — ఈ గతి తర్కాలతో నా ప్రాణం చివికిపోతూంది. మానవుని అమాయికత్వాన్ని గురించి బొరోడిన్ తనకిష్టం వచ్చినట్లల్లా చెప్తూన్నాడు. మనం విచారణ చేస్తున్నదేమిటో ఎందుకో ఆ దేవుడికే తెలియాలి. శాస్త్రాల సీమలన ఇష్టం వచ్చినట్లల్లా వ్యవహరిస్తున్నాడు. నేను వ్రాసిన వ్యాసం కూడా ప్రకటించనీయలేదు.

షెకోవాయ్ — నువ్వు రాజకీయాలు మరచి విద్యద్వాదంలోకి దిగుతూన్నావు. అందుచేత బొరోడిన్ పై నువ్వు వ్రాసిన ఖండనం విధ్వంసకులకి సహాయకరంగా తయారవుతుంది.

ఎలెనా — నీకు మతి లేదు!

షెకోవాయ్ ప్రస్తుత స్థితిలో నీతో ఒక్క బొబ్రోవే తాళింవేస్తాడు కాని, జాగ్రత్త. జ్ఞాపకం వుంచుకో. ఆతగాడు కోట్రోమిన్ శిష్యుడనీ, లేబరేటరీ స్థాపించడానికి వ్యతిరేకుడనీ మరవకు.

ఎలెనా — కోటోమిన్ శిష్యుడైనంతమాత్రాన ఇరువురూ ఒకేపనిలో నియుక్తులని చెప్పడం తప్పు.

షెకోవాయ్ — అలాగేం? (నెవిస్కీ వస్తాడు.) కామ్రేడ్ నెవిస్కీ! విన్నావూ? (పుస్తకంమీద వ్రాత చదువుతాడు.)... నాఅభిప్రాయాలతో ఏకీభవించే నామిత్రుడు నికోలాయ్ బోబ్రోవుకి — పావెల్ కోటోమిన్"... తనువ్రాసిన పుస్తకంమీద తన స్వంతదస్తూరీ. ఈఅభిప్రాయంసరుణ్ణి ఇంకా బయటపెట్టకుండా డిపార్టుమెంటుమీద అధికారంలో వుంచేము. ఇన్‌స్టిట్యూట్ యొక్క అధికారవర్గం ఆపర్ట్యూనిస్టు మార్గం తొక్కుతూంది.

నెవిస్కీ — (నవ్వుతాడు) హ్హా!

షెకోవాయ్ — నెవిస్కీ! ఇది నవ్వి వెయ్యవలసిన విషయంకాదు.

నెవిస్కీ — ఏంచెయ్యడానికీ ఏగో ఒక 'డీవియేటర్' అని నిందించకమానరు. నీపుణ్యమాయిరి, ఏంచెయ్యమంటావో చెప్పు కూ. బోబ్రోవు మీద ఈగనికూడా వాలనియ్యడు బొరోడిన్.

షెకోవాయ్ — మనం అతినిర్మొహమాటంగా వ్యవహరించాలి. ఇప్పుడు వారిద్దరిమధ్యా వెనకటంత స్నేహంలేదు. బోబ్రోవుని డిస్మిస్ చేస్తే బొరోడిన్ కాదనికూడా అనడనే నాఊహ.

నెవిస్కీ — సంగతి అలావుంటే, వ్యవహారం సాఫీచెయ్యవచ్చు. అయితే బోబ్రోవు ఖాళీలో ఎవర్ని వెయ్యడం? ఎలెనా! నీకిష్టమా?

ఎలెనా — కామ్రేడ్స్! బోబ్రోవు కాదు. బొరోడిన్, కాస్టాల్‌స్కీలే మనకి నిజమైన శత్రువులు.

షెకోవాయ్ — ఇదోకొత్త మాట. బోబ్రోవు కాదూ? సాచెయ్యాలని చూస్తుంది, ఎలెనాకి ధైర్యం చాలడంలేదు. ఈవిషయంలో మనం కఠోరంగావుండకుంటే లాభంలేదు.

నెవిస్కీ — ఆమె కిష్టంలేకుంటే షెకోవాయ్! నువ్వేవుండాలి! ఇంకెవ్వరూలేరుమరి!

ఎలెనా — కామ్రేడ్! వ్యవహారం చక్కబెట్టవలసిన విధానం అది కాదు. మరొకశాఖలోని విద్యార్థిని తనశాఖకాని శాఖలో ప్రొఫెసరుగా వెయ్యడం చాలపొరపాటు. అది బాధ్యతగలపని!

షెకోవాయ్—కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు. పైగా నీమగడు అయిన వాని విషయంలో అంత అపనమ్మకం చూపడం ఆశ్చర్యంగావుంది.

నెపిస్కీ—అతడు నిర్వహించుకోగలడా? లేడా? అనేది ఆలోచించుకోవలసిన విషయం. అంతే. నన్ను తోళ్ళకంపెనీలోంచి తీసుకువచ్చి ఈఇన్‌స్టిట్యూట్‌లో పెట్టేరు. కుందేళ్ళవిషయంలో నాకు తెలిసిందల్లా వాటి చర్మాన్ని గురించిమాత్రమే. అయినా నేనీ ఇన్‌స్టిట్యూట్‌కి మేనేజింగ్ డైరెక్టర్ని. అదీ డైలెక్టర్!

ఎలెనా—నువ్వు డైలెక్టిక్సుని గురించే మాట్లాడుతూన్నావూ?... డైలెక్టిక్స్!

నెపిస్కీ—అదో ఊతపదం అయిపోయింది. అంతా స్వేచ్ఛగా వాడేస్తున్నారు. సరేకాని, నికోలాయ్ ఏంచెప్పేవు? ఒప్పుకుంటావా? బోబ్రోవుని తప్పించేసి, నిన్నాడిపార్టుమెంటుకి ఛైర్మన్‌గా వేస్తాము.

షెకోవాయ్—ప్రెసీడియంలో సభ్యుడుగా కూడానా?

నెపిస్కీ—ఆహా! వేరే చెప్పపనిలేదు. అదివుంటే ఇదీవున్నట్టే.

ఎలెనా—లేబొరేటరీలో ఎవర్ని పరీక్షించాలి - అన్న సమస్య... బొరోడిన్ యొక్క కార్యవిధానం.

షెకోవాయ్—దానినిగురించి పత్రికలలో వ్రాయడానికి వీలు లేదు.

(నెపిస్కీ, ఎలెనా, షెకోవాయ్‌లు వెళ్ళిపోతారు. జఖారోవ్ బొరోడిన్ గదిద్వారంవద్దకు పోయి నెమ్మదిగా ధ్వనిచేస్తాడు. వర్గాసోవ్ బయటకి వస్తాడు. జఖారోవ్ అతనిని తీసుకుని బ్లాక్‌బోర్డుదగ్గరికివస్తాడు. జఖారోవ్ సుద్దతో వ్రాస్తాడు.)

జఖారోవ్—ఇదిగో... ఈ చుక్క ఆచిన్నపిల్ల. ఆ మొసంద్రి నికోలాయ్ సెర్గోవిచ్ షెకోవాయ్ (ఎడమవేపుగా క్రిందుగా ఒకచుక్క పెట్టి రెంటినీ కలుపుతూ గీస్తాడు.) అమాలిగూ కార్గినా ఈచిన్నపిల్లని ఎరుగును. (కుడిచేతివైపుగా కిందికి ఒకగీతగీస్తాడు.) తనకు, అమాలిగూకి,

షికోవాయక్కీ, ఏదో సంబంధం వుండేవుండాలి. (క్రింది చుక్కలు కలుపుతూ గీతగీస్తాడు. త్రిభుజం తయారయింది.) త్రిభుజం! నాయువురిమధ్యా గల బాంధవ్యం ఏమిటో ఎరుగుదువా? (అమాలి, సూకాల్సిన ఏరువా వెనక నున్న చిన్నద్వారం తెరుస్తాడు.) లోనికిపోయినగాను.

వర్గానోవు—(స్తంభితుడై) ఏమిటి? ... ఎలెనా ... అమాలియా...... .

[తెర]

నాలుగో రంగం

(రెండోరంగంలో నిరూపించిన మాదిరి ఎలెనా గ్రంథాలయంలో ఉంటుంది. కిబయాల్ వు పుస్తకం చదువుకుంటూ, అప్పుడప్పుడు క్రిందకొచ్చి క్లారా - ఎలెనాలతో మాట్లాడుతూంటాడు.)

ఎలెనా—నాకేమీ తెలియడం లేదు. నేను ఆపనికి తగను. బోరోడిన్ నిజమే చెప్పాడు. నావి మంచిమెదడులు కావు. అటువంటి సలకాయితో వైజ్ఞానిక పరిశోధనలకి ఏమీ లేదు.

కిబయాల్ వు—ఎలెనా! వట్టి ఛాదస్తం. నీతెలివి పరిశోధనలకి పనికి రాలేదూ? నా మొద్దు తల? నా కాంట్ తల — రాయివేసి కొడితే రాయి పగలవలసిందేగాని, దీనికి చలనం లేదు. రాత్రులు తెల్లవార్లూ మేలుకుని, ఇంతంతలావు పుస్తకాలు చదివేస్తున్నా. ఒక్కొక్క పుస్తకం పూర్తి అయ్యేటంతకి (చేతులతో చూపుతూ) అంతంతలావు అయిపోతున్నాను. త్వరలోనే ఈ యిల్లు పట్టనంత పొడుగు ఎదిగి లావున్నాను. ఎలెనా! మనం బెంబేలు పడకూడదు. ఎప్పుడూ ముందుకే.

ఎలెనా—మానవ ప్రవర్తనాపరిశోధకశాల పేరు చెబితే నాగుండెలు జారిపోతున్నాయి. బోరోడిన్ కి వల పన్నుతున్నారు. సోవియటు ప్రభుత్వంచేత అపకారం పొందినవారందరినుంచీ ప్రశ్నావళికి సమాధానాలు తీసుకుంటున్నారు— కాని మనం ఏమీ చెయ్యలేకుండా వున్నాం.

క్లారా—చచ్చాం, చచ్చాం! నిన్ను మరొకసారి పలకరించడానికి వీలు లేదు. ఏమిటిల్లా మాట్లాడుతున్నావు? మీ నాన్నగారి అభిప్రాయమున గ్రాముము.

నువ్వుకూడా కొంతకాలాలు ఫ్యాక్టరీలో పని చేసేవు. కాని, మానుకున్నానాం ఏలావున్నావో. నేబరేటరీకి భయపడుతున్నావా? చెదిరిపోయిన కుండేలులా పొదలలో దూకుతున్నావా? ఆపేవులు పుచ్చుకుని పొదల లోంచి బయటికి తీసుకొస్తాం...నలుగురిలోకి తీసుకువచ్చి, ఆలోచించే పద్ధతి నేర్పుతాం

కింబయావు—బొబ్రోవు ఈమాటలు ఇదివరకే చెప్పేడు. కానీ, బొబ్రోవుని పంపేసేరు. ఆనాడు తలవేళ్ళ వేసుకు తిరుగుతున్నాడు. బొరోడినుని వదిలిపెట్టేసేరు. కాని, మన దగ్గరికి రాలేకపోయేడు. ఎలెనా! బొబ్రోవుని పిలు. మనం అందరం కలిసి పనిచేద్దాం.

ఎలెనా—నేను ఎవర్నీ పిలవను.

కింబయావు—ఇప్పుడు నీవు నిజంగా ఒక ఉపాధ్యాయురాలివి అధ్యయనం. నీవు కమ్యూనిస్టు పార్టీ సభ్యురాలివి అయివుండీ బొబ్రోవుని సరిగ్గా చూడలేకపోయేవు.

ఎలెనా—నేనేదో బాధపడుతున్నాననుకుంటున్నావు, నికోలాయ్. ఇద్దరికీ పంక్తి భోజనాలుకూడా చెడ్డాయి. ఈవేళ ట్రెయిన్లో మేమిద్దరం వేచిపడ్డాం. చూసేవారంతా ఆనందించేరు. కాని, అలెగ్జాండర్‌కేమీ విచారం లేదు. ఆవుద్యోగానికి మురిసిపోతున్నాడు. ఆఖరికి నేను ఇంటిదాసీనై పోయేను.

క్లారా—జాగ్రత్త. లేదా పార్టీనుంచి గెంటివేస్తాం. ఆశ్చర్యకరంగా వుందే! క్లాసులోంచి బయటికి రావడంతో అన్నీ అనుమానాలే. ఎక్కువ ఆలోచనకి ఫలితం అనుకుంటున్నావేమో, కాని, అది నీ మనోదార్ఢ్యం లేకపోవడానికి ఫలితం. నీ అతి ఆలోచన కట్టిపెట్టు.

కింబయావు—ఇదేమిటి? ఎప్పుడూ వినలేదే.

క్లారా—ఆమె యిప్పుడు ప్రపంచాన్ని గురించి తెగ ఆలోచిస్తూంది. పార్టీ ఇప్పుడు వెనకబడిపోతూందిట. నే చెప్పినట్లు సాగించా, మిమ్మల్నందర్నీ ఎగరకొట్టేస్తా.

ఎలెనా—ఎగరకొట్టడం కాదు తెలివి. చేతనైతే సహాయం చెయ్యి.

క్లారా—నన్నిప్పుడు ఇన్‌స్టిట్యూట్‌లో చేరమంటావా, యేం? అరవైఏళ్ళువచ్చాక చదువుకోక మన్నుకొట్టుకోనా?

కింబయీవు—(ఎగిరి గంతువేసి) నిన్నెవరు చదువుకో మన్నారు? నిన్నెవ్వరూ చదవమనడంలేదు. మా ఇన్‌స్టిట్యూట్‌కి పోషకురాలివి ఏల కాకూడదు. ఫ్యాక్టరీఅంతా ఇన్‌స్టిట్యూట్ యొక్క పోషకులుగా చేర వచ్చునే మాకు మార్గం చూపించవచ్చునే. ఇప్పుడు మేం తొక్కినదారి పొరపాటు—పొరపాటు. హుస్సేన్‌ది చాలా గట్టిబుర్ర. ఇదంతా నేను స్వయంగా ఆలోచించినదే. (తన బుర్రపట్టుకుంటాడు.) నాకు తలనొప్పి గావుంది. రాత్రిళ్ళు నాబుర్రలో మాటలూ - పదాలూ, అటూ, ఇటూ పరుగెత్తిపోతూంటాయి. వాటిని పట్టుకోవడమే బ్రహ్మాండంగావుంది.

(షెకోవాయ్, వాలంటీనాలు వస్తారు.)

క్లారా—ఎక్కడనుంచిరాక?...ఏమిట్రా ఆనందం?

వాలంటీనా—మళ్ళీ చిత్రకళ ఎత్తుకున్నాను. ఇప్పుడు నికోలాయ్ పెట్రోవిచ్ నా కొత్తబొమ్మకి 'మోడల్' ఆ శిల్పం ఏమిటో తెలుసా? 'శ్రామికుడు: విజ్ఞానం...' అద్భుతమైన చిత్రం. అసాధారణమైన 'మోడలు...' ఆతలవాడు. చలవరాయితో చేసినట్లుగా ఏలావుందో. ఆకాళ్ళూ చేతులూ శిల్పంకోసమే పుట్టేయి,

షెకోవాయ్—వాలంటీనాఇవానోనా! ఏమిటి నన్ను తెగపొగిడేస్తూన్నావు?

క్లారా—ఫ్యాక్టరీకి వెళ్ళడంకివేళయింది, మరిచేవా?

వాలంటీనా—క్లాడ్యావాసిలీనా! అక్కడ దిక్కుమాలినహోరు, దుమ్ము. నాకు మతిపోయింది. ఒంటరిగావుండలేక చచ్చిపోయేను. ఒక్కడూ నామొహంకేసేనా చూడడు. వాకేమీ తెలియలేదు. ఎక్కడపుస్తు వదలిపెట్టేక ఏమీతోచడంలేదు.

క్లారా—మరొకర్తె, నెమ్మదిగా దాచుకుంటూంది. ..నీ విషయంలో నాకేమీ బాధలేదు. నీ ఇష్టం వచ్చినట్లు చేసుకో. కానీ—పెదవులకి రంగుపూసుకో. నీ బొమ్మలు గీసుకో నీ మనస్సుకి వచ్చినట్లు ఆనందించు. హుస్సేన్; రా నాయనా! మనం సోషకవర్గంవిషయం ఆలోచించుకుందాం.

కింబయిూవు—క్లారా! నీవింకా పసుముదానివే. మహాచురుకయిన దానివి... (క్లారాతో ఆమె గదిలోకి వెడతాడు.)

వాలంటీనా—ఆమె మనస్సుకి కష్టంతోచింది.

షెకోవాయు—ముసలిది మహాగట్టిది. ఆమెజోలికి పోబోకు. వదిలెయ్యి.

ఎలెనా—మహాగట్టి సలహా.

వాలంటీనా—నా శిల్పానికి నువ్వు 'పోజ్' ఇవ్వకూడదూ?

ఎలెనా—మాకు తీరుబడి లేదు.

షెకోవాయు—మాకు కాదు. నాకు అను...ఎలెనావున్న చోటికి కూడా కళ చేరదు. రతీవిగ్రహం నగ్నస్త్రీవిగ్రహం. శిలువపైనున్న క్రీస్తు బొమ్మ మతపిచ్చి. ఆమె వైజ్ఞానికురాలు. ఆమె మెదడు పనిచేస్తునేవుంది. కాని, సరదాలూ, సంతోషాలూ చచ్చిపోయినాయి.

ఎలెనా—నికోలాయ్!

షెకోవాయు—ఈగదివేపు చూడు! బోసికిటికీలు, నలిపిపారవేసిన న్యూస్ పేపర్లు, గోడలపై మరకలు, మేజాగుడ్డమీద చిరుగులు, సిగరెట్టు పీలికలు, ఎంగిలికంచాలు, నీళ్ళులేని నీటితొట్టె...ఇవేమీ నీకు చీమకుట్టినట్లేనా అనిపించవు. వీటిమీదికి నీదృష్టిపోరదు.

ఎలెనా—నిన్నటిదాకా తమకు మాత్రం ఇవన్నీ తోచేయా?

షెకోవాయు—నిన్నటిదాకా నేను సామాన్యమైన గ్రాడ్యుయేట్ స్టూడెంటునే.

ఎలెనా—ఒలికింది. ఈమార్పులో నాకంత గొప్ప ఏమీ కనపడటం లేదు. అప్పుడే ప్రాముఖ్యతగల పెద్ద ఆఫీసరువి అయిపోయేవు కాబోలు! '

షెకోవాయ్—కొంచెం నాగరికంగా ప్రవర్తించడం నేర్పా?

ఎలెనా—ఇల్లా అన్నావు నాకుండేది. ఇది చెప్పినట్టు చేస్తా.

షెకోవాయ్—ఆ మాత్రం పని స్వయంగా చేస్తుంది. అసలు కావలసింది జ్ఞానం.

వాలంటీనా—నే వెడుతున్నా. క్లారాతో చెప్పండి. ఆమె మనస్సుకి బాధకలిగించేనని విచారంగా వుంది.

(తలుపుపై కొడతారు. 'లోనికి రమ్మ'ని లోనుంచి క్లారా ధ్వని. వాలంటీనా క్లారా గదిలోకి పోతుంది.)

ఎలెనా—ఆస్పిల్లమంటావా నన్ను అవమానం సరిచేస్తూ.

షెకోవాయ్—ఆమె చాలా సుబాలంగా వున్నప్పుడే నీ మనస్సుని ఆకర్షించింది. సరదాలు... సంతోషాలు... నిజమే ఆ స్నేహితుల్లాగాన్ని నేను, ఇరవైమూడేళ్ళది ఆమె ఇంకా చిన్నపిల్ల, పసుమిత్రపు గుంట...

షెకోవాయ్—నీ బ్రతుకేమిటి. నీ గపాటుగా ఆడదాని మనస్సు తెలిస్తేవు.

ఎలెనా—ఈ అయిదేళ్ళనుంచీ ఆమెతో ఏమీ లేదు కాబోలనేం?

షెకోవాయ్—కాగా. పరిపాటి అయిపోయింది ... (మడిచిపెట్టిన వార్తాపత్రిక గోడకు పెట్టికొట్టి) ఈ ఈగలకి అలవాటుపడ్డావే.

ఎలెనా—(నీరులేని నీటితొట్టి షెకోవాయ్‌పై విసిరి) తుంటరీ!

(చీపురుకట్ట విసరబోయే సమయానికి వాలంటీనా ప్రవేశిస్తుంది. నిశ్శబ్దం.)

షెకోవాయ్—వాల్యా! నే నీ ఇంటిదాకా వస్తా.

వాలంటీనా—వద్దు వద్దు. నే పోతా.

షెకోవాయ్—నే వస్తాను కాదూ?

వాలంటీనా—సెలవు! ఎలెనా.

ఎలెనా—(వాలంటీనా జబ్బపట్టుకొని) వాలంటీనా, నీవు నా గదిలో ఈతనితో తలుపులు మూసుకుని కూర్చోవడం ఎందుకు? రహస్యాలు ఎందుకు?... (చేయిపుచ్చుకులాగి) దాపుడుమాటలు... మోసాలు ఎందుకు?

వాలంటీనా—నన్ను వొదులు! (బాధతో అరుస్తుంది.)

ఎలెనా—గట్టిగా! గట్టిగా! గొంతెత్తి చెప్పు నీ ప్రేమని.

వాలంటీనా— నేనెవ్వరినీ ప్రేమించడంలేదు. నన్ను వొదులు. నీ చేతులు మంచులావున్నాయి.

(వాలంటీనా విడిపించుకుని పారిపోతుంది. షెర్గోవాయ్ ఆమె వెనక పరుగెత్తుతాడు.)

షెర్గోవాయ్— అయిందా చాలు! ఈ అవమానపు పరిణామంతో చేసిన కాపరం చాలు.

ఎలెనా—([illegible]) నాకేం అనుమానం లేదు.

(కూర్చుని ఏడుస్తుంది. క్లారా వస్తుంది.)

క్లారా— ఎందుకేడుస్తున్నావు? పుప్పిపన్ను సలుపుతూందా?

ఎలెనా— నాకూ సెర్గోయ్‌కీ సంబంధం వొదిలిపోయింది.

క్లారా— ఎప్పుడేమిట్రా! ఇప్పుడే కాదూ, మూల్గుతూన్నావు. అప్పుడే ఈ ప్రయోగాలు చేయడం జరిగిపోయింది .. ఏదీ నీకళ్ళు... ఇల్లారా చూడనీ! (గడ్డం పట్టుకొని ఎలెనా మొహం ఎత్తుతుంది.) ఏడవకు అల్లాగ! ఏడవకు! కళ్ళు కడుక్కో. (చేతిరుమాలు ఇస్తుంది.) ఆడవాళ్ళకి ముందు ఏడుపుపుట్టింది. అయితే ఇది పరిణామం కలవామా?

ఎలెనా— పూర్తిగా విడిపోయేం.

క్లారా— వాలంటీనాతో వెళ్ళిపోయేడా?... అందమైనపిల్లే!

ఎలెనా— లక్కీ నువ్వు! చవట!

క్లారా— అన్నీ కనిపెడుతున్నావు.

ఎలెనా— నాకే మనసురాలేదు.

క్లారా— అయితే ఇదంతా అభిమానమేనా!

ఎలెనా— నాకెంతో సిగ్గైనది. ఇంకేం నాగొప్ప?

క్లారా— ఇప్పుడే ముసలిదానివి అయిపోయేవు కాబోలు నేం? [illegible]

వాళ్ళు వున్నారు. పార్టీద్వారా ఓపదిమంది మంచివాళ్ళని నీదగ్గిరికి పంపిస్తా. నీకు నచ్చినవాణ్ణి ఏరుకో. లేదా ఇంతకంటే మంచిమార్గం! ఫ్యాక్టరీ రెస్టారెంట్ తెరుస్తారు ఈవేళ. ఈవేళ విందు జరగబోతూంది. కులాసాగా కాలం గడిచిపోతుంది. రా, పోదాం.

(కింబయీవు వస్తాడు.)

కింబయీవు— క్లారా, ఇవిగో నాప్లానులు...ఎలెనా! ఏమిటిఅలాగ వున్నావు? కళ్ళు ఎర్రగావున్నాయేం? ఏంమండుతూన్నాయా? నాకళ్లూ ఆలాగే బాధపెడుతూంటాయి. ఇసకపోసినట్లేవుంటాయి. ఎలెనా! నీమగడున్నాడే, మహామంచివాడు. నువ్వు మంచిపెళ్ళానివి. నేనూ మంచి మగణ్ణి ఔతాను కాని, ఓమంచిపెళ్ళాన్ని వెతికి పెడతావా?

క్లారా— అయితే ఎలెనానే పెళ్లిచేసుకో. ఆమె మగడినుంచి విడిపడింది.

కింబయీవు— ఆఁ. ఆఁ. ఆఁ. విడిపడిందీ! విడిపడిందీ! పెళ్ళాన్ని విడిపడనిచ్చేడూ, నికోలాయ్, ఎందుకూ పనికిరానివాడు. నేను నాభార్యని ఆమైదానాలలోకి తీసుకుపోయి తిప్పుతా. చావగొడతాను. కాని, విడిపోనిస్తానేం?

ఎలెనా— నికోలాయీ నేనూ ఒకేపనిచేసేవాళ్లం. ఒకరికొకరు సాయంగావుండేవాళ్ళం. మాఇద్దరి ఆలోచనలూ ఒక్కటే...మాగమ్యం ఒక్కటే...ఈనాటినుంచా? అండర్ గ్రాడ్యుయేట్లం అయిననాటినుంచీ. ఆతడో పెద్దఆఫీసరు అయిపోయాడు. ఆతనికి నాఅవసరం ఏంవుంది?

(నటాషా వస్తుంది. బంగారు రంగు చేపలున్న గాజుతొట్టి మేజామీద పెడుతుంది.)

నటాషా— క్లారా! చూడు. చూడు. ఎలెనా, ఏక్వేరియం. స్కూలులో మాక్లాసువాళ్ళకి ఈఆక్వేరియం బహుమాను చేసిపెట్టేడు. మా క్లబ్బుకి తరుచుగా వొస్తుంటాడు. వసంతకాలంనాటికి కుందేళ్ళ పెంచుకుం

దుకుటీకర్రిపెట్టె చేసి పెడతానన్నాడు. రాండి. చూడండి ఎంత బాగుందో. క్లారా! ఎలెనా! హాన్సేన్!

కింబయ్యాను—ఎలెనా! ఓమారు బ్రోబ్రోవుతో మాట్లాడిచూడు. అతడు చాలామంచివాడు. అతనికి నీసహాయం - నీకు అతని సహాయం అవసరం.

ఎలెనా—వద్దు. ఆమహాత్ముడు ..ఇంక వెక్కిరింత ప్రారంభించ గలడు. "నే చెప్పలేదూ? - హెచ్చరించలేదూ?"—వద్దు నే నొక్కర్తెనీ పనిచెయ్యగలను.

క్లారా—నీకు వొంట్లో బాగాలేదనుకుంటాను. నీ పద్ధతి ఏమీ బాగాలేదు. ఏమీ బాగాలేదు.

నటాషా—క్లారా? ఇటురా. రా, ఎలెనా! హాన్సేన్! నా చిన్ని చేపల్ని ఓమారు చూడండర్రా!

ఎలెనా—బాగున్నాయి తల్లీ. వాటికన్నా నువ్వు బాగున్నావు. నువ్వు నాకడుపునే ఎందుకు పుట్టేవుకాదు?

నటాషా—అల్లా అన్నావేం?

ఎలెనా—ఒక్కచోటనే వుండేవాళ్ళు - విడిపోకుండా!

నటాషా—ఇప్పుడూ వుండడం లేదా? విడిపోవలసిన అవసరం ఏం వొచ్చింది? నీ మీద నాకు చాలా ప్రేమవుంది, ఎలెనా! కాని, నీకు తీరిక ఏదీ? (హుకోవాయ్ గదిలోంచి వెళుతూంటాడు,)

నటాషా—నాన్నా! నా ఎక్వేరియం చూడు! నాన్నా!

హుకోవాయ్—నన్ను చంపకు! (వెడతాడు)

నటాషా—ఏం వొచ్చిందబ్బా! చిత్రంగావుందే.

ఎలెనా—చిత్రంగా వుంది.

(ఒక్క క్షణం నిశ్శబ్దం. నటాషా, తన బంగారు చేపల తొట్టెతో ఆడుకుంటూ, తనలోతానే, తన పాఠశాల సంగతులు చెప్పుకుంటూ వుంటుంది.)

నటాషా — స్యెర్యోవ్యకాని మాటాడించి ఎక్స్‌పెల్ చేసి వేసేరు...అతని తండ్రి మతగురువు. కాని, అతడు తానో గుమాస్తా కొడుకునని చెప్పేడు... మా నాయకుడు ఏమన్నాడో తెలుసా. స్యెర్యోవ్యకా మనల్ని మోసం చేసేడు. శ్రామికవర్గాన్ని మాత్రం మోసగించడమా అలాంటివాడు? అత్తయ్యా! శ్రామికవర్గాన్ని మోసగించడం చాలా తప్పు.

క్లారా — మీ నాయకుడు చెప్పేడు గనక తప్పే అయివుంటుంది.

నటాషా — పందెం. అందరికంటే ముఖ్యమైన నాయకుడు ఎవరో చెప్పు? చెప్పగలవా? నేను చెప్పగలను. అందరికన్నా ప్రధాననాయకుడు సార్ట్రీ...(చేపల్ని చూస్తూ) చేపలు ఎలాగ మునుగుతూన్నాయో చూడు.

ఎలెనా — క్లారా! ఈచిన్నబిడ్డ నాతో వుండిపోతే బాగుండును... నాకో ఆడు బిడ్డయినా కలిగింది కాదేమిటి? కాస్త దానితోనే నా కా క్షేపం అయివుండును.

క్లారా — చాలులే. ఎందుకేమిటి? ఇప్పుడే వయసు మళ్ళిపోయిం దా? బట్టలు వేసుకో. రెస్టారెంటు తెరిచే వేళయింది. పోదాం.

ఎలెనా — నిజం. క్లారా! ధైర్యం చిక్కబట్టుకోవాలి. క్షమించు నడుం. పోదాం.

కింబయీవు — నేనూవస్తా. ఎలెనాని ఒక్కక్షణంకూడా వద తలుచుకోలేదు. ఒంటరిగా తిరిగి రావడం మంచిది కాదు, నాదగ్గర మూడ ట్రామ్‌టిక్కెట్లున్నాయి. నడవండి.

[క్లారా, ఎలెనా, కింబయీవులు వెడతారు. నటాషా ఒక్క వుంటుంది.]

నటాషా — బలేగావుంది. పీక్కుతినేవాళ్ళు ఎవ్వరూలేరు. చేపల కాస్త మేలినేస్తా. మజాగావుంది. (పాడుతుంది.)

బలే మజాగా వున్నాదీ
బందరు చేపల - చెరలాటాలు
బలే మజాగా వున్నాదీ...

[కాస్టాల్‌స్కీ వస్తాడు.]

కాస్టాల్‌స్కీ—మీ నాన్నని ఓమారు పిలుస్తావా అమ్మా!

నటాషా—కూర్చోండి. (పరుగెత్తి వెడుతుంది. కాస్టాల్‌స్కీ కూర్చుంటాడు. నటాషా – షెకోవాయ్‌లు ప్రవేశిస్తారు.

షెకోవాయ్—పోయిపడుకో, నటాషా!

నటాషా—చేపలతో ఆడుకుందాం.

షెకోవాయ్—పోయిపడుకోవమ్మా!

నటాషా—నా చేపల్ని ఎవ్వర్నీ ముట్టుకోనీయం. (వెడుతుంది)

కాస్టాల్‌స్కీ—నికోలాయ్ పెట్రోవిచ్! నీకు దేవుడంటే విశ్వాసంవుందా?

షెకోవాయ్—ఏమిటా ప్రశ్న?

కాస్టాల్‌స్కీ—అయితే నమ్మవన్నమాట. అంటే దయ్యాలంటే కూడా నమ్మకం లేదన్నమాటేనా? ఆత్మల బాంధవ్యం అన్నా నమ్మకం లేదు కాదు?

షెకోవాయ్—మతిపోయిందా, లేక నన్ను బోల్తాకొట్టించాలని చూస్తున్నావా?

కాస్టాల్‌స్కీ—కాని వర్గబాంధవ్యం ఒప్పుకు తీసుతావని నానమ్మకం. సాంఘిక ఐక్యత – సమానత్వాన్ని నువ్వు ఒప్పుకుంటావు. చెప్పవేం సమాధానం ... నిజంగానే అడుగుతూన్నా ... వర్గసోదరులు కావడానికి ఎవరికేనా అవకాశం వుంటుందంటావా?

షెకోవాయ్—ఉండవచ్చును.

కాస్టాల్‌స్కీ—ఒకే తరగతిలో పుట్టడంచేత సోదరులవవచ్చునంటావు! అయితే నికోలాయ్ పెట్రోవిచ్! మనం ఇద్దరం సోదరులం అవుతాము.

షెకోవాయ్—(విసుగుతో) ఏమిటీగోల?

కాస్త్రాల్‌స్కీ—మనం ఇద్దరం సోదరులమే అంటే మన ఇద్దరికీ తండ్రి ఒకడేనని కాదు. నా తండ్రి ఒక శాసనసభ్యుడు. నీ తండ్రి ఓ చిన్న పోస్టు ఆఫీసు గుమాస్తా. ఆతడు విప్లవంలో ఎవ్వరిపక్షానికీ చేరలేదు. ప్రభుత్వం ఎవ్వరి చేతులలో వున్నా, జాబులు సక్రమంగా అందించేవాడు. నీ డాక్యుమెంట్లలో వ్రాసుకోవడానికి ఇదొక పెద్ద అవకాశం దొరికింది.

షెకోవాయ్—నీతో ఆవిషయం నేను చర్చించదలుచుకోలేదు.

కాస్త్రాల్‌స్కీ—నీ పార్టీపత్రాలలో నీ తండ్రి ఒక చిన్న పోస్టు గుమాస్తా అని మాత్రం వ్రాసేవు. అంతే కాదు. ఇంకా వుంది. నీ తల్లి ఒక కూలిమనిషి అనీ, 1921 లో తిండిలేక సమారాలో చచ్చిపోయిందనీ, వ్రాసేవు. కాదూ? 1922 లో ఫ్యాక్టరీలో పదవి సంపాదించేవు. 1925 వరకూ అక్కడే పనిచేసేవు. ఆటుతర్వాత పార్టీలో చేరేవు. తరువాత యూనివర్సిటీలో చేరేవు. అక్కడినుంచి గ్రాడ్యుయేటు విద్యార్థిగా మా ఇన్‌స్టిట్యూట్‌కి వచ్చేవు. అంతేనా? చూసేవూ? నాకన్ని సంగతులూ తెలుసు (నెమ్మదిగా - గంభీరంగా) ఇవన్నీ ఇల్లా వుండు. నువ్వు ఒక మిలిటరీ ప్రోసిక్యూటరు కొడుకువని నే నెరుగుదును.

షెకోవాయ్—అసలు సంగతి చెప్పు.

కాస్త్రాల్‌స్కీ—అప్రోడిటుయొక్క లోపాలు తెలియక పోవడం చేత 'మోమస్' చాలా అసూయపడింది. నేనూ 'మోమస్' లాగనే పార్టీ రికార్డు చదివేను. ఒక్క చిన్న రహస్యం నాకు తెలిసివుండకపోతే నేనూ 'మోమస్' మాదిరిగా నేబోల్తాకొట్టివుండేవాడిని... ఆరహస్యం ఏమిటో ఎరుగుదువా?... మీయమ్మ బ్రిదికివుంది!

షెకోవాయ్—మాయమ్మ!

కాస్త్రాల్‌స్కీ—ఆశ్చర్యాలకి సమయముగాదు... ఇప్పుడేనా తెలిసిందా నువ్వూ - నేనూ సోదరులం ఏలాగనయ్యేమో. మనం ఒక్కరకం వాతావరణంలోనే పుట్టి పెరిగేం. ఒకే వర్గంలో పుట్టేం. కాని, అనుభవంలో తేడావచ్చింది అనుకో. నువ్వు కొంచెం పెద్దవాడివీ, తెలివైనవాడివీ గనక—పొగడిక కాదు. నిజంగానే చెప్తూన్నా — వల్లగా మిలిటరీ

ప్రాసిక్యూటరు పేరూ, ఆత్మగౌరవం కూడా తీసివేసుకున్నావు...ఇంక నేను— చేతనైంది కాదు. నా పేరు దొంగగానే వుండిపోయింది — అటువంటి సౌకర్యం పొందడం నాకేమాత్రం లేదు...చిన్నప్పటినుంచీ నేను దురదృష్టవంతుణ్ణి. పుస్తకంలో నువ్వు ఏం వ్రాసివుంటే అది జీవితాంతం వరకూ అంతే. ఎలాగా నామాట ఎన్నోసార్లు కాలకి వెళ్తుందనీ, నేను ఇక కూడ గ్రాడ్యుయేట్ విద్యార్థిగానే వుండిపోవలసినవాడినేననీ, తెలుసుకుని సంతృప్తిపడ్డా. కాని, నీ వ్యవహారం ఎలావుంది.

షెకోవాలిన్ —(గొంతు వేసి) నేను ఫ్యాక్టరీలో పనిచేసేను. శ్రామికుణ్ణి. అయిపోయేను. నిజమైన పార్టీలో సభ్యుణ్ణి. నా తల్లి పేరు చెప్పి నన్ను భయపెట్టలేవు.

కాన్స్టాంటిన్:— అందుకోసం కాదు. నే వచ్చింది. సోదరుడు మాదిరిగా నిన్ను హెచ్చరించడానికి వచ్చేను. నికోలాయ్! ఇప్పటికి జాగ్రత్తపడు. పార్టీలో చేరేటప్పుడు నీ గతమూలం కప్పిపుచ్చితే శిక్ష. పార్టీలోంచి తగులుడమే. జాగ్రత్త. ఏసంబంధంలేనివాడిని వచ్చి చెప్పేను. క్షమించు నేను నిన్ను ఎప్పటికీ కొడుకుగా ఎన్నను. కంగారుపడకు.

(వెళ్ళిపోతాడు, తలుపు దభ్భున వేసుకుని.)

షెకోవాలిన్ —(స్వగతంలో) అబద్ధం, అబద్ధం ఆడుతూన్నాను... అయినా నేను మూడేళ్ళపాటు ఫ్యాక్టరీలోనూ, అయిదేళ్ళు పార్టీలోనూ పనిచేసేను...పార్టీలో అయిదేళ్ళు!...మూడేళ్ళు ఫ్యాక్టరీపనిలో!... నేను ఇప్పుడే కంట్రోలు కమీషను ఎదటికిపోయి స్పష్టంగా చెప్పివేస్తాను. వాళ్ళనే చెప్పనీ, ఒప్పు. పరిస్థితులు తెలుసుకొని, నన్ను క్షమిస్తారు. ఓమారు వీవాళ్ళు చూస్తారు. అంతతోసరి...(హడావిడిగా బట్టలు వేసుకుంటాడు.) నేను వచ్చి అన్నీ చెప్పేస్తా...మూడేళ్ళు ఫ్యాక్టరీలో... అయిదేళ్ళు పార్టీలో...నాకెందుకు భయం వుంది...నా కొకరిభయంఏమిటి?... అన్నిసంగతులూ చెప్పేస్తాను. మూడేళ్ళు ఫ్యాక్టరీలో పనిచేసేను. అయిదేళ్ళుగా పార్టీలోవున్నాను. ఇదీసంగతి! అదే చెప్తుంది కథంతా.

(వెలుపలికి వెళ్ళిపోతాడు. తలుపు భయ్యనధ్వని అవుతుంది. గది ఖాళీగావుంటుంది. అంతట నటాషా తన గది తలుపులమధ్యనుంచి తొంగి చూసి, గది కలయజూస్తుంది, విషయాలన్నీ ఆమె వింది.)

నటాషా—(భయంతో ఏడుస్తుంది.) నాన్నా! (గట్టిగా) నాన్నా! (వెర్రి ఎత్తినట్లు) నాన్నా! ఎక్కడి కెళ్ళేవు? ఎక్కడికి? నువ్వు శ్రామిక వర్గాన్ని మోసగించేవు! మన నాయకుణ్ణి మోసగించేవు! నాన్నా!... (ఏడుస్తుంది.)

[తెర]



మూడో అంకం



అయిదో రంగం.

(కాన్ఫరెన్సు గది. ఒక పెద్ద కాన్ఫరెన్సు టేబిలు. 'గోడదరినుంచి రంగంవైపుకి ఏటవాలుగా వుంటుంది. ఎదుటివేపున ఒక వరస కుర్చీలు వేయబడి వున్నాయి.

టేబిలువద్ద బొరోడిను, నెవిస్కీ, షెకోవాయ్, ఎలెనా, బోబ్రోవు, ప్రెసీడియంలో అవసర సభ్యు డొకడు కూర్చుండి వుంటారు. రంగం అంత సేపూ ఈతని పని టీ త్రాగి, మిఠాయిలు తినడమే పని.

ఒక ప్రక్కనున్న కుర్చీలలో కాస్టాల్‌స్కీ. కింబయీవు, వర్గాసోవులు కూర్చుండి వుంటాడు. వర్గాసోవు టెలిఫోనువద్ద కూర్చుండి, కార్యదర్శిలా వ్యవహరిస్తూంటాడు నెవిస్కీ అధ్యక్షుడు.)

నెవిస్కీ :—కామ్రేడ్ మాకరోవా మాట్లాడుతుంది.

బొరోడిన్ :—ఇక్కడికి మూడుగంటలనుంచి నడుస్తూంది ఈతంతు. (టెలిఫోను మ్రోగుతుంది. వర్గాసోవు సమాధానం చెప్తాడు.) దీనికేం అర్థం లేదు.

వర్గాసోవు— నెవిస్కీ ! నిన్ను పిలుస్తున్నారు.

నెవిస్కీ:—మాకరోవా! ప్రారంభించు. (టెలిఫోనువద్దకు వెడుతూ) నే వింటూనే వుంటాను.

ఎలెనా :—పైకి అంతా సవ్యంగానే కనిపించవచ్చు. మానవ ప్రవర్తనా పరిశోధక శాలలో—పరిశోధనలు సాగిస్తూ! రిపోర్టులు వ్రాస్తూ, ప్రశ్నావళులు పూర్తిచేస్తూ, రక్తపరీక్ష సాగిస్తూ—ఆరుజట్లువాళ్ళం—రాత్రీ పగలూ పనిచేస్తున్నాం. మనం ప్రోగుచేసిన విషయాన్నంతనీ—కట్టుకట్టి, ప్రొఫెసరు తన గదిలోకి తీసుకుపోతాడు. తలుపులు బిడాయించుకు స్వయంగా పనిచూచుకుంటాడు. ఫ్యాక్టరీలకి ముడిసరుకు వుత్పత్తిచేసి యిచ్చే

నీగ్రోలకీ, మన వైజ్ఞానిక విద్యార్థులకీ తేడా ఏముంది?......(బల్ల గుద్దుతుంది.) ఆ ఫ్యాక్టరీలో ఏం సరుకు తయారవుతూందో మాకు చెప్పాలి. బూట్లా, కొవ్వువత్తులా, విషవాయువులా...

కాస్టాల్‌స్కీ—మాకంటే, నీ ప్రశ్నేమిటి?...

ఎలెనా—పార్టీ సభ్యులు... వైజ్ఞానికదళ సభ్యులు...

కాస్టాల్‌స్కీ—నేనూ ఒక దళంలో సభ్యుడినే. నీ యీ ఎదురోక్కులు మా యిష్టం మీద జరపడం లేదని చెప్తున్నా. స్పష్టంగా, చెప్తున్నా విను. మా దళంవాళ్ళం ఎవ్వరం...

ఎలెనా—లేబరేటరీదళ సభ్యుల కాన్ఫరెన్సుకి ప్రతినిధిగా మాట్లాడుతున్నా. నెవిస్కీ, అధ్యక్షుడివి నీవేనా?

నెవిస్కీ—(టెలిఫోనుదగ్గరనుండే) ఒక్క నిముషం! నిముషం! ఒడ్డేటునిగురించి...(రిసీవరు తగిలించేస్తాడు.) ఏమయినా ప్రశ్నలున్నాయా? (బల్లవద్దకు వచ్చి తన కుర్చీలో కూర్చుంటాడు.)

ఎలెనా—నెవిస్కీ! ఇంకా నా చెప్పడం పూర్తికాలేదు. ప్రొఫెసరు తన గదితలుపులు తెరచి, లేబరేటరీవాళ్ళు సప్లయిచేసిన వివరాలను ఏవిధంగా ఉపయోగిస్తున్నాడో మాకు చెప్పాలి.

బొరోడిన్—మీ అందరికీ తలొక కాస్తా పంచిపెడతా ననుకుంటున్నావేం? ఇక్కడికి 20 ఏళ్ళనుంచి, నాకు కావలసినవిషయం సేకరిస్తున్నా. అదంతా దొంగిలించుదామనా? నీ చేతికిస్తే ఏంచేస్తావేం? పత్రికలకిస్తావా? నేను ఒప్పుకోను. కులకుల్ని తరిమినట్లు మమ్మల్ని తరమలేరు. మా ఆస్తులు లాక్కోలేరు. (నుదురు తట్టుకుంటూ) మా సంపదలన్నీ ఇందులోవున్నాయి.

కింబయీవు—ఇన్‌స్టిట్యూటు బొరోడిన్‌ది కాదు. ప్రభుత్వానిది.

బొరోడిన్—నేను ఎప్పుడు ఏది చేసినా ప్రభుత్వానికే. ప్రభుత్వానిదంటూన్న ఇదంతా నా దేశ [illegible] మరువకు. [illegible] దవడలూ నువ్వూ.

కింబయావు—ఈ చప్పిడి దవడలు. ఈరక్తం ఇదంతా నా స్వంతం. ఒక బీదరైతుది. ప్రొఫెసర్ బొరోడిన్!

కాస్టాల్‌స్కీ—ప్రభుత్వం మీ సేవకు సంతోషిస్తుందనే నా విశ్వాసం.

బోబ్రోవు—చూద్దాం.

కాస్టాల్‌స్కీ—కాని, ప్రొఫెసర్ బోబ్రోవు విషయంలో ప్రభుత్వం సంతుష్టిచెందలేదనే విషయం అందరూ ఎరుగుదురు...(వెక్కిరింతగా) ప్రెసీడియంలో బాధ్యతగల సభ్యులు. పోర్టుఫోలియోలేని అమాత్య శేఖరులు......

ఎలెనా—మా 'డిమాండ్'......

బొరోడిన్—మీ 'డిమాండ్' లు పనికిరావు (నెవిస్కీ చేతిలోని గంట లాక్కొని నేలకేసి కొడతాడు.) కామాలూ, ఫుల్‌స్టాపులూ, ఎక్కడపెట్టాలో ముందు నేర్చుకో. ఆ తర్వాత 'డిమాండ్' చేద్దువుగాని. కానీ...ప్రోగుచేసిన విషయానికి ప్రతి తీసుకో. నీ యిష్టం వచ్చినట్లు పనిచెయ్యి...నీకు నువ్వే కనిపెట్టు, ప్రకృతి మార్గాలని—బోబ్రోవులూ-వారూ ఉన్నారుగా—ఆఖరున చూద్దాం. ఎవరి అభిప్రాయాలు సరిగ్గా వుంటాయో. అంతేకాని, ఇతరుల జేబులు తడమబోకు. పోలీసుల్నీ-సైనికుల్నీ పిలవకలసి వస్తుంది.

(నెవిస్కీ ఎంతో శాంతంగా నేలమీదనుంచి గంట తీసుకుంటాడు.)

బోబ్రోవు—నా నిర్ణయాలకి నే నిదివరకే వచ్చేను.

కాస్టాల్‌స్కీ—అవి సెల్లోని ఇంటిదగ్గరకూరోవ్.

కింబయావు—నిన్నెవరూ మాట్లాడమనలేదు. నోరుముయ్యి!

ఎలెనా—(సీత్కారం చేస్తూ) నెవిస్కీ! సభని సక్రమంగా నడుపు. నిన్ను తగలెయ్య!

బొరోడిన్—ఇన్‌స్టిట్యూట్ యొక్క కార్యనిర్వాహకవర్గసమావేశంలోనైనా తిట్లు మానడం మంచిది.

నెవిస్కీ—(గంట మోగించి) కామ్రేడ్స్! ఆర్డర్! ఒకరి తర్వాత నొకరు మాట్లాడండి! (టెలిఫోను మరల మ్రోగుతుంది.) పని సాగించండి......

వర్గాసోవు— నెవిస్కీ! నువ్వు రావాలి.

నెవిస్కీ—(టెలిఫోన్ వద్దకుపోయి) కానియ్యండి. క్రామేడ్స్! ఒక్క నిముషంలో వస్తూన్నా.

బొరోడిన్—(బోబ్రోవుతో) నీ నిర్ణయాలేమిటి చెప్పు. ఓమాటు వింటాను.

బోబ్రోవు—ఇంత కాలమూ నోరుమూసుకు వూరుకున్నా. ఇంత కాలమూ అతిఓరిమి చూపేను. చాలాకాలం! ఇవాన్ ఇలిచ్ యొక్క ప్రఖ్యాతి—ఆయనకీ, నాకూవున్న సంబంధం – కుటుంబమర్యాదలు - వీటన్నిటిమూలంగా ప్రొఫెసరు బొరోడిన్ కి వ్యతిరేకంగా ఇంతకాలమూ నోరు మెదపలేకపోయేను. కాని, ఇవాన్ ఇలిచ్ వైజ్ఞానిక విషయంలో గొప్ప తప్పు చేస్తూన్నాడు. పశువులకుండే ఉద్రేకాన్నే మానవులకి కూడా వుందనడానికి ఆలెను పొరపాటుపడుతూన్నాడు. ఈపొరపాటుకి కారణం ఆయనకి గల రాజకీయాభిప్రాయాలే. వానికి వ్యతిరేకంగా నేను నిలబడి తీరుతా.

కాస్టాల్ స్కీ— కానియ్యి. విధ్వంసకుని ప్రియశిష్యుడివికదా?

కింబయీవు—ఏమిటి పేలేవు? మళ్ళీను!

బొబ్రోవు—(కాస్టాల్ స్కీతో) కోటోమిన్ పై నేను వ్రాసిన విమర్శ చదివేవా?

షెకోనాయు—అది సమయం మించి బయట పడింది.

ఎలెనా—మనం ఇప్పుడు లేబరేటరీని గురించి మాట్లాడుతూన్నాం. కోటోమిన్ సంగతి అప్రస్తుతం – సంబంధంలేనిది. బొరోడిన్ పద్ధతి మాకు అంగీకారంలేదు. మానవుని – వర్గసంబంధాలు గణించకుండా – వటిమానవమాత్రుని ప్రవర్తన ఎత్తుకుంటున్నావు. వర్గరహితమైన చైతన్యంకోసం ప్రయత్నిస్తూన్నావు. నీ వుద్దేశ్యం ప్రకారం మార్క్సిస్టు విజ్ఞానం క్రోధానికి ఫలితంగా కనపడవచ్చును. సోషలిస్టుపోటీకి స్త్రీపురుష సంబంధాలు వెతికవచ్చు. షాక్ – బ్రిగేడ్లపని ఆకలిఫలితంగా తోచవచ్చుగాక. కాని, నీ రాద్ధాంతం రాజకీయంగా హానికరం.

బొరోడిన్ — నేను ఏనిర్ణయానికి వచ్చేదీ నీకు తెలియకుండగా? ఏమంటే — ఆవిషయం నాకే తెలీదు.

బోబ్రోవు — ఆ నిర్ణయాలు ఏలావుండాలో కాస్టాల్‌స్కీ సూచిం చేడుగా. ప్రస్తుత పరిశోధల నావిధానానికి అవమానం కలిగించే నిర్ణయాలు.

కాస్టాల్‌స్కీ — నోరుముయ్యి. స్కౌండ్రల్! నన్ను అవమానం చేస్తావూ? అనుమాన పురుషుడివి — వేషధారి విధ్వంసకుడివి! వెనక దిక్కు లేని గ్రాడ్యుయేట్ స్టూడెంటుమీద కసితీర్చుకోడానికి ఇదాపద్ధతి?

ఎలెనా — నోరుముయ్యి!

కాస్టాల్‌స్కీ — ప్రెసిడెంట్! నన్నవమానపరచినందుకు బోబ్రోవుని అరెస్టు చెయ్యమని కోరుతున్నా. ఈవిషయం మినిట్సులోకి చేర్చాలి. నన్ను హింసిస్తూన్నాడు...

కింబయీవు — వీరు బోబ్రోవుని విధ్వంసకుడన్నారు... కాస్టాల్‌స్కీని తిన్నగా సైకియాటర్ దగ్గిరికి తీసుకుపోతా.

బొగోడిన్ — నేను ప్రభుత్వానికి సేవచేయదలచుకున్నాను. ప్రజలు తమ నడవడిక బాగుపరచుకోవాలని నాకోరిక. కాని, మీరు నాపనికి అడ్డం వస్తూన్నారు. నాపని సాగనియ్యడం లేదు.

కాస్టాల్‌స్కీ — బోబ్రోవూ - మాకరోవాలు నీవంటే అసూయ పడుతూన్నారు.

బొరోడిన్ — కావచ్చు. వాళ్ళ వుద్దేశ్యం బహుశా ఇదైవుంటుంది: ఈ ప్రొఫెసరు మనకి కొరకబడకుండావున్నాడు. ఏడిపిద్దాం - అని అందుకే అంతూపొంతూలేని సమావేశాలతో పీక్కుతింటూన్నారు... కాలం వ్యర్థంచేస్తున్నారు... వాళ్ళ ప్రయత్నాలు ఫలించేయి. నా బుర్ర అంతా చెడిపోయింది. అయినా మీరంతా శత్రుశిబిరంలో నేవుంటా మంటారేం? ఎందుచేత? చెప్పండి!

కాస్టాల్‌స్కీ — నిన్ను బయట పెట్టడానికి—

ఎలెనా — నిజం. మా అభిప్రాయాలు సరియని తేలుతే నిన్ను బయట పెట్టి తీరుతాం.

(నిశ్శబ్దం... టెలిఫోనువద్ద నెవిస్కీ గొంతు మాత్రం వినబడుతూంది.

నెవిస్కీ — గ్రైలిస్ తో గట్టిగా చెప్పండి. అతనితో నేను మాట్లాడేను... కుందేళ్ళ గుడిసె కదుస్తూంది.

(బొరోడిన్ నెవిస్కీవద్దకు పరుగెత్తివెళ్ళి టెలిఫోన్ రిసీవరు లాక్కుని, దానిని ఊడపీకి నేలబెట్టి కొడతాడు.)

బొరోడిన్ — నీకుందేటి గుడిసెలు కూలిపోయిరి. గ్రైలీస్ ని గంగలో దిగమనా. ఆఖరుమాట చెప్తూన్నా విను. మాకరోవా కావాలా, నేను కావాలా' చెప్పు.

కింబయీవు — (ఎగిరి కుర్చీమీద నిలబడి) ఏయ్, బెదరింపులు పనికిరావు. నీవంటి పెంకిరకాల్ని 1920 లో గోడకి జేరబెట్టి కాల్చి పారేసేం.

బొరోడిన్ — స్కౌండ్రల్స్!

(తలుపులు విసిరికొడుతూ బొరోడిన్ లోనికి వెళ్ళిపోతాడు. వర్గాసోవు వెంబడిస్తాడు.)

నెవిస్కీ — కామ్రేడ్ కింబయీవ్! నువ్వు మీటింగ్ లోంచి వెంటనే వెళ్ళిపోవాలి.

కింబయీవు — పోషకవర్గానికి సంబంధించిన విషయం ఒకటుంది. ప్లాన్ లు తయారైనాయా?

నెవిస్కీ — నీ పోషకవర్గంతో మాకు సంబంధంలేదు. అదంతా అర్థంలేనిపని. మీటింగులోంచి వెంటనే వెళ్ళిపోవాలి. బొరోడిన్ కి క్షమార్పణ చెప్పాలి.

కింబయీవు — కావలసివస్తే నువ్వు వెళ్ళి చెప్పుకో. ఎలెనా చాల తెలివైనది. బొబ్రోవు దిట్టమైనవాడు. వాళ్ళు మంచి చెప్తూన్నా, నీబుర్రకెక్కడంలేదు.

నెవిస్కీ — (అరుస్తాడు) నిన్నిక్కడనుంచి గెంటేస్తా.

(కింబయీవు కాజక్ భాషలో తిట్టుకుంటూ గదివదలిపోతాడు.)

బోబ్రోవు—నేను మళ్ళీ చెప్తున్నా: ఈ లేబరేటరీ మనకి విరుద్ధమైన రాజకీయ ప్రచారంకోసం సంస్థాపించేరు.

కాస్టాల్‌స్కీ—నువ్వు అలా చెప్పు. సోవియటు ప్రభుత్వం నమ్మదు.

బోబ్రోవు—సోవియటు ప్రభుత్వానికి కాస్టాల్‌స్కీల రక్షణం అవసరంలేదు.

కాస్టాల్‌స్కీ—బోబ్రోవులు రక్షించాలని బాధ పడుతూంది కాబోలు నేం?

ఎలెనా—లేబరేటరీ తిరిగి నిర్మించాలి. బోరోడిన్ తన ఆట కట్టిపెట్టాలని మేము కోరుతూన్నాం.

నెమిస్కీ—ఇంత డబ్బు ఖర్చు పెట్టేక ఇప్పుడు మరల నిర్మాణమా? పనికిరాదు. ఇక స్పెక్టర్లు నన్ను బ్రతికివుండగానే పేల్చి చంపుతారు. అది పనికిరాదు.

షెరోవాయి—మీటింగ్ తాత్కాలికంగా నిలుపు. పార్టీ ఫ్రాక్షన్ సమావేశపరుద్దాం.

నెమిస్కీ—(సంతృప్తితో) బాగుంది. ఒక్క క్షణం విశ్రాంతి.

(నెమిస్కీ, షెరోవాయి, ఎలెనాలు వెడతూంటారు. షెరోవాయ్, నెమిస్కీతో మాట్లాడుతాడు)

షెరోవాయి—మా కరోవా బోబ్రోవునా? ఏమిటీ సమ్మేళం?

అవసగసభ్యుడు—(లేచి) టీ అయిపోయింది. మిఠాయిలు అయిపోయేయి. ఇంక నే పోవచ్చు. వోటింగ్ వస్తే... ఔను - అన్నవాళ్ళది నావోటు. (వెడతాడు)

[కాస్టాల్‌స్కీ, బోబ్రోవులు అటూయిటూ పచారుచేస్తుంటారు. వాలంటీనా వస్తుంది.]

వాలంటీనా—'లేనిన్‌గ్రాడ్' కి వెళ్ళడానికి షెరోవాయ్‌కి కూడా ఓటిక్కెట్టు తీసుకున్నా. ఓమాటు చెప్తారా, ప్రయాణం అయి వచ్చేనని.

బోబ్రోవు—(కోపంతో) నువ్వే చెప్పుకో.

వాలంటీనా—అయితే ఇంకా మీ కోపం తగ్గలేదా? ఎప్పుడూ అంతే. కానీండి. హెర్మన్! ఈటిక్కట్టు ఇచ్చి కాస్త పెడ్తావా?

కాస్టాల్‌స్కీ—అంటున్నానా?

బోబ్రోవ్—(వెర్రికోపంతో, కాస్టాల్‌స్కీని కొట్టడానికి కుర్చీ ఎత్తుతాడు.) లేచిపో. లేకుంటే తలబద్దలుకొట్టేస్తాను.

కాస్టాల్‌స్కీ—అల్లాగే. పోదాం. (ద్వారంవేపు నడుస్తూ) ఊహూం! (వెడతాడు.)

వాలంటీనా—అసూయ అంతా కుర్చీమీద చూపుతున్నారే. ఆహాహా! (వెక్కిరింతగా) నికోలాయ్ మీరు నిష్కరుణులు.

బోబ్రోవ్—వాలంటీనా ఇవానోవ్నా!

వాలంటీనా—నా పుట్టింటి పేరు ఇవానోవ్నా. మాయింటిపేరు కాశ్యానోవిచ్. ఏడాదికి 'కాశ్యాక్' నాలుగుమార్లు వస్తుంది. అటువంటి కుటుంబంలోనివారికి అసూయ. స్పానిష్ జాతికి చెందిన మనిషి అయివుంటే Ventura Garcia Calderon··· ఆ కుర్చీతో నాకుచేసినా క్షమించివుండును.

బోబ్రోవ్—ఈపాటికి చాలునులే. నీసంగతి కాదు.

వాలంటీనా—ఇది మరీబాగుందికాదూ? (నవ్వుతుంది) నీఅసూయ కూడా గంభీరమైనది కాదు. అసూయలోకూడా అందం, ఆనందంవుంది. ఫ్యాక్టరీలో అన్నం అందంగా వొడ్డించాలని పేచీపెట్టేవాళ్ళం. ఆభోజనశాల శుభ్రంగావుండే ఉత్పత్తిలో అభివృద్ధి కనబడుతుంది. కాని. . మీరు...కుర్చీమీద మీకసిఅంతా తీర్చుకుంటున్నారు.

(కాస్టాల్‌స్కీ, బొరోడిన్, వర్గానోవులు వస్తారు.)

బొరోడిన్—వాలంటీనా! నీమగడు ఏరుదాటి తెప్ప తగలబెట్టే రకం. నీతండ్రి బ్రతికివుండగానే పాతిపెట్టాలనిచూస్తున్నాడు. త్వరలోనే అతగాడు పీపుల్స్ కమిస్సార్ అయిపోతాడు _ అప్పుడింక కనిపిస్తే షేక్ హ్యాండ్ కూడా ఇవ్వడు. అందుచేత నేను ఇప్పుడే అతనితో చేయి కలపడానికి నిరాకరిస్తున్నా.

వాలంటీనా—పరాయివాళ్ళ సంగతులు నాతో చెప్పకు.

బొరోడిన్—నీకూ పరాయివాడు అయిపోయేడు.

బోబ్రోవ్—ప్రొఫెసర్ బొరోడిన్! ఒంటరిగా పలకరించేవారు కూడా లేకుండా తిరగవలసినరోజులు నామటుకి తప్పిపోయినాయి. ఇంక నీవంతు వచ్చింది. కాని, జాగ్రత్త! మతిచెడకుండా...

(షెకోవాయ్, నెవిస్కీ, ఎలెనాలు వస్తారు. ఇతరులు చూడకుండా వాలంటీనా తప్పుకుంటుంది. కంబయీవు ద్వారంలో ప్రత్యక్షం అవుతాడు.)

నెవిస్కీ—మీమీ సీట్లలో కూర్చోండి. (ప్రెసీడియంలోని పార్టీ గ్రూపు పరిస్థితులన్నీ విమర్శించింది. చాలా సూచనలు ఆలోచించేం. వరసగా చదువుతా వినండి;

'ఒకటి—ఇన్స్టిట్యూట్‌లోని విప్లవనిరోధకులతో స్నేహంచేసి, కామ్రేడ్ మాకరోవా లేబరేటరీయొక్క కార్యక్రమాన్ని అనుమానిస్తూండడంచేత, ఆమెను మేనేజరుపదవినుంచి తొలగించాలి.

రెండోది—డిపార్టుమెంటు అధ్యక్షుడు కామ్రేడ్ షెకోవాయ్, లేబరేటరీని నడిపించవలసిన బాధ్యత తీసుకుని, షాక్‌బ్రిగేడ్‌లని ప్రోత్సహించి ఉత్సాహంగా పనిచేయించాలి.

మూడు—మా సేజ్‌మెంటుకి, తగ్గ తెలివిగల పనివారు కావాలంటూ అర్జీలు వస్తున్నాయి. పార్టీసభ్యులయిన వైజ్ఞానిక పరిశోధకులు రాష్ట్రాలలో చాలచోట్లకి కావలసివున్నారు. ఆ కారణంచేత కామ్రేడ్ మాకరోవాని సారటోవ్ యూనివర్సిటీకి అధ్యాపకురాలినిగా పంప నిర్ణయం.

నాలుగు—ఈనిర్ణయాలకి అనుకూలంగా విదేశాలకి పంపవలసిన పని కాన్‌స్టాంటిన్‌స్కీకి మార్చి, దానిని పైఅధికారులకి పంపించాలి.

రపోర్టులో మాకరోవా వ్యతిరేకాభిప్రాయాలు నమోదు చేయబడ్డాయి.

బొరోడిన్—ఎక్సలెంట్! నికోలాయ్ పెట్రోవిచ్! బోరిస్ నెమిరోవిచ్! అభినందనాలు మీయిద్దరికీ.

కింబయీవు—(నిరుత్సాహంతో) ఏంపని ఇది? అరెరే! తలనొప్పి వస్తోంది.

సెవిస్కీ—ఇంకేమయినా ప్రశ్న లున్నాయా? వోటుకి పెడుతున్నా. మొదటిసూచనకి ఎంతమంది అంగీకరిస్తారు? (అయిదు చేతులు లేస్తాయి) మూడోసూచనకి అంగీకారం ఎందరు? (అయిదు చేతులు లేస్తాయి) నాలుగోసూచనకి? (నాలుగు చేతులు లేస్తాయి. బోబ్రోవు వోటు చెయ్యడు.) మీటింగు పూర్తి అయింది.

(అక్కడున్నవారంతా లేచి ప్రయాణం అవుతారు. కాస్తాల్‌స్కీ, షెకోవాయని సమీపిస్తాడు.)

కాస్తాల్‌స్కీ—సోదరా! నమస్తే.

షెకోవాయ్—నన్ను పీడించకు.

కాస్తాల్‌స్కీ—వాలంటినా మీకోసం ఎదురుచూస్తోంది.

బోరోడిన్—(ఎలెనాతో) సెలవు. ఎలెనా! సాన్‌టోవ్ నుంచి ఎప్పుడేనా జాబులు వ్రాస్తుండు.

(వాలంటీనా షెకోవాయతో వెలుపలికి పోతుంది. వారివెనుక బోబ్రోవు, ఎలెనా, కింబయీవులు మినహా మిగిలినవారంతా వెడతారు. నిశ్శబ్దం.)

ఎలెనా—మనప్రాణాలు పీల్చేసేరు. (బోబ్రోవుదగ్గరకువచ్చి, అతని చేయి పట్టుకొని) 'విద్రోహీ!' వాళ్ళు నన్ను పార్టీనుంచి తొలగిస్తారో, నువ్వూ నేనూ బోరోడిన్ గుట్టు బయటపెడతామో చూడాలి.

కింబయీవు—నువ్వు పార్టీని విడవవద్దు. పార్టీలో వుండితీరాలి. వెళ్ళు. పార్టీవాళ్లు వచ్చి జోక్యం పుచ్చుకొనేలాగ చూడు. మనప్రావిన్స్ వాళ్ళు ఏమీ చెయ్యలేకపోతే రెజినల్ కమిటీనికి వ్రాపు. రెజినల్ కమిటీ కూడా ఏమీ చేయలేకపోతుంది. నడు జిల్లాపార్టీకి. జిల్లావాళ్ళు ఏంచేయలేకపోతే సెంట్రల్ కమిటీకి తెలియబరుచు. నేను స్వయంగా స్టాలిన్‌ని కలుసుకువస్తా.

ఎలెనా— ఒక్కక్షణం పోగొట్టుకోకూడదు. మన కొత్త స్థానాలలో నుంచే బోరోడిన్‌ని ఎదిరించాలి. పత్రికలలో చర్చలు లేవదీద్దాం. మన పోరాటాన్ని ఇన్‌స్టిట్యూట్ వెలుపలనుంచి సాగిద్దాం. నే వెళ్లిపోయేలో పున మాట్లాడవలసిన సంగతులు చాలావున్నాయి. నడు పోదాం.

బోబ్రోవు—ఏమయితే ఏం గాక, నోరుమూసుకు పడివుండవలసిన స్థితి తప్పిందని సంతోషిస్తున్నా.

కింబయీావు—ఆ అవస్థ తప్పింది. కామ్రేడ్ బోబ్రోవ్! ఇక గతం తలుచుకోకు. ఆ వేపు ఇంక దారిలేదు.

(బోబ్రోవు, కింబయీావు, ఎలెనాలు వెడతారు. ఒక్కక్షణం రంగం ఖాళీ గావుంటుంది. అప్పుడు వర్గాసోవు, కాస్టాల్‌స్కీని వెంటపెట్టుకొని వస్తాడు.)

కాస్టాల్‌స్కీ—బోబ్రోవుని ఓడించడానికి సహాయం చేసేవు నాకు లేబరేటరీలో పనిఇచ్చేవు. షికోవాయ్ రహస్యం కనిపెట్టి నా చెవిని వేసేవు. దుఃఖపీడితుడైన ఒక విద్యావంతుడి విషయంలో నీకింత దయ ఏల కలిగిందో నాకు బోధం కావడంలేదు.

వర్గాసోవు—నీ ప్రయాణానికి కొంచెం 'వలూటా' ధనం ఇస్తాను. నీ 'వీసా'కి, 'పాస్‌పోర్టు'కి నేను తంటాలు పడతాను.

కాస్టాల్‌స్కీ...చాలామంచివాడివి. మేధావి వర్గానికి నిజమైన మిత్రుడివి.

వర్గాసోవు— నేనూ ఆవర్గానికి చెందిన వాడినే... నేను వైజ్ఞానిక పత్రికలకి వ్యాసాలు వ్రాస్తూండేవాడిని...వ్యాసాలు...పందెపు గుర్రాల్ని గురించి... నావద్ద మంచి పందెపుగుర్రాలుండేవి, ఆరోజులు వెళ్ళిపోయేయి. వాటిని చక్రవర్తివద్దకి తీసుకుపోతూండే వాడిని...

కాస్టాల్‌స్కీ—నీ ఋణం తీర్చుకోలేను.

వర్గాసోవు—తీర్చుకోవాలంటే దారిలేకపోలేదు ... వుంది...(రహస్యంగా) ఒక సంగతం వెళ్ళేటప్పుడు పట్టుకు వెళ్ళాలి.

కాసాల స్త్రీ — (నెమ్మదిగా) నన్ను నమ్మం. నేను సంఘాలలోనూ చేరను.

వగ్గాసోవ్లు — హా! [illegible]! అప్పుడే నిరాకరించకు. ఎవ్వరితోటీ సంబంధం లేకుండా నువ్వు ఇంతకాలం నుంచీ గడుపుతున్నావు, నిన్ను మా లెక్కల్లో చేర్చుకున్నాం.

కాసాల స్త్రీ — అదేమిటి?

వగ్గాసోవ్లు — మా కుటుంబాల వారసులలో [illegible] అయిన వారసులు దొరకడం అసాధ్యం. కనక [illegible] వారిని దగ్గరికి పిలిచి మాట్లాడి... సాంప్రదాయాలు... అన్ని విషయాలూ స్పష్టంగా మాట్లాడుకో వచ్చు.

కాసాల స్త్రీ — ప్రియుడు లేడు. బ్రతకడం కష్టం...

వగ్గాసోవ్లు — నాటకాలని నాటకమాత్రం సరిదిద్దగలమా? ఇంతవరకు [illegible] జరిగాయి. దేవుడు దయతలుస్తే ఇక మీదటా సరిగానే ఉంటుంది. (సెలవు తీసుకుంటూ [illegible].) నీ ఏకాంతజీవనం ఈవేళతో ఆఖరు...

[తెర]

ఆరో రంగం.

(బర్గోడిక్ ఇల్లు. ఉద్రేకపూరితుడై గదిలో అటూఇటూ పచార్లు చేస్తున్నాడు. చేతిలో వార్తాపత్రిక వుంది. కాసాల స్త్రీకి [illegible] వినిపించుతున్నాడు.)

బార్గోడిక్ — "[illegible] ఎలా [illegible] వాళ్ళు వైజ్ఞానిక రంగంలోకి మారుతారు......" నా [illegible] పూర్వపు మనిషి, అతని యందుంచిన విశ్వాసం దుర్వినియోగం చేస్తున్నాడు. ఇంగ్లండులో జరిగిన ఒక సంఘటనని [illegible] బ్రౌన్ ప్రభువు పత్రికలో ఎత్తి [illegible]. ఎందుకు? నిన్ను విడాకులకి పోకుండా చెయ్యడానికి! (పత్రిక ముడుస్తాడు.) మన కళ్ళ ఎదుటనే ప్రజలు కుళ్ళిపోతున్నారు. [illegible] [illegible] [illegible] [illegible] చేస్తున్నాం.

కాస్టాల్‌స్కీ — అప్పుడే మనిషి ఒకడు [illegible] ఆఫీసుకి వచ్చేడు. [illegible] నాగా సేవు [illegible] అతను [illegible] ఎక్కడో వెళ్ళిపోతున్నాడు.

బోగోడిన్ — ఎవర్నీ నమ్మకండి. స్నేహితులుగా ఉండి మోసం చేస్తారు. (పరిశీలిస్తాడు.) కోర్నిలోవ్ విచారణ సాగుతోంది. విప్లవ కుల పాత్రలో [illegible] సన్న్యాసులు! [illegible] ఇలాంటివాళ్ళని కూడా ద్రోహం చేసేరు!

కాస్టాల్‌స్కీ — దేశానికి ప్రపంచంలో ఒకళ్ళ నాయకుణ్ణి ఎదురు చూస్తూంది జనం.

బోగోడిన్ — నా పని త్వరగా పూర్తిచేద్దామని రాత్రింబగళ్ళు పని చేస్తున్నా. మూడు నెలల్లో నా [illegible] బయటికి తెస్తాను.

కాస్టాల్‌స్కీ — ఏ సోవియట్ పత్రికా మీ పనని ప్రకటించదు.

బోగోడిన్ — నేను లండన్‌లో ప్రకటిస్తా.

కాస్టాల్‌స్కీ — [illegible] ప్రభుత్వం కాగితాలు స్వాధీనం చేసుకుంటుంది.

బోగోడిన్ — బహిరంగసభలో ఉపన్యాసం ఇచ్చేస్తాను.

కాస్టాల్‌స్కీ — [illegible] గొంతు బద్దలు చేసుకోవాలి.

బోగోడిన్ — నా మెదళ్లో నే అరుస్తా. (నెత్తి మొత్తుకుని) నేనో రిపోర్టు రాస్తా — పెద్ద రిపోర్టు — వర్తమాన ప్రభుత్వానికి మూలకారణాల మీద రిపోర్టు. అక్కడ సైంటిస్టులు — విదేశీ పత్రికా ప్రతినిధులుంటారు. అది మంచి అభిప్రాయం. హోగ్స్‌కిన్! ఉన్న ఇబ్బంది ఏమిటంటే, వాళ్ళు నన్ను అరెస్టుచేస్తారేమోనని...

కాస్టాల్‌స్కీ — ప్రపంచానికి విషయాలు ప్రకటించినందుకు అరెస్టుచేస్తే విదేశాలలోని మీ మిత్రులు వూరుకుంటారా? పెద్దగా వ్యతిరేక ప్రచారం సాగిస్తారు... మిమ్మల్ని ముట్టుకోడానికి ఎన్ని గుండెలు కావాలి. గొప్ప గొప్ప శాస్త్రవేత్తలు మీ పక్షం తీసుకుంటారు. గురుజీ! మిమ్మల్ని జెండా మాదిరిగా భుజాన పెట్టుకుంటారు.

బోరోడిన్ — నాకున్న స్నేహితులే స్వల్పం. నన్ను సమర్థిస్తూ వ్రాయగలవాళ్ళు వారిలో లేరు.

కాష్టాల్‌స్కీ — కాని, ఇదివరకే వ్రాయబడిపోయింది. ష్! (తలుపుదగ్గరకు వెళ్ళి ఎవ్వరూ లేరుగదా యని ఆలకించి తిరిగివస్తాడు.) చూడండి! (ఒక వ్రాత కాగితం తీసి విప్పుతాడు.) "నాగరిక ప్రపంచానికి..." చదవండి! బోరోడిన్ చదువుతాడు.) రష్యన్ పేర్లు రహస్యంగా వుంచబడతాయి.

బోరోడిన్ — "ప్రొఫెసర్ బోరోడిన్ ఖైదుచేయబడ్డాడు"... ఏదీ లేదుగా?

కాష్టాల్‌స్కీ — మీ ఉపన్యాసం పూర్తి అయ్యేక ఈ కాగితం ప్రకటించబడుతుంది.

బోరోడిన్ — అయితే నేను అరెస్టుచేయబడతానని అనుకోవా?

కాష్టాల్‌స్కీ — మేము మిమ్మల్ని విడిపించుతాము కూడా? చదవండి!

బోరోడిన్ — ఉహూ! "వాళ్ళు విజ్ఞానంపీక పిసికివేస్తున్నారు."— కాని మన ఇన్‌స్టిట్యూట్ విప్లవం వచ్చేకనే కదా ప్రారంభించబడింది.

కాష్టాల్‌స్కీ — చదవండి.

(వర్గాసోవు లోనికి ప్రవేశిస్తాడు. కాష్టాల్‌స్కీ గభీమని కాగితం లాగివేసుకుంటాడు.)

వర్గాసోవు — హలో! (కూర్చుండి) ఛా!

కాష్టాల్‌స్కీ — ఏమిటది?

వర్గాసోవు — కాగితం జాగ్రత్తచేసే పద్ధతి అదేనా? అందరికీ కనిపిస్తోంది.

బోరోడిన్ — సెమియాన్! తెగతిరుగుతున్నావుకాబోలు నేం?

వర్గాసోవు — చచ్చిపోతున్నాను. ఏలాగైతేనేం ప్యాస్‌పోర్టు సంపాదించేం. రేపుమధ్యాహ్నం 12 గంటలకి నీకు చేరుతుంది. దానితోపాటే 'వీసా' కూడా వస్తుంది. ఇదిగో 'వోలూటం' (డబ్బు ఇస్తాడు.)

కాస్టాల్‌స్కీ — సెభాష్.

బొరోడిన్ — ఎల్లా సంపాదించగలిగావు. కాస్త చెప్పు.

వగానోవు — బ్రహ్మాండ గాథ. ఇప్పుడు తీరిక లేదు. హాఫ్మన్ వెళ్ళిపోవలసిన సమయం వచ్చింది. నోటీసు పత్రికలకి ఎక్కింది అంటే దెబ్బ తిన్నాం అన్నమాటే. పత్రికలవాళ్ళు... ఇదీ చోట్లకి పాకిందా చెడిందే. బోబ్రోవు బహుకట్టు దిట్టంగా చేసేసాం. చేసేశాం... ఇదిగో చదివి చూడు. ఇవాన్ ఇవిచ్ మీద — మంత్రగోనా వ్రాసిన వ్యాసం యొక్క — ప్రూఫులు — ఒక స్నేహితుడు తెచ్చి యిచ్చేడు. ఇదిగో ..(ఇస్తాడు).

కాస్టాల్‌స్కీ — (ప్రూఫులు తీసుకుని) "వ్యక్తి ప్రత్యేకతలు వర్గశత్రువు యొక్క యముడిగలిగిన" ఇది శీర్షిక కాదు. కాలు దువ్వడం, పేచీకి.

బొరోడిన్ — ఏమీ బాగుండని నన్ను. (ప్రూఫులు లాక్కుంటాడు.) వెళ్ళిపోతూ ఈ ముసలాయనని గాళ్ళతో కోటి పంపుతూన్నారన్నమాట.

వగానోవు — పత్రిక బయటపడడం కొంచెం ఆలస్యం అవుతుంది. అంటే గావలసిన తేదీకి ఒక నెల గాలి వస్తుంది.

కాస్టాల్‌స్కీ — వెల్లాళ్ళు పోయేలోక, ప్రొఫెసర్ బొరోడిన్‌ని నోరెత్తనియ్యరన్నమాట.

వగానోవు — నే నెరిగివున్న ఓ పెద్దమనిషి ఇప్పుడే టెలిఫోనులో ఒకవార్త చెప్పేడు. గ్రాడ్యుయేట్ స్టూడెంట్ల సమావేశంలో కింబయేవు ఇవాన్ ఇవిచ్‌ని తిడుతూ ఉపన్యాసం ఇవ్వబోతున్నాడట.

కాస్టాల్‌స్కీ — అయితే మీ రోజులు దగ్గరపడ్డట్టే. నాలుగువేపుల నుంచీ నలుగురూ దుయ్యపట్టుకున్నారు.

బొరోడిన్ — (ప్రూఫులు చించిపెట్టి కొట్టి) ఆఖరుకి నన్ను వర్గశత్రువుగా తయారు చేసేరన్నమాట. నమస్కారాలు. చూసేరా నాకేసి... వర్గశత్రుత్వానికి మూర్తిమంతాన్ని. (బోబ్రోవు, కింబయేవులు వస్తారు. బొరోడిన్ బోబ్రోవును అడ్డగిస్తాడు.) ఓహో! ప్రొఫెసర్ బోబ్రోవ్! పోయి రమ్మనుకుంటూ. తమ ఎదుట నోరు విప్పకూడదు. లేదా సమయంలో పత్రికలకి ఎక్కిపోతుంది.

బోబ్రోవు— [illegible] జరిగిందేది బాధ్యత ఎరుగ [illegible]

[illegible]— [illegible] వాళ్ళ [illegible] ... పిల్లలముందర కూడా నా?

బోబ్రోవు— ఆశ్చర్య [illegible] ...

[illegible]— [illegible] తారు?

బోబ్రోవు— ఇదిగో ఏదో నా [illegible]

కాస్తాల్స్కీ— (బోబ్రోవుతో) [illegible] వడమే కాకుండా, [illegible] ప్రొఫెసర్ [illegible] చేర్చుకోవలసిన మనిషివి.

కింబాయావు— ఏమిటి [illegible]! [illegible] మా వూళ్ళో వాళ్ళం. సరియైన గురువు. [illegible] వెనకటి యూఫోరిగా లేవు. నిజమైన దృష్టి [illegible] నుంచి ఖనిజాల వరకూ, దేశ ప్రదేశాలు [illegible] ప్రదేశం ఎక్కువౌతూంది. మా [illegible] గడ్డితో నిండిన ఆ [illegible] బోన్ సైబీరియన్ రైలు [illegible] వేసారు [illegible] వాళ్ళలో అధ్యాపకులు - మంచి [illegible] కాజక్ ప్రజలంతా పాఠశాలలకి చేరుతూన్నారు. [illegible] 200 మాటలకి ఎక్కువ తెలియదు. కాని, [illegible] నేనూ కాజక్ స్థానానికిపోయి, [illegible] పుస్తకాలన్నీ వాళ్ళకి చెప్తా. నే చూసిన ప్రపంచాన్ని గురించి [illegible] నేనో గొల్లవాడిని. ఆరోజుల్లో నా [illegible] కాని, ఇప్పుడు తల ఏర్పడింది. [illegible] తలకాదు. [illegible] (పుస్తకాలవరకు [illegible] ఉంటుంది. (మరొక పుస్తకం తీసి) ఇదికూడా నా [illegible]

లన్నీ కూడా!... కాని, నువ్వు – నువ్వు నా కళ్ళల్లో ఇసుక కొట్టాలని చూస్తున్నావు. నా ... చేస్తున్నావు ...పిచ్చివాడివి. నిన్ను కాల్చి పారవేస్తా.

(కింబయ్యాన్ని కానిస్టేబుల్ ఉరుకుతాడు. బాబ్రావు అతడిని వెనక్కి లాగుతాడు.)

బాబ్రావు— శాంతించు కింబయ్యా! శాంతి!

కింబయ్యా— ... ...పడేశాలకి జారిపోతున్నాడు. తుపాకిని వెయ్యి, కాల్చేస్తా! (కింబయ్యాన్ని బాబ్రావు బయటకి తీసుకు పోతాడు.)

కానిస్టేబుల్— పిచ్చివాడు... గురువుగారు పాఠం అప్పచెప్తూ తూన్నాడు.

సర్జెంట్— ... ! నాజూకుతనంతో కూడుకున్న ఒక కొత్త గొళ్ళెం. బాగుంది... ఈవారం ఒకరికి ఉండేటికి పిచ్చెత్తించేదు ... ఇంతే. ఒక పిచ్చి కుండేలు... పిచ్చెక్కేసేయాలు! రెండు పిచ్చిలకీ మూలం ఒకే విష యం ..ఆశ్చర్యకరం.

(సైకో వాయ్, నటాషా, వాలంటీనాలు వస్తారు.)

నటాషా— ఆలస్యం అయిపోయింది. పోవాలి. హోమ్వర్క్! ఆ కాగితం ... తెల్లారేలోగా పూర్తిచేయాలి.

వాలంటీనా— నాన్నా! నాన్నగారిని పలకరించు.

సర్జెంట్— ఏమిటిది? నాకు మతిపోతుంది...

వాలంటీనా— ... బస చేస్తాను...నటాషా! మీ కొత్త తాత గారని చూసేవా?

నటాషా— నాకు తెలవదు. (పోయి ఒక బల్లమీద ప్రక్కగా కూర్చుంటుంది.)

వాలంటీనా— నాన్నా! పలకరించవేం. ఈయన పేరు కూడా నికో లాయ్...! పేరు ... పడలేదు (జార్జ్ డాన్ ప్రాగుతుంటాడు.)

కాస్ట్రాల్ స్కీ — నూతనదంపతులకి అభినందనాలు!... వాలంటీనా ఇవానోవ్నా! (ఆమె చేయి ముద్దు పెట్టుకుంటాడు) నా కల, నా కల చెదిరిపోయింది! నికోలాయ్ పెట్రోవిచ్! (చేయి జాపుతాడు. షెకోవాయ్ సందేహిస్తాడు.) అభివందనాలు అందుకో, నికోలాయ్! (ఆఖరుకి షెకోవాయ్ షేక్ హ్యాండ్ ఇస్తాడు.) మారస్ స్వరలిపిగా పాట పాడుతా. వింటావా!

(పియానో మీద కాస్ట్రాల్ స్కీ ప్రేమగీతం పాడతాడు. అంతా వింటారు. పాట పూర్తి అయినాక వాలంటీనా మాట్లాడుతుంది.)

వాలంటీనా — నా బట్టలు తెచ్చుకుంటూ... (వెడుతుంది.)

బొగోడిన్ — (షెకోవాయ్ దగ్గరకు వెళ్లి) ఏమోయ్ అల్లుడా! నా వెనకటి అల్లుడు నికోలాయ్ బోబ్రోవు నామీద కత్తి దూసేవాడు. నా ఆత్మబంధువు వయ్యావు గనక, నీవు నా పక్షం వహిస్తావని విశ్వసిస్తున్నా.

షెకోవాయ్ — బోబ్రోవుని ఇక స్టియోట్ లోంచి పంపేయిస్తా.

కాస్ట్రాల్ స్కీ — తమ పూర్వప్రభాగ్యాలంటావా [illegible] చేయడం లేదు. మామ... నీ చుట్టూ వున్న వాళ్లతో పగ శత్రువు లేనట్టు...

షెకోవాయ్ — మా కరోవాని ఫాక్ట్రీలోంచి తరిమివేస్తాం.

కాస్ట్రాల్ స్కీ — మతభ్రష్టు కింబయిగావు, బొగోడిన్ మీద ఉపన్యాసం ఇస్తాడట.

షెకోవాయ్ — కింబయిగావును పిచ్చిఆసుపత్రికి పంపుతాం. దిక్కుమాలిన సందేహాలు! దిక్కుమాలిన మాలుగుబోతుతనం! ఈ మూర్ఖుల్ని, సందేహాత్మకుల్ని తుడిచి పారవేస్తాం. మనదేశానికి బొగోడిన్ కావాలి. ఇవాన్! ఏం ఫరవాలేదు. నీ పని కానియ్యి!

కాస్ట్రాల్ స్కీ — త్వరలోనే గురుజీ, తమ పరిశోధన ఫలితాలమీద బహిరంగసభలో చెప్పబోతున్నారు.

షెకోవాయ్ — ఆ అల్లరిమూకకి [illegible] ఉంటుంది. మానవ ప్రవృత్తి నా శాస్త్రంలో గొప్ప విప్లవం తీసుకురాగల స్థితిలో వున్నాం. ఆ మహా విప్లవానికి నేను కూడా నా ఉడతాభక్తి సమర్పించగలనని ఆనందిస్తున్నా.

బారోడిన్.—నికోలాయ్! సరదాయైనవాడివి. నువ్వు నా అల్లుడివి అవుతావని ఎప్పుడేనా అనుకోగలిగేనూ... ధ్యాంక్సు...

(వాలంటీనా వస్తుంది.)

వాలంటీనా.—మీ మాటలు అయినవా?

షరోవాను.—అన్ని సంగతులూ మాట్లాడుకున్నాం.

కాస్టాన్స్కీ.—ఇంటివాళ్ళు నలుగురూ పిచ్చాపాటీ చెప్పుకుంటూంటే నేనెందుకు?... సలవు!

బారోడిన్.—సోర్మన్! (ప్రక్కకి తీసుకువెళ్ళి) నన్ను సమర్థిస్తూ ఆకాగితం నువ్వే వ్రాసేవు. నీ మనస్సు చాలామంచిది. కాని. ఆపని వద్దు. ఆ అభిప్రాయం నాకు నచ్చలేదు. మన పేచీలలోకి లండన్ తేవడం నాకిష్టంకాదు. ఊహూం.

కాస్టాన్స్కీ.—చేయిగాటిపోయింది. ఇప్పుడు ఏమాత్రం సందేహించినా పీకకుపాదికి తెచ్చుకోడమే అవుతుంది. (వెడతాడు.)

బారోడిన్.—(కాస్టాన్స్కీని ద్వారంవరకూ పంపి) ఈ అద్భుత సంఘటన ఏలాజరిగిందో నాకేమీ తెలియడంలేదు. కాస్త చెప్పండి.

వాలంటీనా.—బాగా ముసిలివాడివి అయిపోయేవు. నీకేమీ అర్థం కావడంలేదు. ఇదంతా సహజవాంఛలకి ఫలితమే ఇదంతా. నేనొక ఫ్యాక్టరీలో పనిచేస్తున్నానుకదా. నాలోనే ఒక నూతన వ్యక్తిని సృష్టించుకుంటున్నా. నాకు నేనే ఒక కొత్తమనిషినైపోతున్నా. ఇప్పుడు మారకం జనానికందరికీ ముక్కుబాగు. ముగంబాగుతో పనిలేదు. మాకు కావలసింది సాంఘిక వ్యవస్థ. అందుచేతనే నేను, కూలివాళ్ళలోంచి శాస్త్రీయకళాశాలకి వచ్చి చేరిన ఒక శ్రామికుణ్ణి ప్రేమించగలిగేను.

బారోడిన్.—హుఁ, అదా! (నటాషాతో) ఏమి చిన్నిపయొనీర్! ఈమారు ముసిలితాలిమీద వ్యాసాలు వ్రాస్తావా?... నేను నీబంధువుణ్ణే కాదూ?

వాలంటీనా—నటాషా! ఆకెను బొమ్మలు ముడివేయ్యడం ఏమిటి? నేను నీ కొత్త అమ్మని. కాదూ?

నటాషా—ఎరిగి బ్రతుకు...

వాలంటీనా—ఒక్క చిరునవ్వు నవ్వవోనీ. ఆ బొమ్మలతో ఆడుకుంటూవా? అవన్నీ ఇంక నీవే.

నటాషా—నాకక్కరలేదు.

వాలంటీనా—నా మీద ఎందుకంత కోపం?

షకోవాయ్—దానిని మాట్లాడించకు. వట్టి, పెంకరాలుగాయి—మళ్ళీ తల్లే.

నటాషా—నిన్ను పోలలేదు. సంతోషం. మోసగాడు!

షకోవాయ్—(అరుస్తాడు) నోరుముయ్యి!

వాలంటీనా—నికోలాయ్! చిన్నపిల్లని అలాగ కేకలు పెడతావేమిటి?

(బోబ్రోవు, కింబయీవులు వస్తారు. బోబ్రోవు కి బయీవుని బయటికి పంపుతూంటాడు.)

కింబయీవు—క్షమించు, కామ్రేడ్! గోల చేసినందుకు చాల విచారంగావుంది. ఛా...ఛా...నాకే సిగ్గువేస్తోంది. బోరోడిన్ కి క్షమార్పణ చెప్పుకోవడం అవసరమంటావా? చెప్పు...

బోబ్రోవు—మరేం అవసరంలేదు. ఇంటికి వెళ్ళు ఎవరికనా వస్తుంది,

(ఇద్దరూ వెళ్ళిపోతారు)

వాలంటీనా—అతడి మొహం చూడను. నడవండి పోదాం.

(ఒక్క నటాషా మినహా అంతా బాల్కనీ వేపు నడుస్తారు.)

బొరోడిన్—నికోలాయ్! మంచి ఉత్కృష్ట గల లక్షణాలు నీలో వున్నాయి. ఈ వేళ అన్నాను. క్షమిస్తుంవు మరో! బోరోడిన్ ఎన్నడూ పొరపాటు పడలేదు.

(వాలంటీనా, షెకోవాన్, గొరొడెట్స్కీలు వెళ్ళిపోతారు. నటాషా ఒక్కర్తే వుంటుంది.)

నటాషా—ఏడుపువస్తోంది, ఇదేమిటో?... పదమూనిద్దు ఎన్నడూ ఏడవను. ఆనందిస్తాను కాని...

(బల్లమీదనున్న తలగడాలో తలపెట్టి ఏడుస్తుంది. బోబ్రోవు వస్తాడు.)

బోబ్రోవు—నటాషా! చిట్టీ! ఒక్కర్తెవూ ఉన్నావేం?

(చెయ్యి పట్టుకుంటాడు.)

నటాషా—ఊరుకోలేను. క్లారా అత్తయ్యతో చెప్పాలనివుంది. నాన్న గోలపెడతాడని వూరుకున్నా. అందుకే వూరుకున్నా. నాగుండెలు బద్దలయిపోతున్నాయి.

బోబ్రోవు—మీ నాన్న నిన్ను కొట్టేడా?

నటాషా—లేదు. అందర్నీ మోసగించేశా. మామయ్యా! ఏమిటో, ఊరికే ఏడుపొస్తోంది. [illegible]లు మరుంటే. నాయనమ్మనిగురించి నిజం చెప్పేస్తా వింటావా? మనం ఇద్దరం స్నేహితులమే కాదూ?

బోబ్రోవు—కాకపోవడం ఏమిటి. చెప్పు, వింటా.

(అమాలియా వస్తుంది.)

అమాలియా—వాలంటినోకా! నటాషా! చిట్టితల్లీ ... పటికబెల్లం కావాలా?

నటాషా—మామయ్యా! పోదాం నడు.

బోబ్రోవు—అల్లాగే. (ఆమెను ఎత్తుకు తీసుకుపోతాడు.)

అమాలియా—నికోలాయ్‌కి పుట్టవలసిన పిల్లకాదు... (పిలుస్తుంది.) వాలంటీనా! అమ్మాయి! గుడ్డలివిగో...ఎక్కడికి వెళ్ళేవు?

(తలుపుదగ్గరకి వెడుతుంది. షెకోవాయ్ తలుపు తెరుచుకుని లోనికి వస్తాడు. అమాలియా వెనక్కి తప్పుకోబోతుంది, భయాశ్చర్యాలతో వినపడీ వినబడకుండా)

అమాలియా—నికోలాయ్!

షెకోవాయ్—నువ్వా! (కౌగలించుకొంటాడు.) నువ్వు బ్రదికివున్నావూ? ఇంకా నువ్వు...

అమాలియా—అబ్బ! పెద్దకథ... పెద్దకథ... ఎంత పెద్దవాడివయ్యావు!

షెకోవాయ్—నాదగ్గిరికి ఇంకా రావద్దు. కొంతకాలం. కొద్దికాలంలోనే నిన్ను 'అమ్మా' అని పిలవగలనో చూస్తున్నా. తాత్కాలికంగా నేను నీకొడుకునన్న సంగతి మరచిపో.

అమాలియా—ఆరోజు ఎన్నటికైనా వస్తుందా?

షెకోవాయ్—ఆహా... ఈ లేబరేటరీ పని పూర్తికానీ. ప్రొఫెసరు ఉపన్యాసం అయ్యాక అందరికీ తెలిసిపోతుంది. నా ఊహలుగానే బోరోడిన్ శాంతంగా తనపని సాగించగలిగేడని, త్యాగంలోనే సేవనిష్ఠకి బదులు నన్నే, ఈ ఇన్స్టిట్యూట్ కి మేనేజింగ్ డైరెక్టరుగా వేస్తారని నా నమ్మకం. ఒక్క బడ్జెటు సంగతి తప్ప అతడికి ఏమీ తెలీదు. వైజ్ఞానికుని ఎదుర్కొనగల ప్రధానసమస్యలేమిటో అతగాడికి ఏమీ తెలియవు. అందరికీ నాయందు విశ్వాసం ఏర్పడుతుంది. మంచి పేరొస్తుంది. ఆసమయంలో కంట్రోల్ కమీషన్ ముందుకుపోయి, వాళ్ళముందు నిలిచి—'ఇదిగో. నేనో తప్పుచేసేను. పార్టీని మోసగించేను. నాకు శిక్ష వెయ్యండి' - అనేస్తా. నేను చేసిన తప్పేమిటో వాళ్ళకి తెలుస్తుంది. చిరునవ్వుతో - "ఫరవాలేదులే. వెళ్ళు. ఇంకెప్పుడూ ఇల్లాంటి పని చెయ్యకు" అని చెప్తారు. నన్ను ఇన్స్టిట్యూట్ కి డైరెక్టరుగా వుంచేస్తారు. అప్పుడు వద్దువుగాని.

అమాలియా—సరిగ్గా, మీ తండ్రి కూడా ఇలాగే చెప్పేవాడు, కిథుష్లు.

(బోరోడిన్ వస్తాడు. నిశ్శబ్దం)

బోరోడిన్—నేనున్నానని భయపడేపనిలేదు. నేనేం పరాయివాణ్ణిగాదు. మాట్లాడుకోండి.

షెకోవాయ్—అయితే మీకు - అన్నిసంగతులూ తెలుసునన్నమాట...

బొరోడిన్ — ఆహా!

షెరోవాయిస్ — ([illegible]) [illegible]! ఆడదానినోట నువ్వ [illegible].

బొరోడిన్ — [illegible] గా నిజం చెప్పనోయ్! నీహృదయం భయంతో కొట్టుకుపోతుంది. [illegible] నా!

షెరోవాయిస్ — [illegible] పాటు. విన్నావా! [illegible] పొరపాటు!

బొరోడిన్ — [illegible] హైబిజన్ యిటువి కావు. నువ్వొక గొప్పరాజనీయవేత్తవని [illegible] తావు. [illegible] వుంది.

(వాలంటీనా వస్తుంది.)

అమాలినో — వాలంటీనా! నీకోసమే కనిపెట్టుకు కూర్చున్నా నమ్మా!

వాలంటీనా — మేము బయలుదేరబోతున్నాం.

బొరోడిన్ — వాలంటీనా! సుఖించు తల్లీ!

వాలంటీనా — నమస్తే, నాన్నగారు!

షెరోవాయిస్ — సెలవు! [illegible] ఇలిచ్! పొరపాటు - అన్న నా మాట మరచిపోవద్దు.

(వాలంటీనా - షెరోవాయిలు వెళ్ళిపోతారు.)

అమాలినో — ఎందుకు [illegible] మనస్సు కష్టపెట్టడం?

బొరోడిన్ — [illegible] పాటు కాదు, నికోలాయ్ నిజం. సత్యం. నువ్వ భయపడ్డావు. నువ్వెంతదూరం వెళ్ళగలిగినా భయంపోలేదు. నా అభిప్రాయాలు నిజం. ఇవాన్ [illegible] తన ఉపన్యాసం ఇస్తాడు, తప్పదు... మూడు నెలల్లో [illegible] కాలంలో. అంతే. అంతే. "భావికాలము మంచు - తెగనూకు నడగినా - నా [illegible] నాకెరుకయే" వందల కొద్దీ జనాన్ని చూస్తున్నా. దేశం [illegible] అదృష్టం నాకళ్ళయెదుట కనబడుతుంది. [illegible] సంగతులు చెప్పేస్తా... ఈపిచ్చితనం వదల

గొడతా. ప్రజలు అన్నిసంగతులూ ఎరగాలి. వాల్యా వెళ్ళిపోయింది పాపం 'మాతృయాశనచేస్తేకుతాంగకి' – మహాబాగా చెప్పేడు. ముసలితనం ఎక్కువగా నిరాశ్రయమే. అమాలియా, నేనింకా దృఢంగా 'బీవర్' మాదిరిగా పనిచేస్తా. కాని, నా సాహసం వొంగిపోయింది. పోయేరోజులు కాని వచ్చేరోజులు కావుగదా? తెల్లవారి లేవడానికే బాధగా వుంటూంది.

(జఖారోవు వస్తాడు.)

జఖారోవు—పసితనంలో నురుకుదనం, ముసలితనంలో అనుభవజ్ఞానమూ వుంటూంది.

బోరోడిన్—ఎంతకాలమూ జీవించిన పద్ధతులు మాగిపోవు అని గ్రహిస్తేనా, ఎంత తెలివీ, ఎంత అనుభవమూ, మనశ్శాంతి కలిగించలేవు. జఖారోవిచ్!... మురిగిన ముసలివాళ్ళం చేరం, యెక్కడికి... ఇందులో ఎవ్వరి జీవితం సరియైనమార్గాన నడిచింది? ఎవరి జీవితం?

అమాలియా—ఆ తొలియానాటి వినోదోత్సవం జ్ఞాపకంవుందీ,... ఆ పందిట్లో దీపాలు,... వేదికమీద, అందమయిన ఒక పడుచువాడు...

బోరోడిన్—ఆ, అనాఘ్రాత కుసుమాలపరిమళములు శీతువున మంచుపడిసిన కటికిటీలు చీకటింటను వెలిగెడు దీపశిఖలూ... (పియానో మెట్లు నొక్కుతూ) ఏమయినాసరే, ఆ ఉపన్యాసం ఇచ్చితీరుతా.

(పియానో వాయిస్తూంటాడు.)

[తెర]

ఏడో రంగం.

(ఇన్‌స్టిట్యూట్‌లోని సభామందిరం బల్లకద్ద బోరోడిన్ నిలబడి వున్నాడు. అతని వెనుక బెంచీమీద నెవిస్కీ, పెరోవాయులు, ప్రెసీడియమ్ తాలూకు అనేకసభ్యులు కూర్చుండి వున్నారు. బోరోడిన్ సభికులకి ఉపన్యసిస్తూ వుంటాడు.)

బోరోడిన్—నా వుపన్యాసం ఆఖరు కావచ్చింది. చెవులపిల్లుల విషయంలో వాటి ప్రవర్తనని నడిపించే శక్తులు మీరు చూసేరు ఆశక్తిని

మనం కనిపెట్టగలిగినప్పుడు దానిని మార్చి మరొక శక్తిద్వారా వాటి
ప్రవర్తనని మార్చగలిగేం. అంటే, సాంఘిక పరిసరాలని నడిపించి శక్తుల్ని
మనం కనుక్కోగలిగేం తద్వారా, ప్రవర్తన ముందుముందు ఏవిధంగా మారబో
తుందో కనిపెట్టగలిగేము. కొద్దిరోజులలోనే రాజకీయాల ప్రాముఖ్య
తని విజ్ఞానశాస్త్రాలు ఆక్రమిస్తాయి. మనదేశాన్ని మన శక్తికొలదీ అభి
వృద్ధిలోకి తేవడానికి స్థిరపడుతున్నాం. దానికోసమే ఈనాటి మానవుని
ప్రవర్తనని నియమిస్తూన్న మూలశక్తు లేమిటో విమర్శింప పూనుకున్నాము.
ఈపనిలో కమ్యూనిస్టుపార్టీ సభ్యులుకూడా తోడ్పడ్డారు. వారిలో నికో
లాయ్ పెట్రోవిచ్ పేరు ముఖ్యంగా జ్ఞాపకం చేసి తీరవలసిందే — వారిసహా
యంతో — అనేక సాంఘికవ్యవస్థలకి సంబంధించిన వ్యక్తుల్ని జాగ్రత్తగా
పరీక్షించేము. మేము పరీక్షించిన ఫలితాలూ — ఆ నిర్ణయాలూ ఇక్కడ
చెప్పదలచుకోలేదు. వివరాలు తెలుసుకోదలచినవారు తీరుబడిగా, ఆఫీసు
రికార్డు చదువుకోవచ్చు. కాని, ఇక్కడ ఒక్క విషయం చెప్పవలసివుంది
ప్రజలలో నూటికి 80 వంతుల మందియొక్క ప్రవర్తనకి మూలం—భయం!

ప్రజలలోంచి ఒకధ్వని—ఏమిటది.

బొరోడిన్ — భయం!

(ఇప్పుడు మొదలుకొని, ఉపన్యాసం ముగిసేవరకూ, సభామందిరం నాలుగుమూలలనుంచి ప్రశ్నలు వేస్తూ, కాగితములు, అధ్యక్షుని ముందుకి పంపబడతాయి.)

బొరోడిన్ — ఒక పెద్ద ధ్వనిమూలంగానో, వెనక ఆసరాలేక పోవడం మూలంగానో కలిగిన భయమే మానవుని ప్రవర్తనని నియమిస్తుందని థారన్ డైక్, వాట్సన్, లాష్లేలు నిరూపించేరు. మేము పరీక్షించినవారిలో నూటికి 80 మంది, ఇతరుల నోటికి భయపడో, సాంఘికపతనానికి భయపడో బ్రతుకుతున్నారు. పాలమ్ముకునేదానికి తన ఆవుని లాక్కుంటా రేమోనని భయం. రైతుకి సమిష్టివ్యవసాయానికి నిర్బంధిస్తారని భయం. హద్దూ పద్దూ లేని ఏడపోతలకి (Purge) సోవియటువర్కర్ భయ

పడుతున్నాడు. పార్టీవర్కరు, మార్గం తప్పేడంటారని భయపడతాడు. వైజ్ఞానికుడు, తనని ఆధ్యాత్మికపు పిచ్చి పట్టుకుందంటారేమోనని భయపడుతున్నాడు. మనం నేడు ఒక పెద్ద భయపూరితమైన వాతావరణంలో మెలుగుతున్నాం. అద్భుత ప్రశ్నల మేఘాలు కమ్మగా, భయంకొద్దీ తల్లిపేరు చెప్పుకోడంలేదు. ఉన్నతస్థానాలకి రావటానికి వీలుండదని తమవర్గమూలం కప్పిపెట్టుకోవలసివస్తోంది. ఉన్నత పదవులలోకి వచ్చాక, బయటపడితే నష్టం వస్తుందనేభయం అంతగాలేదు కాని, ప్రతివాడూ భయపడుతూనే వున్నాడు. ప్రతివాడూ ప్రతివానినీ అనుమానిస్తున్నాడు. ఏకాకిగావుండ కోరుకుంటున్నాడు. మర్యాదని విడుస్తున్నాడు. ఒక జీవిత సిద్ధాంతం అంటూ లేకుండా బ్రతుకుతున్నాడు. భయంకొద్దీ పనిలో ప్రాల్మాలిక పెచ్చుతూంది. రైళ్ళ రాకపోకలలో ఆలస్యానికి అదేకారణం. పరిశ్రమల విధ్వంసనానికదేకారణం. ఈ దరిద్రం – ఈ ఆకలిబాధ దానివలనే, చీవాట్లకి భయపడి, బ్లాక్‌బోర్డుమీద పేరు ఎక్కిస్తారని భయపడి, నిర్బంధిస్తారనో, ప్రవాసం పంపుతారనో భయపడి, ఎవ్వరూ ఏపనికీ స్వతంత్రం చెయ్యలేకుండావున్నారు. కొండచిలువని చూసి కుందేలు ఏమవుతుంది. ఒక్క అడుగు కదలలేదు. దాని నరాలన్నీ బిగిసిపోతాయి. ఆపాము తన చుట్టలమధ్య నలిపి చంపేసేదాకా అది కళ్ళు అప్పగించి ఆలా చూస్తూ నిలబడుతుంది. ఇప్పుడు మన అవస్థ సరిగ్గా కుందేళ్ళమాదిరిగానేవుంది...కనక ఈ పరిస్థితులలో మనం నిర్మాణం సాగించగలమా? సాగించలేము!

మేము పరీక్షించిన మిగిలిన 20 మందీ వైవీజన్‌ట్సీలు వాళ్ళకి భయపడవలసిన పనిలేదు. దేశానికి అధికారులు వారే. వారు వైజ్ఞానిక కళాశాలలలోకి గంభీరంగా, టకటక బూట్లు చప్పుడు చేసుకుంటూ, వెడనవ్వులు నవ్వుతూ, తెగవాగుతూ వస్తారు. కాని వారి మెదడులు వారికే భయపడుతున్నాయి. శారీరక పరిశ్రమలకి అలవాటుపడిన వారి మెదడులు. ఈ అధిక పరిశ్రమకి బెదిరిపోయి తమరిని విజ్ఞానంనుంచి తరిమివేస్తున్నట్లు భ్రమపడుతున్నాయి. ఇతరులని కలుసుకోవడం. ఇతరుల్ని దిగతొక్కడం ఇదే

వారి నిరంతరాలోచన. ఈపందెంలో వారికి పిచ్చైనా ఎత్తిపోతూంది. లేదా మెదడు స్తంభించియేనాపోతూంది. భయం పోగొట్టండి _ భయకారణాలన్నీ నిర్మూలించండి _ మనదేశం ఎంతముందుకువస్తోందో చూసుకోండి. మీరంతా సెలవిస్తే నా ఉపన్యాసం ఇంతతో ముగిస్తా. (బల్లదగ్గరనుంచి వెనక్కి వెళ్ళిపోతాడు.)

స్మిర్నోవాయ్—కల్తి లేకుండా గొంతుకోయ్యడం అంటే ఇదే. (నుదుటిచెమట తుడుచుకుంటాడు.)

నెవిస్కీ—(బల్లవద్దకు వచ్చి) ప్రొఫెసర్ బొరోడిన్ ఉపన్యాసాన్ని విమర్శించడానికి ఇంచుమించు నూరుగురు కామ్రేడ్స్ తమ పేరులు పంపేరు. ఇంక కాగితాలు పంపవద్దని ప్రార్థన. మొట్టమొదట్ట కామ్రేడ్ స్పాసోవా మాట్లాడుతుంది. ఈవిడ 'రెడ్ రోలింగ్ మిల్లు' లో పనిచేస్తోంది. అటుతరువాత ప్రొఫెసర్ బోబ్రోవు మాట్లాడుతాడు. (కూర్చుంటాడు.)

క్లారా—(లేస్తుంది) ఈఇన్‌స్టిట్యూట్‌ని పోషించే బాధ్యత తీసుకోదలచిన ఫ్యాక్టరీకి నేను ప్రతినిధిని. కాని, అటువంటి స్వల్పవిషయాల్ని గురించి ఇన్‌స్టిట్యూట్ వారు శ్రమపడదలచలేదు.

నెవిస్కీ—ఇప్పుడు మనం ఈ వైజ్ఞానికోపన్యాసం విషయం మాట్లాడుతున్నాం. పోషకత్వంసంగతి ఇక్కడ అప్రస్తుతం.

క్లారా—మా ఫ్యాక్టరీ పోషకత్వమే వహించివుంటే ఈమాదిరి ఉపన్యాసం ఇవ్వనిచ్చివుండదు.

ఒకగొంతుక—నిజం!

క్లారా—మనం ఒక భయభ్రాంతయుగంలో జీవితం గడుపుతున్నాం. మీరు, నేనూ ప్రొఫెసరుగారుకూడా భయం అనేది ఈనాటిదికాదనీ, వేలా_లక్షలూ కొలదిసంవత్సరాలనుంచి మనుష్యుని అనుభవంలోవుందనీ ఎరుగుదురు. ప్రపంచంలో బానిసత్వమూ _ పీడన అనేవి ఎప్పుడు పుట్టేయో, ఆనాటినుంచీ ఒకానొకని మరొకడు అణిచిపెట్టడానికి భయంఅనేది గొప్ప

ఆయుధంగా వినియోగిస్తూంటే, భయపెట్టడం—వారి అభిప్రాయాల్ని అణచివెయ్యడం — పీడిత ప్రజల ఎదుగుదలను నాశనం చేయడం — ఇవే వారిని చెప్పినట్లల్లా వినే కుందేళ్ళ మాదిరిగా చేయడానికై, ఎల్లకాలాల లోనూ, ఎల్లదేశాలలోనూ దోపిడిదారులు ఉపయోగించిన పద్ధతులు భయపెట్టడంకోసమే! అందుకే [illegible] సాగించిన [illegible] పోసేరు. సైనిక కార్యక్రమాలు [illegible] క్రింద [illegible] ఉంచబడ్డారు. అందుకే పుగాచేవు తల నరికివెయ్యబడింది. రాజులుండే గ్రామాలకి గ్రామాలు పూర్తిగా నాశనం చెయ్యబడినదందుకే. మాస్కో నగరంలోని శ్రామికవర్గపు అగ్రగామి దళం ఉరితియ్యబడింది. సైబీరియాలోని [illegible] చీరింది అందుకే. వారి స్వప్రభుత్వాన్ని ఎదుర్కొంటే [illegible] ఉండదని మతబోధకులు బెదిరించేరు. [illegible] పరదేశపు [illegible] కాలేదని ప్రభుత్వం నిర్వహించలేదనీ, [illegible] దబాయించేరు. వారు మనల్ని బెదిరించడానికే ప్రయత్నించేరు. కాని, [illegible]! ఈ పీడిత ప్రజ పట్టి కుందేళ్ళు కాదు సుమా! [illegible] సైన్యాలలో పనిచేసేరు. [illegible] గీతాలు పాడింది వీరే. తమను బాధిస్తున్నవారి ముఖాల మీద ఉమ్మి వేసేరు. ఉరికంబం మీదినుంచి పోరాటం నడిపించడానికి ఉపన్యాసాలు ఇచ్చేరు. [illegible] కాలినడకని [illegible] ఎంతకాలం [illegible] ఎనిమిదేళ్ళ! యాకుట్స్కికి [illegible] వెళ్ళడానికి. మీరు పరిశీలించిన [illegible] వాళ్ళకి విధించిన [illegible] — జైలు — [illegible], వారు పోరాటం సాగించడానికి [illegible] — [illegible] నిర్భయత్వానికి [illegible] నిర్భయత్వానికి — శ్రామికుల — [illegible] — [illegible] దారితీసింది. అటువంటి మనుష్యుల్ని గురించి [illegible] ఆలస్యంగా [illegible] గ్రహించడం!

అల్లాస్తాగ్లాపడదు. ప్రొఫెసర్! ఉన్నతాధికారాలలో వున్నవారికి బయట పడతామనే భయం తరుచుగా వున్నావు. కాని, మా పార్టీ ఎంతెంత పెద్ద వుద్యోగుల్ని బయటపెట్టిందో నీకు తెలుసా? ఈవేళ ఒకమనిషి గొప్ప వాడు కావచ్చు. రేపే అతడు ఎందుకూ కొరగానివాడుగా చెయ్యబడ తాడు, తనని అభివృద్ధిలోకి తెచ్చిన శ్రామికవర్గానికి ద్రోహం తలపెడితే, ప్రొఫెసర్! నువ్వూ గొప్పవాడివే. అయినా నీ తప్పులు బయటపెట్టడంలో ఏవిధమయిన కనికరం చూపబడదు. కారణం ఏమిటో ఎరుగుదువా? నువ్వు సోవియట్ శత్రువుని కాదు సమర్థిస్తూంటం. పూర్వకాలపు అధికారవర్గాన్ని సమర్థిస్తున్నావు. పార్టీ సభ్యుణ్ణి కాదు సమర్థిస్తుంట - పార్టీలో దొంగతనంగా దూరినవాణ్ణి. శ్రామికుణ్ణి కాదు _ విధ్వంసకుడిని సమర్థిస్తున్నావు. రైతుని కాదు కులక్‌ని హెచ్చరించుకున్నావు. ఈ భయం మానవుని దిగపీకుతూంది. కాని, అందర్నీ కాదు. మమ్మల్ని మోసగించేవారిని _ మరల పూర్వపు పద్ధతులకోసం ఎదురుచూస్తున్న వారిని దిగపీకుతూంది. అల్పులయినవారిని భయం పీడిస్తోంది. శ్రామికవర్గ నియంతృత్వానికి భయపడేది నువ్వు. గుడ్డలు తొడుక్కోడానికి లేని, రొట్టెముక్కయినా లేకుండా, 'పెరిక్టోప్' నగరం స్వాధీనం చేసుకున్నప్పుడు వారిని దిగపీకిన భయం ఏమిటనుకున్నావు! ఆ భయం ఏదంటావా? ప్రొఫెసర్! ఈ సంగతులు మరిచిపోకు. భవిష్యత్తులో కూడా మనసులో వుంచుకుని పనిచెయ్యి. వర్గపోరాటంలో మేము భయం ఎరగం. వర్గశత్రువు విషయంలో దయవుంచం. (ఆగుతుంది.) 1907 లో వాళ్ళు నాకొడుకుని వురితీసేరు. ఇరవైయేళ్ళు పోయాక 'విప్లవవస్తుప్రదర్శనశాల'లో వధకుడికిచ్చిన బిల్లు కనపడింది. అది మొదలుకొని, ముసిలితనంవలన కాస్త బద్ధకం తోచినప్పుడల్లా, ఆబిల్లు చదువుకుని ఉత్సాహం రేపుకుంటూవున్నాను, ఇదిగో ఆబిల్లు; 'ఉచ్చు - ముప్ఫైకోపెక్కులు; తాడు - అరరూబులు; నెత్తిపైపెట్టినసంచికి _ ఒక రూబులు" మొగం కనిపించకుండా వుండేటందుకు తలకి సంచీకట్టేరు. తమరు ఉరితీసినవాడి మొగం చూడడానికే వాళ్ళు భయపడ్డారు. తమరు

విధించిన శిక్ష చూడడానికి వాళ్ళకే భయం. వీలుచిక్కితే మన అందరి తలలనీ తలోసంచీ తగిలించాలనే వారి ఆశ. ఆ త్రాసుకి అరరూబులు కాదు. లక్షరూబుళ్ళయినా సంతోషంతో చెల్లిస్తారు. కాని, ప్రపంచం ఎన్నడూ కనివిని యెరగనట్టి, రక్త ప్రవాహాలలో తేల్చి, భయంలో అణిచిపెట్టే ఆవురితాగ్రిళ్ళు మీ చేతుల కిస్తాం అనుకోకండి. ఓ పెట్టుబడిదారీ పెద్దమనుష్యులారా! ఈమారు మనం ఆఖరుమారుగా ఎదుటుపడినప్పుడు మీ నెత్తిన సంచులు కప్పం. (ఆగుతుంది.) ఈభూమిమీద ఆపీడకుల ఒత్తిడిని సంపూర్ణంగా నాశనంచేసివేసేక, తరువాత మనసంతానం 'భయం' అనే శబ్దానికి అర్థం శబ్దకోశాలు తిరగవేసి తెలుసుకోవలసివస్తుంది. కాని, అంతవరకూ వర్గపోరాటంయొక్క నిర్భీకత్వంలో అనుభవం సంపాదించుకోండి. శత్రువుయొక్క కొత్త పోకడలు తెలుసుకోనండి. శ్రామికవర్గముయొక్క సంపూర్ణ బలయుతములయిన భుజాలతో వారిని అదరగొట్టండి!

[తెర]



నాలుగో అంకం

ఎనిదో రంగం.

[ఓగస్పా శాఖ [illegible] పరిశోధకుని ఆఫీసుగది. పెద్ద ఎత్తయినగది. అరలున్నాతే సిళ్ళగాని సంరక్షిస్తున్నాగూ అనిపిస్తుంటాయి. తెరుచుకున్న ప్రాకారాలు దాటా ఏమీగా కనిపించదు. ఒక న్యూస్ పేపర్ కట్ట చేతిలో పట్టుకొని బార్బెరిన్ ప్రవేశిస్తాడు. తలుపు మరల మూతబడిపోతుంది. పరిశోధకురాలు కూర్చుని వ్రాసుకుంటూన్న బల్లదగ్గరకి ఆలివర్ వెడతాడు. ఆమె చాలా నెమ్మదిగాయున్నది — ఇంట్రస్టైనదీను.]

బార్బెరిన్ — నన్ను అరెస్టు చేస్తారని నాకు తెలుసు. దయ వుంచి మా యింటికి టెలిఫోను చేసి, పడకగది సిద్ధపర్చి వచ్చేలా చేసి వెడతారా? (పరిశోధకురాలు బార్బెరిన్ను కూర్చోమని సంజ్ఞ చేస్తుంది. మరల తనపని చూసుకుంటుంది.) చాలామంచిదానివి. (కూర్చుని, న్యూస్ పేపర్లు వొడిలో పెట్టుకుంటాడు.) అయితే... విజ్ఞానం అంటే నీకు భయం... నన్ను అరెస్టు చేసి శాస్త్రీయపరిశోధనలు అణచి పెట్టాలనుకుంటున్నావు. కాని వాటిని నీ చేతిలోవున్న అధికారంద్వారా అణిచివెయ్యగలుగుతూన్నావే గాని, వాటిని తిరస్కరించగల కారణాలు చూపి కాదుసుమా!... జైలులో పెడతానని నన్ను బెదరించలేవు .. నారోజులు అయిపోయేయి. మంచంమరణమా — జైలుమరణమా అనే విషయం అంత ముఖ్యమైనది కాదు, నాకీవయసులో... కాని, నా అభిప్రాయాలు చచ్చిపోవు. నా శిష్యులు వాటిని ఇంకా అభివృద్ధిలోకి తెస్తారు. .ఆ బోల్షెవిక్ ముసిలిది మంచిసమాధానమే ఇచ్చింది... గంభీరంగా చెప్పింది...ఆలోచనతో చెప్పింది. ఆమె చెప్పిన విషయాలు కొన్ని ఆలోచించ తగినవే. ఆలోచిస్తున్నాకూడా. ఆ వుపన్యాసం విన్నాక తెల్లవార్లూ నిద్రపోలేదు. ఆముసిలిదానిని గురించే ఆలోచించేను. ఆ మెదీ

నాదీ ఒకే వయస్సు. కాని, మా ముసలి ప్రాణాలు మాత్రం వేరుగా నడుస్తున్నాయి. పూర్తిగా వేరు. ప్రపంచం విషయంలో మా ఇద్దరి దృక్పథాలూ వేరు. అతనికి ఓ జాబు వ్రాయడానికి ఆరంభించెను కూడా. కాని, పూర్తి చెయ్యలేకపోయాను. నాకు తెలిసినంతవరకు ఏమీ చెప్పలేను...ముప్ఫయి ఏళ్ళ క్రితం అంతా కళ్ళకి కట్టినట్లు కనపడేది...ఈ న్యూస్ పేపర్లు తెచ్చేను... వాటిలో నా మీద తెగ వ్రాసేరు...(గొణుక్కుంటూనూ) కానీ, నీ పరిశోధన పూర్తి చెయ్యి. (పరిశోధకురాలు లేచి ఏవో కొన్ని కాగితాలు తీసుకుని బయటికి వెళ్ళిపోతుంది. బొర్డోడిన్ ఒక్కడే గదిలో వుంటాడు.) ఊహూం... (ఒక్క నిముషం పూరుకుని పేపరు విప్పుతాడు.) "ప్రొఫెసర్ సగోదాలో వర్గశత్రువు"—ఇదంతా నన్ను గురించే ఏ...(చదువుతాడు.) ఇదంతా తమ వాదనని దృఢపరుచుకోవడమే. (మరో పత్రిక తీసుకుంటాడు) "బొర్డోడిన్ సిద్ధాంతాలు బయట పెట్టాలి"...వ్యాసాలు, లేఖలు, తీర్మానాలు... ప్రొఫెసర్లు విద్యార్థులు, లోహపు పనివాళ్ళు, వస్త్రపారిశ్రామికులు... అందరికీ ఒకే కారణం వలన కోపం. (మరో పత్రిక తీస్తాడు.)" శ్రామికులు విజ్ఞానరంగంలోకి రావడంతోనే ఆ[illegible] చేస్తున్నారు."

(భయంతో జఖారోవ్ నెమ్మదిగా పిల్లిలా ప్రవేశిస్తాడు)

జఖారోవ్—ఇవాన్ ఇలిచ్...

బొర్డోడిన్—(న్యూస్ పేపరులో ఒక కాలం చూపుతూ) విసారియన్, ఇల్లా చూడు! వెనక నావద్ద పనిచేసిన 'నాస్త్యా' అనే గాసీమనిషి షొషా. ఆమె ఇప్పుడు వస్త్రపరిశ్రమలో పనిచేస్తోంది. మంచి పేరు సంపాదించింది. ఆమె బొమ్మ క్రింద ఒక చిన్న వ్యాసం... నాస్త్యా నా మీద చిన్న వ్యాసం వ్రాసింది. నాస్త్యా వ్రాయడం, విన్నావా? మొన్న మొన్నటివరకూ ఆమెకి అక్షరాలు రావు. ఆహా! ప్రజలలో ఎంత మార్పు వచ్చింది?

జఖారోవ్—నాస్త్యా మాట అల్లా వుంచు. ఇప్పుడు నా ప్రాణాల మీదికే వచ్చింది.

బొర్డోడిన్—ఓహో. సరే. సరే. (నాలుగు మూలలూ చూచి) ఇక్కడికి ఎందుకు వచ్చేవు?

జఖారోవ్—ఆ పరమేశ్వరుడికే ఎరుక. ఎవ్వరికీ ఇబ్బంది కలిగించకుండా... నాపని నేను శాంతంగా చేసుకుంటూన్నా... చాలా ఆశ్చర్యంగా వుంది...

గోగోడిక్—విచారించకు. ఫరవాలేదు. శ్రీకృష్ణభగవానుణ్ణి ప్రార్థించు. విషయాకాంక్ష విడిచిపెట్టు; మానవబంధాలు తెంపుకో.

జఖారోవ్—కానీ, ఆపని నువ్వే చేయి.

(పరిశోధకురాలు కింబయీవుని వెంటపెట్టుకుని వస్తుంది. కింబయీవు ఆమెతో మాట్లాడుతూంటాడు.)

కింబయీవు—కామ్రేడ్, జఖారోవ్ ఇన్‌స్టిట్యూట్ కోసం కొంటూన్న పుస్తకాలు చూసేవూ? శరీరశాస్త్రజ్ఞుల ఉపయోగం కోసం Cross and the Pentagrams A Medium's hand book, Mysticism as the basis of the world ఇవా కొనవలసిన పుస్తకాలు? ఇంకా వున్నాయి ఒక పెద్దబండెడు. విధ్వంసనం! ఏమంటావు ఈపనికి? కామ్రేడ్!

పరిశోధకురాలు—దీని కేమంటావు ఇవాన్!

జఖారోవ్—మానవ పరివర్తనా శాస్త్రాలలో (Occultism) చాలా ముఖ్యం. మేము మానవప్రవర్తనని గురించి విచారణ చేస్తూన్నాం గనక...

గోగోడిక్—విసారియన్! ఒకప్పుడు నువ్వూ ప్రొఫెసరువే కాదూ?...

కింబయీవు—(పరిశోధకురాలితో) వెల్. కామ్రేడ్! సెలవు. ఈవ్యవహారం నీకు వదిలిపెడుతూన్నా. ఇంకా చాలా ముఖ్యమైన విషయాలు చూసుకోవాలి. ఇన్‌స్టిట్యూట్‌కి పోతూన్నా.

(వెళ్తాడు.)

జఖారోవ్—అయితే ఇదంతా పుస్తకాలకోసమేనా?... పనికిరానివి కొన్నందుకా? చాలాబాగుంది. ఇంతేనా? మరేమన్నా వుందా? నేను పోవచ్చునా?

పరిశోధకురాలు—మరేమీ లేదూ?

జఖారోవ్—ఏముంది? నా ప్రమాణపూర్తిగా చెప్తూన్నాను. ఏమీ లేదు. (ఆగుతాడు) ఏమీ లేదు. నాగరిక ప్రపంచానికి వ్రాసిన విజ్ఞప్తి మీద సంతకం చేసేను... కాని నాతోటు... ఒక్క కానీ కూడా ఇంతవరకు ముట్టలేదు. దానిమీద సంతకం పెడితే నెలకి గౌరవమానాలు ఇస్తామన్నారు. కాని ఒక్క కానీ కూడా ఇంతవరకు ఇవ్వలేదు.

పరిశోధకురాలు—ఎవరిస్తామన్నారు?

జఖారోవ్—(కంగారుపడి) ఎవరా? (బోరోడిన్‌ను చూపుతూ) ఆయన.

బోరోడిన్—(ఆశ్చర్యంతో) నేనా?

జఖారోవ్—(బోరోడిన్‌ని చూపుతూ) అతనే చేసేడు. ఆ డబ్బుతో ఒక టెలిస్కోప్‌కొని, ప్రజలకి నక్షత్రాల్ని గురించి చూపుదామని తలచేను.

పరిశోధకురాలు—అది ఎవరు వ్రాసేరు?

జఖారోవ్—(బోరోడిన్‌ను ఉద్దేశించి) ఆతడే.

పరిశోధకురాలు—(చదువుతుంది.) 'ప్రొఫెసర్ బోరోడిన్ అరెస్టు చేయబడ్డాడు.' కాని ఈమాట అబద్ధం కాదు. ఇవాళా?

బోరోడిన్—వద్దుసుమా అంటే విన్నాను కాదు.

పరిశోధకురాలు—ఎవరితో అన్నావు?

బోరోడిన్—ఎవరితోనా? ఎవ్వరితోటీ కాదు. ఆవిష్కృ. నేను వ్రాయలేదు.

పరిశోధకురాలు—అయితే ఎవరు వ్రాసేరు?

బోరోడిన్—నాకు తెలియదు...

జఖారోవ్—వ్రాసింది...ఆతడే...ఆతడే...

పరిశోధకురాలు—నువ్వు వెళ్ళవచ్చు. (జఖారోవ్ వెనక నడకతో తూలితూలిపోతూ వెడతాడు. పరిశోధకురాలు ఒకసారిగా నొక్కుతుంది. వర్గాసోవ్ ప్రవేశిస్తాడు.) బోరోడిన్‌ను గురించి నీకు ఎంతవరకు తెలుసు,

వర్గాసోవు— నేనేపని చేసినా అతని ఆజ్ఞప్రకారమే. విజ్ఞప్తిమీది సంతకాలు అతని సలహాతోనే పెట్టించేను. దానిని విదేశాలకి పంపమని నాతో చెప్పేరు. మన సైంటిఫిక్ పార్టీ యొక్క కార్యక్రమాలలో ఇదొకటి అన్నారు. ఆ కార్యక్రమాలు ఏమిటో, దానిలో ఎవరెవరు, ఎందుకు పాల్గొంటున్నారో నేనెరుగను. రహస్యాలు నేనెన్నడూ తెలుసుకోదలచలేదు.

పరిశోధకురాలు— నువ్వు వెళ్ళవచ్చు.

వర్గాసోవు— ఇంకొంచెం చెప్పాలి. కుందేలుని అణిచిపెట్టినట్లే నన్ను ఈ ప్రొఫెసరు ఒక పెద్ద భయంలో పెట్టి అణిచివుంచేడు. ఆ భయంచేతనే నేను నోరువిప్పలేదు...

పరిశోధకురాలు— వెళ్ళవచ్చు?

(వర్గాసోవు వెడతాడు.)

బోరోడిన్— అయితే నా ఉపన్యాసాన్ని గురించి చర్చ చెయ్యబోవడం లేదన్నమాట?

పరిశోధకురాలు— ఇది చదువు తెలుస్తుంది. (ఒక కాగితం ఇస్తుంది. బోరోడిన్ చదువుకుంటాడు.)

బోరోడిన్— నేనెవ్వరికి లేఖ పెట్టలేదు... టెలివిజన్ ట్యూబులమీద కార్యానికి నేను లేబరేటరీ తెగవలేదు... నేనే విజ్ఞప్తులూ వ్రాయలేదు... సైంటిఫిక్ పార్టీ ఏమిటోకూడా నేనెరుగను... (పరిశోధకురాలు మరల మీటనొక్కుతుంది. కాస్తాల్స్కీ వస్తాడు.) హెర్మన్! అన్ని సంగతులూ చెప్పావా? అన్నీ! ..ఇతడు నా శిష్యుడు. నాకు సాక్షి! ఆ ఉపన్యాసం మేమిద్దరమూ కలిసి తయారుచేసేం. అతడన్నీ ఎరుగును. హెర్మన్! అన్ని సంగతులూ చెప్పు.

కాస్తాల్స్కీ— నే చెప్పేనది మళ్ళి ఇంకోమారు చెప్పాలా? (పరిశోధకురాలు తలవూపుతుంది.) సరే అయితే చెప్తా. నేను సరిహద్దులలో

అరెస్టుచేయబడి తీసుకురాబడ్డాను. నామీద ఎన్నో నేరాలు మోపబడ్డాయి. కాని, వానిని చేసింది ప్రొఫెసర్ బొరోడిన్ కాని, నేను కాను.

బొరోడిన్.— నేనా?

కాస్టాల్‌స్కీ — ప్రొఫెసర్ బొరోడిన్ నా గురువు. శిక్షకుడు. ఆయనసిద్ధాంతాలయందు నాకు నమ్మకం కుదిరింది. ఆయన నిర్ణయాలఎడ నాకు విశ్వాసముంది. తనయొక్క పట్టుదల – కార్యదీక్ష – అధికారం – సామర్థ్యమూతో నన్ను లోబరచుకున్నాడా. వైవిజన్‌ట్స్‌లయెడ అసహ్యాన్ని ప్రొఫెసర్ బొరోడిన్ నాలో కలుగచేసేడు. విజ్ఞానశాస్త్రిలద్వారా వారితో పోరాడాలని చెప్పేడు. 'ఇదివరకటికన్న రెట్టింపుశ్రద్ధతో చదువు. ఈ వైవిజన్‌ట్స్‌లు నిన్ను అందుకోగలగకూడదు. రాజ్యాంగంమీద అధికారంవహించవలసినది వారుకాదు – మనమేననేసంగతి స్పష్టపరచు" అని ఉచ్చరించేడు. భయం – ఆకలి – పిచ్చి నాకు కనబరచేసు అన్ని చోట్లా. 'కుక్కలపోట్లాటకీ – శ్రామికుల విప్లవానికీ తేడాలేద'ని చెప్పేడు. 'రెండువిధయాలలోనూ మూలకారణం ఆకలే. కుక్కలు ఎంగిలివిస్తరికోసం పోరాడతుంటాయి. శ్రామికులు అన్నంకోసం పోరాడుతుంటారు. వర్గకలహం అన్నది పనీపాటాలేని రాజనీతివేత్తలసృష్టి' అని చెప్పేడు. బొరోడిన్ స్వయంగా గొప్పరాజనీతిజ్ఞుడు. బోధిస్తాడు – కొప్పగొడతాడు – తాను స్వయంగా ప్రక్కప్రక్కలనుంటాడు, పేచీకి దూరంగా. ఇంక నేను వట్టిఉద్రేకంతో – పసుచువాడినికదూ? – నాశనం చేయబడిన న్యాయాన్ని నిలబెట్టడానికి సహాయము కన్నేను. విప్లవవిద్రోహుల రాజకీయోద్యమానికి 'భయ' సిద్ధాంతం ఒక జెండా అని నాకు తెలుసు.

బొరోడిన్ — దారుణం!

కాస్టాల్‌స్కీ — ఔను. దారుణమే! బొరోడిన్ నిజాయితీగా విజ్ఞానరంగంలో పనిచేసేడు. ఇంక నేను నానా ఆదవాచాకిర్షి చేసేను. కుట్రలలో తలదూర్చేను. అజ్ఞానం – అసహ్యంలో పీకలవరకూ దిగబడిపోయేను. ఎందుకు? ప్రొఫెసరు శాంతంగా తన వైజ్ఞానికోపన్యాసం పూర్తిచేసుకుం

దుకు. కాని, నేనిప్పుడు దాతనిమీద ఫిర్యాదు చేస్తున్నాను. నన్ను విచారించే దానికి పదింతలు కఠినంగా అతనిని విచారించండి.

పరిశోధకురాలు—నువ్వు వెళ్ళవచ్చు.

కాస్ట్రాల్‌స్కీ—ఇవాన్! నన్నుకూడా ఎందుకు దూర్చేవు?

(వెడతాడు.)

పరిశోధకురాలు—(వెనక్కీ - ముందుకీ పచారు చేస్తూ, తన చేతిలో నున్న ఒక స్టెనోగ్రాఫిక్ రిపోర్టుని చదువుతూంటుంది.)

"ఇప్పుడు మన అవస్థ సరిగ్గా కుందేళ్ళమాదిరిగానే వుంది. కనక ఈపరిస్థితులలో మనం నిర్మాణం సాగించగలమా? సాగించలేము" ..అయితే ఈమానవులమాట ఏమిటంటావు, ఇవాన్? వీళ్ళు కుందేళ్ళంటావా? కొండచిలువలంటావా? వాళ్ళు నిన్ను ఏవిధంగా చుట్టబెట్టి నొక్కివేసేరో గమనించేవా? ఇదంతా ప్రాణభయంచేతనే అంటావా? విప్లవనిరోధకులతో చేరినప్పుడే వారిభయం వొదిలిపోయింది...ఇవాన్! వర్గపోరాటం వుండే, అది సకలభయాలనీ నాశనంచేస్తుంది. సరే...వారి నేరారోపణలన్నింటికీ నువ్వేమి సమాధానం ఇస్తావు?

బొరోడిన్—నేను చెప్పగలది ఏమీలేదు. అంతే...అంతా అబద్ధం...దారుణం!

[తెర]

తొమ్మిదో రంగం.

(ఉదయంపూట, ఎలెనా యింటివద్ద గది అంతా చిందరవందరగా వుంది. నిర్మానుష్యంగా కనబడుతూంది. ఎలెనా బల్లమీద పాత్రిలు పళ్ళేలూ వుంటాయి. ఒకమూల ఒక పెద్దట్రంకు, అమాలియా సామానుతో, వుంది. ఇప్పుడు అన్నిమూలలా పెట్టెలు, సీసాలు, తుక్కు, చెత్త నిండి వుంది. కర్రసామానంతా అటూ, ఇటూ అడ్డదిడ్డంగా వేయబడి వుంటుంది.

కిటికీవద్దనున్న నగిషీ బల్లమీద ఒక శిల్పం ఇప్పుడే ప్రారంభించబడినది వుంటుంది. దానిని ఆకారంలోకి తేవడానికి ప్రయత్నిస్తూ,

వాలంటీనా అక్కడే నిలబడివుంటుంది. ఆస్తమానం ఏదో మేస్తూ, నములుతూ, గొణుగుతూ, అమాలియా, ఆఁ హ్మ్రన, ఈఁ గుస్మ్రన, తెగ తిరుగుతూంటుంది. వాలంటీనా చేతిలోని మన్ను క్రింద పడేసి, చేతులు వూంచ్చుకుని, ఏదో ఆలోచనలో నిలబడుతుంది. అమాలియా ఆమె వద్దకివచ్చి రహస్యం చెప్పినట్లుగా గొణుగుతుంది.)

అమాలియా—కోతెంకా నిద్రలేచేడు. (పొద్దుటే కోడిగుడ్డు అట్టు అంటే వాడికి ఎంతో ప్రీతి. నీకు వాని మీద ప్రేమ అనేదిలేదు. వాడిని ఏడిపించేస్తూన్నావు. వాని సంగతే కనుక్కోవు. ఇంకా నువ్వు చాలా మంచికోడలివి అనుకున్నా.

వాలంటీనా—ఎలకలాగ...ఏమీ తేడాలేదు. ఎవ్వరూలేని గదులలో పాకుతూ, సామానంతా కొరికి తగలేస్తుంది.

(నటాషా ఒకమూటతో వస్తుంది.)

నటాషా—(అమాలియాతో) ఏం చిన్నపిల్లవా ఏమన్నానా? గారి పొడుగునా, ఏదో పడేస్యడమేనా? ఏరుకోనక్కరలేదూ? కంటయిల్లంతా మోకాలిలోతుంది. ఓ డజనుమందిపడి బాగుచేసినా తెమలదు.

అమాలియా—నికోలాయుతో చెప్తావుండండి ..

(వెళ్తుంది.)

వాలంటీనా—తుక్కు. చెత్త...గదంతా సిగరెట్టుపీకలే.

(క్లారా ప్రవేశించి, తనగదివేపు నడుస్తుంది.)

క్లారా—నాసంగతే మరిచిపోయేవుకదూ, నటాషా? నిద్రవేళకి తప్ప ఇంటికి రావడంలేదు ఔనా?

నటాషా—నిన్నో సంగతి సలహా చెయ్యాలనుకుంటున్నాను, అత్తయ్యా!

క్లారా—ఏమిటమ్మా!

నటాషా—నాన్న తెగ తాగుతున్నాడు. నిన్న 'మేమిద్దరం పేచీ డ్డాం. తాగబోతు తండ్రిదగ్గర నేనుండనన్నాను. అయితే లేచిపొమ్మ

న్నాడు. నా సామాను తీసుకుని వెళ్ళిపోతాను. బోబ్రోవు మామయ్యదగ్గర వుంటాను. అక్కడినుంచి మా పనొవ్స్కీ పల్లెంలోకి వెళ్ళి, వాళ్ళతో వుండిపోతా.

వాలంటీనా—ఇదంతా నిస్సంగా, చెత్తా - చెదారంతో నిండివుంది. ఇక్కడికి ఎవ్వరూ రావడమే మానేశారు...ఆయనగారు మంచంమీద... గుడ్డగనా ఎరగకుండా...పడేవుంటారు. తిడతారు...కొట్టబోతాడు. వ్లాడ్యావాసిలీనా! ఇంక ఈ బాధ భరించలేకుండా వున్నా.

నటాషా—మనం ఊరికెళ్ళిపోదాం. రా. తన కూతురుసలహా వినకుండు లెగిసళ్ళా స్విచ్చేద్దాం. నీసామాను తెచ్చుకుంటావా? వొద్దూ? పోనీలే. ఇబ్బందిలేదు... నా తువ్వాలుంది..

క్లారా—ఏం చేద్దాం. రండి. టీ పెట్టుకుందాం. త్రాగుతూ. ఏం చెయ్యాలో నిర్ణయించుకుందాం.

నటాషా—టీ నేను పెడతాను. .మనం మాట్లాడుకోవచ్చు.

(మైకోలాయ్ వస్తాడు.)

మైకోలాయ్—(అక్కడున్నవారందరితో) వాలంటీనా మా యమ్మని ఎలక అందిరా...(వాలంటీనాతో) ఎలకకి పిల్లలు ఎలకలే. అయితే నేనూ ఓ ఎలకనే నా నీమాటకి అర్థం? అంతేనా? నీమాట అదేనా?

వాలంటీనా—నా జీవితంలో మార్పు తేగల కీలకం నీ ప్రేమాను బంధంలో వుందని భ్రమపడి నీసహాయం కోరేను.

మైకోలాయ్—"మనిషిని మార్చడం అంటే ఏదయినా ట్రాక్టరు బాగుచెయ్యడం అనుకున్నావా?" హుఁమాఁ. ఎవరన్నారు? జ్ఞాపకంలేదు. ఏమీ జ్ఞాపకంలేదు. ఊహూ — జ్ఞాపకంవుంది. నన్ను పార్టీలోంచి గెంటేసేరు. ఇన్‌స్టిట్యూట్‌లోంచి తరిమేసేరు. ఆసంగతి మరచిపోలేదు. ఈ ముసిలిదే నన్ను పార్టీలోంచి గెంటించింది. ఆవిడతో నువ్వు మాట్లాడవద్దని చెప్పలేదు?...చెప్పేనా — లేదా?

నటాషా—ఆత్మ విమర్శనకి నీ అడ్డేమిటి?

షికోవాయు — నోరు ముయ్యి!

క్లారా — (వాలంటీనా, నటాషాలతో) [illegible]!

షికోవాయు — వాలంటీనా! ఆగు. నటాషా! నీ గదిలోకి పో.

క్లారా — మమ్మల్ని పోనియ్యి.

షికోవాయు — పనికిరాదు.

క్లారా — (హుంకారంగా, అధికారస్వరంతో) నన్ను పోనియ్యి!

(మీదికి వెళుతుంది. ఎలెనా వస్తుంది.)

ఎలెనా — ఎవరు, ఎవర్ని గద్దిస్తున్నారు?

నటాషా — ఎలెనా వచ్చింది! ఎలెనోచ్కా! (ఆమె దగ్గరకు పరుగెత్తుతుంది.)

క్లారా — అమ్మయ్య! ఎంతకాలానికి!

(ఒక సూట్కేస్ తీసుకొని కింబయాను వస్తాడు. అతని వెనకనే బోబ్రోవ్ వస్తాడు.)

కింబయాను — క్లారా.. ఒక అతిథి. ఒక అతిథి వచ్చింది... (పెట్టె క్రింద ఉంచుతాడు.)

బోబ్రోవ్ — [illegible] గాని, పార్టీ సెక్రటరీ కలువబడ కలుసుకున్నారు. (కిందికి దిగి వెళ్లిపోతున్న కింబయానుని చూపుతాడు) అతని అసిస్టెంటుగా (తనని చూపుకుంటాడు) దగ్గరుండి తగినమర్యాదలు నిర్వర్తించేదు.

నటాషా — ఎలెనా, అయితే ఏకంగా వచ్చేసేవు ఉన్నమాటేనా?

ఎలెనా — ఔనమ్మా! ఏకంగానే. వాల్యా! ఎలావున్నావు? హలో, నికోలాయ్! గడ్డం మాసిపెట్టి, ఏమి [illegible]? ఎప్పుడూ నీళ్ళు పోసుకోడంలేదా?

వాలంటీనా — [illegible] ఎప్పుడు? ([illegible].)

నటాషా — నా సామానంతా నా గదిలో [illegible].

ఎలెనా — పెట్టుకో. మనం ఇద్దరం వుందాం.

నటాషా — క్లారా [illegible] టీ పెట్టుకుందాం, [illegible].

(క్లారా గదిలోకి పరుగెత్తుతుంది.)

క్లారా — అయితే నువ్వు ఇవ్వాళ దేవభామలాగ అలవడ్డట్టు కనబడుతుంది.

ఎలెనా — నేనివ్వాళ ఒక ప్రాణికనని. అదీగాక, నికోలాయ్ అనే వాడులే... నా ఏకాంతంగా బ్రదకడం ఎవ్వరికీ బాధించదు .. అని. నమ్మి నమ్మకపో. నేను ఇన్ని రోజులూ కలలాన్నీ చేసుకున్నా. సంగీతం నేర్చుకుంటున్నా. తరుచుగా తిరుగుతూ — సినిమాలకి పోతున్నా... నేనే. నన్ను గురించే!

(నటాషా, టీ - కెటిల్‌తో వస్తుంది.)

కింబయీవు — ఒంటరిగానే వున్నావా, లేక...

ఎలెనా — ఇంతవరకు ఒంటరిగానే వున్నా, హాన్సెన్ ....

కింబయీవు — అది మంచిపని .. (వృద్ధస్వరంతో) మన అతిథి ఎలెనా, ఎంత అందంగా, ఆరోగ్యంగా, తెలివిగావుందో చూసేవూ?... (సిగ్గుపడి) నటాషా! మీరు నీళ్ళు ఎక్కడ పెడతారు?

(నటాషాతో వెడతాడు.)

బోబ్రోవు — పార్టీ సెక్రటరీ, కొత్త మానేజింగ్ డైరెక్టరుని చూసి పళ్ళు మరవలేసుకగా, అనుకుంటున్నా.

ఎలెనా — మంచివాడు... వచ్చేటప్పుడు ఇక్కడి సంగతులన్నీ రెండుమూర్లు ఏకరువు పెట్టేశా... ఏమిటి ఇంత చెత్తపోయింది గది. శుభ్రంగా వుండేగదికి ఏమవసరపడింది?

క్లారా — ఈ గది ఇప్పుడు యుద్ధరంగంలోని కందకం అయిపోయింది. షెకోవాయీ, నేనూ, ఓ అంతర్యుద్ధం సాగిస్తున్నాం. నేను అతడిని పార్టీనుంచి గెంటేసేను. అతను నన్ని గదినుంచి గెంటెయ్యాలని చూస్తున్నాడు. ఈ విధంగా సాగిస్తున్నాం, యుద్ధం,

ఎలెనా — నిన్ను చూసుకుని నువ్వేనా సిగ్గుపడటం లేదు, నికోలాయ్? (షెకోవాయ్ లేచి కూర్చుంటాడు. నటాషా, కింబయీవులు వస్తారు.) హాన్సెన్, ఇల్లా, రా. సామాను సర్దుకుందాం.

కింబయీవు—అలాగే!......

(నటాషా టీ - కెటిల్‌తో వేదిక మీదకు తెస్తుంది.

ఎలెనా—కింబయీవులు [illegible] చేతుల [illegible]స్తారు.)

ఎలెనా—మామూలు పంచదార ప్రమాణానికి సరిపడా [illegible] వేసుకుని వచ్చేను.

బోబ్రోవు—ఇన్‌స్టిట్యూట్‌ని బాగా సంస్కరణ చెయ్యవలసి వుంది. ఎలెనా మాకరోవ్నా...

కింబయీవు—(మధ్యలో) 18 మంది గ్రాడ్యుయేట్ విద్యార్థులు కొత్తగా వచ్చి చేరేరు. వాళ్ళల్లో సగంమంది పార్టీసభ్యులే. ఒక మంచి బలమైన పార్టీసెల్ ఏర్పరచేము.

బోబ్రోవు—పార్టీసెక్రటరీ వైజ్ఞానిక [illegible] అడ్డం రావడానికి అధికారం వుందా?

కింబయీవు—ఉహుఁ మ...మనస్సు నిలుపుకోలేకపోయేను. కానీయి. మాట్లాడను.

బోబ్రోవు—నూతన మానవుని విషయంలో ఇన్‌స్టిట్యూట్ శ్రద్ధ తీసుకుంటుంది.

ఎలెనా—ఆ మానవుడు 'విజ్ఞానం : శాస్త్రకారుడు' అనే మట్టి బొమ్మ కాదు. సజీవవ్యక్తి.

బోబ్రోవు—నూతన మానవుని సృష్టిచెయ్యగలుగుతున్నాము. ఇంక 15_20 ఏళ్ళల్లో మనం ఇప్పటి యుగంలో వాళ్ళంలా అయిపోతాం.

ఎలెనా—నికోలాయ్ భయపడకు. నువ్వు అభివృద్ధిపొందుతూనే వున్నావు. క్లారా! బోరోడిన్‌కి తిరిగిచ్చిన సమాధానం చక్కగా లేదు? పత్రికలలో చూసేను.

క్లారా—రాజకీయాలమీద దండం చేసేను. చిన్న చిన్న మాటలలో.. అందరికీ అర్థం అయ్యే భాషలో మాటలాడేను.

కింబయీవు—ఎలెనా! రాజకీయాలంటే ఆమె. ఆ రాజకీయాల ఎవరు నేర్పేరో ఎరుగుదువా? నేను. ఇంకా సందేహం వుంటే ఎదట వున్నాడు, అడుగు.

బోబ్రోవు—నిజం.

కింబయీవు—నా శిష్యుడు మహా గట్టివాడు. చూడు, ఏలాంటి పుస్తకాలు చదువుతున్నాడో. (బోబ్రోవు బ్రీఫ్-కేసులోంచి ఒక పుస్తకం తీస్తాడు.) సైలెన్స్ ఆఫ్ నేచర్! ఏమనుకుంటున్నావో (బోబ్రోవుతో) శ్రద్ధగా చదువు. చదువు.

ఎలెనా—శాస్త్రజ్ఞుడు రాజకీయాలలోకి దిగితే దెబ్బతింటాడేమో. శతాబ్దాల లెక్క మరిచిపోవచ్చు.

బోబ్రోవు—శతాబ్దాలతరబడి ఆలోచన నీనుంచి నేర్చుకుంటా.

ఎలెనా—అయితే నీనాసంగాణేమాటేమిటి?

బోబ్రోవు—ఎలెనా!

ఎలెనా—ఇది చాలా మంచిపుస్తకం. స్కూల్లో వున్నప్పుడు చదివేను. ఆ మంచుగడ్డ కరిగిపోయి నీళ్ళు పారిపోయి, తొలిచి, శుభ్రమైన నీళ్ళు తీసుకుంటా. (బొక్కెం తీసుకుని బోబ్రోవు వెడతాడు.) హుస్సేన్! ఆకటికి తెగు వీధులలో వసంతర్తువు - సూర్యరశ్మి తాండవిస్తూంటే, మీరెక్కడ విషవాయువులలో తలదాచుకుంటున్నారేం? (కింబయీవు గొలుసులు తెరుస్తాడు.) మన కొత్తభవనం ముందు తోరణం మీద "రత్ననిధి విద్యాలయం" అని చెక్కించుదాం. గాని క్రింద ఈ మాటలు చెక్కించాలి. "ఆర్డర్ ఆఫ్ ది రెడ్ బేనర్ బిరుదం పొందినవారు సమిష్టి సంఘాలలో ముందుకు వచ్చినవారు, షాక్ - బ్రిగేడ్లలోని పనివారు, వీరే మానవసమాజం యొక్క రత్ననిధులు." బాగుంటుందా? ఈ విషయం వచ్చేటప్పుడు బ్రెయిన్‌లో తట్టింది.

కింబయీవు—రత్నం కఠినమైనది. అద్దాన్ని కూడా కొయ్యగలదు. నిప్పుకి చెక్కుచెదరదు. మెరిసిపోతూంటుంది. ఎలెనా! నువ్వు సరిగ్గా రత్నానివే.

క్లారా—హుస్సేన్! మతిసరిగ్గా వుందా?

(అమాలియా వస్తుంది.)

కింబయీావు—లైబ్రరీ పరీక్ష చేసి, జఖారోవు పుస్తకం బయట పెట్టేను. నాకు మతి సరిగ్గా లేకపోవడం ఏంకర్మం? ఈ మెని చూసినప్పుడుమాత్రం నావొళ్ళు పరవశం అయిపోతూంటుంది...ఎలెనా, ఈటర్నింసు ఎక్కడ పెట్టను?

అమాలియా—నాదీ ఆర్టంసు. ముట్టుకోకు. నికోలాయ్! చెప్పు, ముట్టుకోవద్దని చెప్పు.

షికోవాయ్—పోనిద్దూ!

కింబయీావు—తీసుకో ముసిలిదానా! పెంట్లోపారేసుకో. (అమాలియా తనటర్నింసు ఈడ్చుకుపోతుంది.) ఓరిబాబో! మహాతమాషాముసిలిదే.

షికోవాయ్— ఛేస్! (చేతులూపుకుంటూ ద్వారంవేపునడుస్తాడు.)

ఎలెనా—నికోలాయ్!

(షికోవాయ్ వెడతాడు.)

కింబయీావు—పోనిద్దూ. మరేం బాధలేదు.

ఎలెనా—బాధఎవరికి? తీసివేసిన పన్నుకి—

క్లారా—ఈపన్ను బాగా పుప్పిపట్టింది.

(నటాషా వస్తుంది.)

నటాషా—అమ్మయ్య! కుర్రభమైదిగాలి వెలుతురు. అతలుపు తెరవడానికి ఎన్నినూర్లు ప్రయత్నించినా ముసలమ్మ తెరవనిచ్చిందికాదు. టీ అయింది. కామ్రేడ్స్ నండి.

ఎలెనా—చేతులు కడుక్కుని వస్తున్నాం.

క్లారా—వెనోకా! ఏదీ ఇలారా. ఓమారు నీమొగం చూడనీ. (నుదురు ముద్దుపెట్టుకుని) 'ఈతలకాయ నిజ్ఞానవిమాయాలకిపనికివచ్చేది'...

(నటాషాతో వెడుతుంది.)

కింబయీావు—(వంటయింటివేపువెడుతూ) ఎలెనా! విను, ఇల్లాగ! నువ్వు నాకంటె తెలివైనదానివి. నాకంటె ఉన్నతస్థానంలో వున్నావు.

కాని, త్వరలోనే నిన్ను అందుకుంటా. మనం ఇద్దరం సమానులం కాగలిగినప్పుడు...అప్పుడు...నీతో ఓ ముఖ్య విషయాన్ని గురించి మాట్లాడుతా.

(బోబ్రోవు బొక్కెనతో నీరు తీసుకుని వస్తాడు.)

కింబయావు—లే. ఎలెనా చేతులు కడుక్కుందాం.

ఎలెనా—(బోబ్రోవుతో) నికోలాయ్! టీ చల్లారిపోతూంది.

(ఎలెనా, కింబయావులు వంటయింట్లోకి వెడతారు. బోబ్రోవు నీటిబొక్కెన, శిల్పప్రతిమవున్న బల్లవద్దవుంచుతాడు. వాలంటీనా సూట్‌కేస్ చేత దీసికొనివస్తుంది. ఆమె బొమ్మవేపు నడిచి, ఒక 'పేపర్ వెయిట్'తో దానిని పగలగొడుతుంది. బొమ్మ ముక్కలు, ముక్కలయి క్రింద బడుతుంది.)

బోబ్రోవు—అదేంపని?

వాలంటీనా—ఒక మేధావంతురాలి మతిభ్రమ. 'శ్రామికుడు: విజ్ఞానం!' శ్రామికుడు! నేను దీనిలో నూతనభావం ఏదీ కనపడేలాగు చెయ్యలేకపోయేను. కనకనే దీనిని పగలకొట్టడంలో నా కేలాంటి విచారమూ కలగడంలేదు. అంతా అసహ్యం! ఛండాలం! కాని, నికోలాయ్! నువ్వు మాత్రం బాగా మారిపోయేవు.

బోబ్రోవు—నిజం? నిజంగానే అంటున్నావా? నీమాట నిజమేనని తోస్తూంది. ఇదివరకెప్పుడూ నేను అధ్యాపకుడననే తలచేవాడిని. అందరికీ బోధించడమే నావృత్తి. కాని, నేను మళ్ళీ పాఠశాలలో మొదటినుంచీ నేర్చుకుంటూన్నా. కాని, ఇంకా ప్రపంచాన్ని నీతిపథంలో నడిపించాలనే ధోరణి వదలలేదు. నిజమే...అది కష్టమైన విషయమే! కాని ఏమైతేనేంలే. నాభవిష్యత్తు స్పష్టంగా నాకంటియెదట కనబడుతూంది.

వాలంటీనా—నీఅంతట నువ్వే ముందుకి రాగలిగేవు. నేను ఫ్యాక్టరీలో పనిచేసినా పనిరాకపోయేను.

(ఎలెనా, కింబయీవులు వస్తారు.)

ఎలెనా—(న్యూట్ కేసువంక గమనించి) వాలంటీనా! నువ్వు ఎందుకు వెళ్ళిపోతూన్నావు? నేనక్కడ ఎన్నోరోజులుండను. ఈవేళ వెళ్ళిపోవడానికికూడా...

వాలంటీనా—మళ్ళీ ఆ నిపద్ధతిమీదనే వెడుతూన్నా. ఈకో లాయ్‌తో సంబంధంవొదులుకుంటున్నా.

కింబయీవ్—ఓ నికోలాయ్!... ఇంకో పెళ్ళాంకూడా నిన్ను వదిలి పెడుతూంది... వాల్యా! వెళ్ళిపోయేముందు మాతో కాస్త టీ పుచ్చుకోరాదూ?

(వాలంటీనా ఊరుకుంటుంది. ఎలెనా నల్లగా కింబయీవుని బయటికి తీసుకుపోతుంది.)

బోబ్రోవ్—నువ్వు వెళ్ళిపోతూన్నావూ?

వాలంటీనా—చూడు బురద... బూడిద ఒక్కటే నేలమీద మిగిలేయి. వట్టిబూడిదే మిగిలింది నాకుకూడా... నన్నీగతికి తెచ్చిన మా తండ్రే... అతడే. అతడే. అన్నివస్తువులలోనూ సహజమైన భావనలుంటాయి. వాటిని కనిపెట్టుకువుండమని బోధించేడు... నేను షుకోవాటుని ప్రేమించేను... ప్రేమ సహజమైన భావన... ఆ ప్రేమద్వారా నేను కొత్త మనిషిని కావాలని సంకల్పం. కాని, ఈవేళ నాకు మిగిలిందేమిటి?... శూన్యం! ఎవ్వరికీ సంబంధించని శూన్యం!... మా తండ్రి నన్ను ధ్వంసంచేసేడు. నాశనం చేసేడు. తాను నాశనం అయ్యేడు. మా తండ్రిని ఎన్నిమాటలన్నా కసితీరడంలేదు.

(బొరోడిన్, వయోభారానికి వంగి నడున్తూవస్తాడు. అతనిచేతుల్లో స్నోడ్రాప్ పూవుగుత్తి ఒకటుంది. అతని వెనకనే నీడలా అమాలియా వస్తుంది)

బొరోడిన్—ఊం. అను.

వాలంటీనా—నాన్న! నాన్న వచ్చేడు!

బోబ్రోవు — ఇవాన్ ఇలీచ్! కూర్చో! ఇవాన్?

బొరోడిన్ — వాస్యా! అను. అన్నీ అనెయ్యి!

వాలంటీనా — లేదు. అనను. తెలివితక్కువదానిని. నావాళ్లు నాకు తెలియలేదు.

బొరోడిన్ — నేనూ ఒకమట్టిబొమ్మనే. నాకూ మిత్రులు లేరు. శిష్యులు లేరు. కూతురు లేదు. నిరాధారం — నిరంజనం!

వాలంటీనా — మాటలు వినలేను. ఏడుపువస్తోంది. (పరుగెత్తుతుంది)

బోబ్రోవు — బాగావుంది. (ఆమెవెనకనే బయలుదేరి, అంతలో ఆగి బొరోడిన్ వంక చూసి, తిరిగి పరుగెత్తుతాడు.) ఇప్పుడే వస్తున్నా, ఇవాన్!

(బోబ్రోవు వాలంటీనా వెనుక పరుగెత్తుతాడు. నటాషా క్లారా గది లోంచి వస్తుంది.)

అమాలియా — పొరపాటు. నువ్వు రావలసిన పనికాదు. రాకూడదు.

బొరోడిన్ — నన్ను వేపుకుతినకు. ఆఖరికి నాకూతురు తల్లెవరోకూడా తెలుసుకోలేకపోయేను. ముప్ఫయి అయిదేళ్ళ క్రితం నాఅవస్థ చాలా బాగుంది.

అమాలియా — ఇవాన్ ఇలీచ్! జ్ఞాపకంవుందీ? ముప్ఫయిఅయిదేళ్ల క్రితం... తాతియానాగారినోత్సవం ... ఆపందిరి ... ఆపూలు... వేదికమీది ఆయువకుడూ...

బొరోడిన్ — నీయువకుడు నువ్వూ తగులబడిరి! నీ కాయువకుడు తప్ప మరో స్మరణలేదు. పోతావా తన్ననా? (అమాలియా పారిపోతుంది.) ఏనాడో ఈమె సిరిముండని ప్రేమించేనూ? ఎలా ప్రేమించేనో నాకేమీ తెలియడంలేదు. నాకిప్పుడు ఎవ్వరూలేరు. నేను ఏక్! నిరంజన్!

నటాషా — నేనున్నాను, ఇక్కడ.

బొరోడిన్ — నువ్వా, చిన్నిపయొనీర్!

నటాషా — ఆముసలమ్మ వట్టి ఎడ్డెమనిషి అస్తమానం ఏదో నమ్ములుతూ, చప్పరిస్తూనే వుంటుంది.

బొరోడిన్ — నే నెప్పుడూ గమనించనేలేదు... ఔను, ఏదో నములుతూనే వుంటుంది.

నటాషా — ముప్పయిఅయిదేళ్ళ కిత్రం రాజ్యాధికారం జార్, భూస్వాముల చేతుల్లో వుండేది. ఆరోజుల్లో పోలీసువాళ్ళుకూడా వుండేవారు. నిజంగా! ప్రతికూలివాడినీ బ్రదికివుండగా చర్మం వొలిచేసేవారట. ఒట్టు! వాళ్ళ విషయం లియోషా చెప్పేడు. వాళ్ళనాన్న నిజం పోలీసుని చూసేడట, నీకు తెలుసా. అతడే చెప్పేడు.

బొరోడిన్ — నే నిప్పుడే ఇన్‌స్టిట్యూట్‌కి వెళ్ళి వస్తూన్నా. ఓ మాటు చూసి రావాలని బుద్ధి పుట్టింది. అందుకోసమని వెళ్ళేను. వరాండాలన్నీ మహాగడబిడగావున్నాయి అన్నీ కొత్తమొగాలే. పడుచువాళ్ళు.. నాగదికి తాళం వేసేవుంది. ఆగుమ్మం ముందు నిల్చుండి వాదించుకుంటున్నారు ఎంతో సౌమ్యంగా. ఒకడు తాళం పగలకొడదామన్నాడు. కాని, మిగిలినవాళ్ళు ఒప్పుకోలేదు. నేను కిటికీ వెనక నిలబడి వారు నామీద చేస్తూన్న విమర్శలన్నీ విన్నాను.

నటాషా — పోనీ ఆ తలుపు ఎందుకు తెరిచేవు కాదు?

బొరోడిన్ — (నటాషావంక చూసి, ఆలోచనతో) తెరవాలనే వుంది... కాని, ఎదటపడడానికి సిగ్గువేసింది.

నటాషా — సిగ్గేమిటి? ఓమాటు ఈలాగే స్కూలులో ఒక కిటికీ అద్దం పగలకొట్టేను. మాట్లాడకుండా చల్లగా వూరుకున్నా. ఎవరు పగలకొట్టేరో తెలుసుకోడానికి వాళ్ళు అందర్నీ అడిగేరు. కాని, నేను పలకలేదు, ఒప్పుకోడానికి సిగ్గుపడ్డాను. కాని, కొంచెం సేపున్నాక నా అంత నేనే చెప్పేసేను. తరవాత మనస్సు ఎంత తేలికగా వుందనుకున్నావు?

బొరోడిన్ — ఔను... ఔను... నువ్వు చెప్పింది నిజం ... నాకు వెనక ఆసరా ఎవరూ లేరుగదా తల్లీ, సలహా అడగడానికేనా?

నటాషా — నీకేం తెలియదు. చర్చలకి మా పయొనీర్ దళంలోకి ఎందుకు రాకూడదు. మమ్మల్ని ఎందుకు సలహా చెయ్యకూడదు?

బొరోడిన్—బాగా పెద్దవాణ్ణి అయ్యేను కాదూ?

నటాషా—ఔను. ఆమాట నిజం! పధ్నాలుగు ఏళ్ళకి మించినవారిని మాతో చేర్చుకోము. ఎందుచేతనో తెలుసా? ఇక్కడే కూర్చో. వస్తా.

(నటాషా క్లాసుగదిలోకి వెళ్తుంది. బొరోడిన్ ఒక్కడూ కూర్చుంటాడు. తన చేతిలోవున్న పువ్వులగుత్తివంక చూసి)

బొరోడిన్—వీధిలో స్నో-డ్రాప్ గుత్తులు అమ్ముతూన్నారు. వచ్చేపోయేవారంతా వాటిని కొనుక్కొని ఆనందిస్తూన్నారు... నే నొక్కడనే గమనించలేదు... ఔను, నే నిప్పుడు పధ్నాలుగేళ్ళవాడినే అయితే.

(బొరోడిన్ పువ్వులగుత్తివాసన చూస్తాడు. ఎలెనా—కింబయీవులు వస్తారు.)

ఎలెనా—ఇవాన్! ఆరోగ్యమా?

బొరోడిన్—ఎలెనా మిఖైలోవ్నా. . నాంది తాళంచెవులు తెచ్చేను. ఇంద...(తాళంచెవులు ఇస్తాడు.) తీసుకో తలుపులు తియ్యి...

ఎలెనా—నువ్వే తెరు. ఆ కొత్తగావచ్చిన గ్రామ్యపోట్లని నీ చేతి క్రిందికి తీసుకో. ఇవాన్? నువ్వు పనిలోనికి ఎప్పుడు వస్తావు? చెప్పు!

కింబయీవు—రా! కామ్రేడ్ బొరోడిన్! రా! అనుమానం ఎందుకు? మనం అందరం కలిసి పనిచేద్దాం. రత్నాలు వెతుకుదాం

బొరోడిన్—విజ్ఞానానికిగాని, మీకు గాని, నే నెందుకూ పనికి రానని తెలుస్తోంది. ఎలెనా ప్రిజమ్ని గురించి పొరపడ్డాను. నా నిర్ణయాలు పొరపడ్డాను. ఆ తప్పులు సర్దుకోలేను.

ఎలెనా—ఇవాన్! పొరపాటు. తప్పులు సర్దుకోలేకపోవడం ఏమిటి? సర్దుకోవాలని వుంటే—

బొరోడిన్—వుంది!

కింబయీవు—ఒక్కడివీ శ్రమపడలేవు. మేము కూడా సహాయం వుంటాం.

ఎలెనా—సముద్రాన్ని గురించి తెలుసుకోడానికి ఒక గ్లాసెడు నీటితో పరిశోధనలు చేసినట్లు నీ గది కిటికీలో కూర్చుని ప్రపంచాన్ని

చూడబోయేవు. కాని, ఆ గ్లాసులో, పోటు — పాట్లు, తుపానులూ కనపడతాయా? పట్టి, ఉప్పు - నురగలూ - మరొకటీ కనబడుతుందిగాని. సరే, ఆ నురగల్ని పట్టి, పోటుపాట్లు చెప్పబోయేవు. అంతేనా?

బొరోడిన్ — అంతే?

ఎలెనా — బహిరంగంగా. స్పష్టంగా - నీ ఉపన్యాసాన్ని విమర్శించుకో.

బొరోడిన్ — ఔను. అంతే.

(తలుపు తెరుచుకొని షెకోవాయ్ వస్తాడు.)

షెకోవాయ్ — అమ్మా! ఇంక భయం ఎందుకు? రా.

(అమాలియా వస్తుంది. క్లారా - నటాషాలు ఒక గదిలోంచీ, బోబ్రోవు - వాలంటీనాలు ఒక గదిలోంచీ వస్తారు.)

షెకోవాయ్ — ఇదిగో మీరంతా చూడలేదేమో. ఇదిగో నికోలాయ్ షెకోవాయ్ తల్లి ఈవిడే... ఇంక నా మాటా - నేనొక మిలిటరీ ప్రాసిక్యూటరు కొడుకుని...

క్లారా — మాకిదివరకే తెలుసు.

షెకోవాయ్ — నీ కెవరు చెప్పేరు... ఆ చెప్పిన ద్రోహి ఎవడు? మిమ్మల్నే.

కిబయీవు — వెళ్ళవోయ్, పెద్దన్నా!

షెకోవాయ్ — నాగుట్టు బయటపెట్టిన తుంటరి ఎవరూ?

బోబ్రోవు — నేను.

షెకోవాయ్ — ఓహో. తమరా... ఆమె వాలంటీనాయా?... అయితే సరే. శే వెడగాం. అమ్మా నటాషా! రా, అమ్మా. వీధిలోకి పోదాం. చేతులుచాచి అడుక్కొని బ్రతుకుదాం. మమ్మల్ని అన్నిచోట్లనుంచీ తరిమేసేరని చెప్పుకుని ఏడుద్దాం. అమ్మా నిన్నా తరిమివేసేరు కదా, నా కూతురని తెలిసేక నటాషాని మాత్రం వుంచుతారా?

సాషా—(అతని చేతులలోంచి విడిలించుకొని) అబద్ధం! వాళ్ళు నన్నెందుకు పంపేస్తారు? క్లారా! ఏమైనా కారణంవుందా?

క్లారా—అతనితో మాటలేమిటి సాషా!

ఎలెనా—నలో ఊసుకుపోతువాడివి, నికోలాయ్.

పెత్రోవాయ్—ఓ., శ్రీమన్మహాశయ!....రెడ్ డైరెకర్!...మహావ్యక్తి! ఆహా! (నవ్వుతాడు) నమస్కారం చేశానే .. లేవమ్మా, వెడదాం. ఇక వాడికి తృప్తి కలిగిందా. నలుగురిముందూ వీడెకడుకుంటని వొప్పుకున్నానా? ఏంసంతోషం కలిగింది గానీ (బొగోడిన్ తో) రావయ్యా! రా. పోదాం. మనం అంతా ఒకేమాట. సహోద్యోగులం! నువ్వూ ఇంక ఎందుకూ పనికి రావుకదా? పాత కొప్ప...ఏమంటూంది నీజ్యోతిషం!...

(పెత్రోవాయ్ వెళ్ళిపోతాడు. గొణుక్కుంటూ వెనకాలే అమాలిగా వెడుతుంది.)

క్లారా—(బొగోడిన్ దగ్గరకు వచ్చి) ఇవాన్! నామాటనమ్ము. నేనూ ముసలిదానినే అయినా నేనింకా పనిచెయ్యగలను. మనల్ని దూరంచెయ్యడం ఇప్పుడప్పుడే జరగవలసిన పనికాదు కాని, మనం కావాలంటే పెన్షన్ ఇచ్చి పంపివెయ్య వచ్చునను కో...

బొగోడిన్—వద్దు. పెన్షన్ వద్దు. నేనింకా పనిచేస్తా. ఎలెనాతోటీ, కింబయీవుతోటీ కలిసి పనిచెయ్యాలనివుంది...ఆ మిగిలినవాళ్ళు వద్దు...వద్దు...వాళ్ళ ఇష్టంవచ్చినట్టులా కూసుకోనియ్య. ముసలాడికి ప్రాణాలు పైనేపోయాయి అనుకోనీ. తన నమ్మకాలు బలవంతంగా విడిచిపెట్టుకున్నాడననీ - నాకేం లెక్కలేదు. నేను జాగ్రత్త పెట్టిన కుందేళ్ళు ఏవిధంగా కొండచిలువలుగా ప్రవర్తించేవో అందరికీ చెప్తా. నేను మాకరోవాకి ధియాసుక్రాను. ఆవిడని దగ్గరకి చేరనియ్యలేదు. తప్పుమార్గాన పెట్టేను. కాని, హెర్మన్స్ ని దగ్గిరకి చేరతీసేను. ఆసంగతికూడా చెప్తా. 'భయం'కి సంబంధించిన ప్రతి చిన్నవిషయాన్ని ఆనందంతో ఎత్తుకున్నా. నిర్భయత్వాన్ని నిరాకరించేను. కింబయీవుయొక్క పిచ్చిధోరణికి ఎగిరి గంతువేసేను. కాని, అతనిలోని అభివృద్ధి మరచిపోయేను...సంకుచిత

మైన బ్రతుకు బ్రతికేను. నాగది - నా యిల్లు దాటలేదు. నిజమైన జీవితం అంటే ఏలావుంటుందో అర్థంచేసుకోలేకపోయేను... జీవితాన్ని దూరంచేసినందుకు, అది ఒంటరితనం శిక్షగా విధించింది... భయంకరప్రతీకారం. నిజంగా ఏడుపొస్తోంది. సిగ్గుపడవలసిన పనేముంది?... తాళంచెవులు కావాలి అని అధికారయుతంగా అడుగుతూన్నవాళ్ళ చేతులకిస్తా. నా తాళంచెవులన్నీ ఇచ్చేస్తా. డైరెక్టర్! నీమరతులన్నీ నాకివమే. (నాగ'తో) సుభ్రూ - నేనూ ఇంకా కొంతపని చెయ్యగలం. ఆ 'పాతచెప్పు' అనడం ఏమిటో ఓమాటు చూపిస్తా.

[తెర]



శ్రీ కొండపల్లి ప్రింటింగు వర్క్సు, రాజమండ్రి.